

శుభాకాంక్షలు

వినాయకచవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ, 'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్


**సెలవు** పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 20వ తేదీ బుధవారం.


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230 పేజీలు : 10+4 వెల : 6.50






శ్రీలంకపై భారత్ ఘన విజయం

# ఆరు గ్యారెంటీల అభయ 'హస్తం'

కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం

మహిళలకు మహాలక్ష్మీపథకం కింద రూ.2500లబ్ధి

రూ. 500 కే గ్యాస్ సిలిండర్

**విజయభేరి బహిరంగసభలో 6 గ్యారెంటీలు ప్రకటించిన సోనియాగాంధీ**

**మోడీని ప్రశ్నించివారిపై కేసులు, కెసిఆర్, ఒవైసిపై ఎలాంటి కేసులు లేవు: రాహుల్**



ఆదివారం తుక్కుగూడ విజయభేరి సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సోనియా, రాహుల్, ఠాక్రే తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమంటూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలనే అభయహస్తం' పేరుతో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించారు. ఆదివారం తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి బహిరంగసభలో సోనియాగాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితేనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేశామని అభివృద్ధి పరచడం మా భాద్యత అని సోనియా గాంధీ తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు 'మహాలక్ష్మిపథకం' తో ప్రతినెల 2500 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలు కలిపిస్తామని తెలిపారు.రూ. 500కు గ్యాస్ సిలెండర్ ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ సోదరసోదరీ మణులకు ≫2

# తెలంగాణ ఆచరిస్తోంది.. దేశం అనుసరిస్తోంది



7లో

ఆదివారం పతాకావిష్కరణ చేస్తున్న సిఎం కెసిఆర్

**రాష్ట్ర సాధనతో నా జన్మ ధన్యం**

**'పాలమూరు-రంగారెడ్డి'తో 6 జిల్లాలు సస్యశ్యామలం**

జిల్లాకో మెడికల్ కాలేజీ, ఐటిలో మేటి

**అన్నింటా నం.1 తెలంగాణ**

**జాతీయ సమైక్యతా దినోత్సవంలో సిఎం కెసిఆర్**



ఆదివారం హైదరాబాద్‌లో పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# కలిసి పనిచేయండి.. ముందుకు సాగండి

నేతల మధ్య సఖ్యత లేకపోవడంపై కేంద్రమంత్రి అమిత్ షా ఆగ్రహం

పలువురు నేతల భేటీ.. భవిష్యత్ కార్యాచరణపై చర్చలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు నేతలందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతలకు దిశానిర్దేశనం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌కు వచ్చిన అమిత్ షాతో కేంద్రమంత్రి, రాష్ట్రఅధ్యక్షులు కిషన్‌రెడ్డి,జాతీయప్రధాన కార్యదర్శి ≫2

# భిన్నత్వంలో ఏకత్వం సాధించే సర్కార్ కావాలి

**తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా**



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సిపిఐ మహా సభలో డి రాజా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్17:** దేశానికి కావాల్సింది డబుల్ ఇంజిన్ సర్కారు కాదని, భిన్నత్వంలో ఏకత్వం,సమైక్యతను అందించే ప్రభుత్వం కావాలని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. మత తత్వం పేరుతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,కేంద్ర మంత్రి అమిత్‌షా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో లబ్దిపొందేందుకు భారత్ పేరును ఉపయోగించుకుంటున్నారని ఆయన విమర్శించారు. సిపిఐ ఆధ్వర్యంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ≫2






ఆదివారం తుక్కుగూడ విజయభేరి సభలో ఆరు గ్యారెంటీల పోస్టర్లను విడుదల చేస్తున్న ఖర్గే, రాహుల్, ఠాక్రే, గెహ్లాట్ తదితరులు

# అభయ 'హస్తం'

నమస్కారాలు అంటూ సోనియాగాంధీ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్‌కు అండగా తెలంగాణ ప్రజలు ఉండాలని ఆమె కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణను దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలుపుతామని ఆమె తెలిపారు. రైతుభరోసా పథకం కింద రైతులకు, కౌలు రైతుకు 15వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందిస్తామని వివరించారు. భూమిలేని నిరుపేదలైన వ్యవసాయకూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలిపారు. వరిపంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, వారి సంక్షేమం కోసం రైతుభరోసాను ప్రకటిస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ ఓట్లకోసం తెలంగాణ ఇవ్వలేదని తెలంగాణ ప్రజల చిరకాలపు స్వప్నం నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాహూల్‌గాంధీ మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌కు చివరి రోజులు వచ్చాయని మాప్రభుత్వం రాగానే గృహజ్యోతి పథకం ఇందిరమ్మ ఇళ్ళు యువవికాసం చేయుత పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. గృహజ్యోతి పథకం కింద గృహఅవసరాలకు 200 యూనిట్ల ఉచితవిద్యుత్ సరఫరా చేస్తామని తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటి స్థలం ఇస్తామని రాహూల్‌గాంధీ ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద గృహనిర్మాణంకు ఐదులక్షల రూపాయలు సాయం అందిస్తామని రాహూల్ తెలిపారు. యువ వికాసం కింద కళాశాల విద్యపూర్తి చేసినవారికి ఐదులక్షల రూపాయలు చెల్లిస్తామని తెలిపారు. కోచింగ్‌ఫీజులు కూడా చెల్లిస్తాం అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని రాహూల్ హామి ఇచ్చారు. వితంతువులకు మహిళలకు చేనేత కార్మికులకు వికలాంగులకు వృద్దులకు ఆసరా పథకం కింద నెలకు నాలుగువేల రూపాయల ఫించను అందజేస్తామని తెలిపారు. దళితబంధు గిరిజన బంధు కింద 12లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వనున్నామమని తెలిపారు. ఆరోగ్యభీమా కింద రూ.10లక్షలు అందజేస్తామని తెలిపారు. తెలంగాణ ఫలాలు కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తున్నదని ఆవవేదన చెందారు. తెలంగాణను రైతులు, మహిళలు, విద్యార్థుల కోసం సోనియాగాంధీ ఇచ్చారని తొమ్మిదేళపాలనలో పేదలకు ఏ మేలు బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేయలేదని రాహూల్ నిందించారు.

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆరు హామిలను ఇస్తోంది అదికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తాం వందరోజుల్లో బిఆర్‌ఎస్ సర్కార్ గద్దెదిగడం ఖాయం అని రాహూల్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ విజయభేరి సభకు ఆటంకం కల్పించేందుకు బిజెపి బిఆర్‌ఎస్ ఎంఐఎం ప్రయత్నించాయి. వాళ్ళంతా ఇవ్వాలే కావాలని సభలు పెట్టుకున్నారు. దేశంలో ప్రశ్నించిన వారిపై మోది సర్కార్ ఎన్నో కేసులు పెట్టింది. తెలంగాణ సర్కార్ అవినీతిలో కూరుకుపోయినా మోదీ సర్కార్ ఎలాంటి కేసులు కెసిఆర్‌పైనా, ఓవైసిపైనా పెట్టలేదు. బిఆర్‌ఎస్‌వైపు ఈడి, సిబిఐ ఐటి వెళ్ళదు కెసులు పెట్టదు అని రాహూల్ ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్, బిజెపి ఎంఐఎం పైకి విడివిగా కనిపిస్తున్నా వాళ్ళు అంతా ఒక్కటే పార్లమెంట్‌లో బిజెపి ఏం చెబితే దానికి బిఆర్‌ఎస్, ఎంఐఎం మద్దతుఇస్తాయని రాహూల్ తెలిపారు. మోదీ కనుసైగ చేయగానే బిఆర్‌ఎస్ ఎంఐఎం మద్దుతు ఇస్తాయని రాహూల్ అన్నారు. ఈ సమావేశంలో ప్రియాంకగాంధీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకులు భట్టీ విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్‌పాలిత ప్రాంత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇతర నేతలు హాజరైనారు.


ఆదివారం సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే, సోనియా, రాహుల్ తదితరులు

**కష్టాలు తీర్చడానికి తెలంగాణ గడ్డపై సోనియా కాలు మోపారు: టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి**

తొమ్మిదేళ్ళ బిఆర్‌ఎస్ పాలనతో రాష్ట్రంలో విధ్వసం జరిగింది. ప్రజల కష్టాలను తీర్చేందుకు సోనియాగాంధీ తెలంగాణ గడ్డపై పాదం మోపినారు. సోనియరాకతో తెలంగాణ నేల పులకరిస్తున్నది. విజభేరి సభ పై బిఆర్‌ఎస్ బిజెపి కుట్రలు చేసి అడ్డుకోవాలనుకొన్నాయి. రైతులను యువతను ప్రతి ఒక్కరిని కెసిఆర్ మోసం చేశారు. 2004లో ఇచ్చి మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు.

# కెసిఆర్, కిషన్‌రెడ్డి ఇద్దరు ఒక్కటే

## బిఆర్‌ఎస్, బిజెపి నాటకమే 'ఢిల్లీ లిక్కర్ స్కాం'

## కవితను జైలులో పెట్టి సానుభూతి ఓట్లకు కెసిఆర్ వ్యూహం

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి


ఆదివారం సిడబ్ల్యుసి సమావేశంలో ఠాక్రే, రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇద్దరూ ఒక్కరేనని కెసిఆర్ అనుచరుడు కిషన్ రెడ్డి అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం తాజ్‌కృష్ణా హోటల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఒక్కరొక్కరుగా కాంగ్రెస్‌ను ఎదుర్కొనలేక బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎం మూకుమ్మడిగా కాంగ్రెస్‌పై దాడికి దిగుతున్నాయని ఆయన ఆరోపించారు. అందుకు నిదర్శనమే మూడు పార్టీల సభలు సమావేశాలు అని ఆరోపించారు. సిడబ్ల్యుసి సమావేశాలు జరుగుతున్నపుడే పోటాపోటిగా దినోత్సవాలు చేస్తున్నారని కాంగ్రెస్ బహిరంగసభను అడ్డుకోవడానికి అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. కాళేశ్వరం సరిపోలేదని అందులోంచి వచ్చిన అక్రమ సొమ్ముతో ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో పెట్టుబడి పెట్టారని అందులో వాటాలు పొందుతన్న బిజెపి కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరం అని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపి బిఆర్‌ఎస్ మధ్య చీకటి ఒప్పొందం వుందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు కూతురుని అరెస్టు చేయించి సానుభూతి పొందాలనుకొనే వ్యక్తి కెసిఆర్ అని రేవంత్ విమర్శించారు. కవితను తీహార్‌జైలులో పెట్టాలని మోడీతో కెసిఆర్ ఒప్పందం చేసుకున్నాడని ఇందుకోసమే మోడీకి కెసిఆర్ సహకరిస్తున్నారని రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ కేజ్రీవాల్ ప్రభుత్వంపై ఇడి పెట్టిన కేసులో కవిత ఇరుక్కున్నారని బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై బిజెపి ఒక్క కేసు పెట్టలేదని టిపిసిసి ఛీఫ్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో వంద కోట్లకే ఆప్ మంత్రులను జైలుకు పంపితే లక్ష కోట్లు తిన్న కెసిఆర్‌ను ఉరి వేయాలని ఆయన ఘాటుగా మాట్లాడినారు. సోనియాను రాహూల్‌ను ఇడి వేధించింది కనిపించలేదా అని రేవంత్ ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ ఎంఐఎం బయట నుంచి బిజెపికి మద్దతు ఇస్తున్నాయని రేవంత్ నిందలువేశారు. 2004లో తెలంగాణ ఇస్తానని అన్న గ్యారెంటీని సోనియాగాంధీ పార్టీకి నష్టం జరిగినా ఇచ్చిన హామిని నిలుపుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను ముప్ఫైరోజుల్లో అమలు చేస్తదని తెలిపారు. బహిరంగసభలో నాలెడ్జ్ సెంటర్‌కు వర్చువల్‌గా సోనియా గాంధీ భూమి పూజ చేస్తారు. సోనియాగాంధీ ఏ లక్ష్యం కోసం తెలంగాణ ఇచ్చారో ఆ లక్ష్యం నెరవేరలేదని రేవంత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం నాటి విజయభేరిలో తెలంగాణ ఇచ్చిన లక్ష్యం స్వప్నం సాకారం చేసేందుకు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎంఐఎం, బిజెపి, బిఆర్‌ఎస్ సభలకు లేని ఆంక్షలు కాంగ్రెస్‌కు మాత్రమే ఎందుకు విధించారని ఆయన ప్రశ్నించారు. కొంతమంది పోలీసులు బిఆర్‌ఎస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభం వుందని ఎద్దేవా చేశారు. ఆర్భాటం కోసమే పిఆర్‌ఎల్‌ఐని ప్రారంభించారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం వ్యయం కంటే మీడియాలో ప్రకటనలకు ఖర్చు ఎక్కువ చేశారని ఎకసెక్కాలు చేశారు.

**కాంగ్రెస్‌లో చేరిన యెన్నం శ్రీనివాస్**

మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆదివారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినారు. శ్రీనివాసరెడ్డితో పాటు మస్కతి డెయిరీ చైర్మన్‌అలీ మస్కతీ, ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్, జూబ్లిహిల్స్‌కు చెందిన ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌లో చేరినారు. సిడబ్ల్యుసి సమావేశాలు జరుగుతున్న తాజ్‌కృష్ణ హోటల్ లో మల్లికార్జున ఖర్గే వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఐకమత్యంతో ఆనందంగా నవరాత్రి ఉత్సవాలు

## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్17:** వినాయక చవితి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గణాలకు అధిపతి అయిన ప్రథమ దేవుడు వినాయకుడిని పూజించే వినాయక చవితి పర్వదినం హిందువులకు ఎంతో పవిత్రమైనదని సిఎం అన్నారు. 'వక్రతుండ మహాకాయ సూర్యకోటీ సమప్రభ, నిర్విఘ్నం కురుమేదేవ సర్వేకార్యేషు సర్వదా' అంటూ శుభం కలుగాలని ఏకదంతున్ని భక్తులు ఆరాధిస్తారని తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తి శ్రద్దలతో పాల్గొంటూ ప్రజలందరూ ఐకమత్యంతో, ఆనందంతో గణపతి నవరాత్రులను జరుపుకోవాలని సిఎం సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో అనేక విఘ్నాలు అధిగమిస్తూ రాష్ట్రంసుభిక్షంగా ఉన్నదని, అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని సిఎం అన్నారు. ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు లంబోధరుడి ఆశీస్సులతో నిర్విఘ్నంగా కొనసాగి, ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా ఉండేలా దీవెనలు అందివ్వాలని విఘ్నేశ్వరుని ప్రార్థించారు. నవరాత్రులతో పాటు నిమజ్జనం సందర్భంగా ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని సిఎం కెసిఆర్ తెలిపారు.

# భిన్నత్వంలో ఏకత్వం సాధించే సర్కార్ కావాలి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సభను నిర్వహించారు. సిపిఐ నేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఈ సభలో పాల్గొన్నారు. కమ్యూనిస్టులు చరిత్రలో భాగస్వాములు కాదని, చరిత్ర సృష్టించిన వాళ్లని రాజా అన్నారు. స్వాతంత్ర పోరాటంలోనూ, సాయుధ రైతాంగ ఉద్యమంలోనూ కమ్యూనిస్టులు ముందుండి నడిపించారని, ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్ ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విలీనం దినోత్సవం చేసేందుకు వెనకాడుతోందని, సిఎం కెసిఆర్ సమైక్యతా దినోత్సవంగా చేయాలని పిలుపునిచ్చారని, దీనికి కమ్యూనిస్టులు అంగీకరించరని సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్న బిజెపికి మద్దతు ఇవ్వలేదని, అలా అని ఇండియా కూటమికి మద్దతు ఇవ్వలేదని, భవిష్యత్తులో ఎవరు నెగ్గితే వారికి మద్దతు ఇవ్వొచ్చు అనే ధోరణిలో ఉందన్నారు.


ఆదివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణి చేస్తున్న కేంద్ర మంత్రులు అమిత్‌షా, కిషన్‌రెడ్డి తదితరులు

# కలిసి పనిచేయండి.. ముందుకు సాగండి

బండి సంజయ్‌కుమార్‌తో పాటు రాష్ట్ర ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్, ఎమ్మెల్యేల ఈటల రాజేందర్‌తో పాటు పలువురు నేతలు భేటి అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితులపై అమిత్ షా ఆరా తీశారు. శనివారం సమావేశంతో పాటు ఆదివారం కూడా నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో పార్టీ నేతలు ఏవిధంగా వ్యవహరించాలన్న అంశాలపై దిశానిర్దేశనం చేశారు. అందరూ పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచేయాలని, పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన పలు అంశాలపై దిశానిర్దేశనం చేశారు. తెలంగాణ బిజెపిలో సఖ్యత లేదనే విషయాన్ని ఇటీవల జరుగుతున్న పలు పరిణామాలే చెబుతున్నారు. ఈ విషయాలపై ఆరా తీసి అమిత్ షా అందరూ కలిసి ముందుకు వెళ్లాలంటూ కీలక నేతలకు సూచించారు. కలిసి ముందుకు పోకుంటే పార్టీకి నష్టం జరుగుతుందని, పద్దతి మార్చుకోవాలంటూ హెచ్చరించినట్లు తెలిసింది. మద్యలో ఓ ముఖ్య నేత కలుగజేసుకుని అదేమి లేదు సార్ అని చెప్పే ప్రయత్నం చేయగా, అన్ని తెలుసు మరోసారి ఇలాంటి పరిణామాలు జరగవద్దని వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. అయితే నేతల సఖ్యత పలు రకాల సూచనలకుచేవారు.

కాగా 119 నియోజకవర్గాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన బిజెపి ఎమ్మెల్యేలు పర్యటించారు. ఈ సందర్భంగా హైకమాండ్‌కు ఇచ్చిన నివేదికలపై ముఖ్యనేతలకు చర్చించారు. ఆ తరువాత నేతలకు పలు సలహాలు, సూచనలు చేవారు. చేరికల సంగతిపై కూడా ఈటల రాజేందర్‌తో చర్చించారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా తరువాత భారీగా చేరికలు ఉంటాయని ఈటల రాజేందర్ చెప్పినట్లు తెలిసింది. సుమారు గంటన్నరకుపైగా నేతలకు సమావేశం అయ్యారు. అనంతరం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

**వారం - వర్జ్యం**

18-9-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
తదియ మ.12.39; చిత్త మ.12.07
వర్జ్యం: సా.6.07-7.49
దుర్ముహూర్తం: మ.12.26-1.14
మరల మ.2.51-3.40
శుభ సమయం: ఉ.6.30-7.10
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. సంతానానికి సంగీత, సాహిత్యాలలో ప్రవేశం కల్పించాలని నిశ్చయం.

**వృషభం:** భవిష్యత్తు గురించి ఆలోచనలు చేస్తారు. సమిష్టి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. పాత రుణాలు వసూలవుతాయి.

**కర్కాటకం:** ధన వ్యయం అధికం. వ్యాపారులకు అనుకూలం. జీవితాన్ని కొత్త కోణంలో చూస్తారు.

**సింహం:** స్థిరాస్తులకు సంబంధించిన అంశాలు సానుకూలం. రాజకీయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. కార్యక్రమాలు పూర్తి.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సాంకేతిక కారణాల వల్ల అపార్థాలు చోటు చేసుకుంటాయి.

**తుల:** సమాజంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కొనుగోలు-అమ్మకాల వల్ల లాభపడతారు.

**వృశ్చికం:** ఆర్థికంగా ఇబ్బందులేమీ ఉండవు. ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** పెరుగుతున్న నిత్యావసర ధరలు ఆలోచింపచేస్తాయి. సుదీర్ఘమైన ఫోన్ సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** గతంలో దూరమైన ఒక వర్గంతో తిరిగి సఖ్యత ఏర్పడుతుంది. ఆర్థిక క్రమశిక్షణ ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** దురభ్యాసాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి.

**మీనం:** మానసిక వత్తిడి నుండి బయట పడతారు. క్రీడా రంగంలోని వారికి అనుకూలం. ప్రణాళికలు ఫలిస్తాయి.

**వారం - వర్జ్యం**

19-9-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
చవితి మ.1.14; స్వాతి మ.1.48
వర్జ్యం: రా.7.40-9.21
దుర్ముహూర్తం: ఉ.8.22-9.11
మరల రా.10.50-11.37
శుభ సమయం: ఉ.7.30-8.15
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** మాటల నైపుణ్యంతో పలువురి ప్రశంసలు అందుకుంటారు. చెల్లింపులకు వత్తిడి అధికమవుతుంది.

**వృషభం:** చిన్నపాటి అవరోధాలను అవలీలగా అధిరోహిస్తారు. తనఖాలో వున్న వస్తువులను విడిపిస్తారు.

**మిథునం:** ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కష్టసాధ్యమవుతుంది. కొనుగోలు, అమ్మకాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** సహోద్యోగులతో సఖ్యత పెంచుకుంటారు. విహార యాత్రలు చేయాలని భావిస్తారు.

**సింహం:** సాధారణమైన విషయాల గురించి కూడా దీర్ఘంగా ఆలోచిస్తారు. రహస్య రుణాలు చేస్తారు.

**కన్య:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. నిష్ణాతుల సలహాలు తీసుకోండి. బంధువులకు సహాయం చేస్తారు.

**తుల:** డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పులు చేస్తారు. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం:** ఆంతరంగిక చర్చలు జరిగే చోట కొత్తవారికి ప్రవేశం కల్పించకండి. పార్ట్ టైం జాబ్ వర్కులు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇతరుల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటారు. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు.

**మకరం:** ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కుటుంబ అవసరాల పైన ఎక్కువగా దృష్టి సారిస్తారు.

**కుంభం:** వ్యక్తిగత సమస్యల గురించి శ్రేయోభిలాషులతో చర్చలు సాగిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం:** స్థిరాస్తులను పెంపొందించుకుంటారు. ప్రతి విషయాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:17/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 235271
2nd Prize Rs.7000/- 54142
3rd Prize Rs.3500/-
01437 16941 17014 19854 36090
52664 67702 71389 73076 85324
4th Prize Rs.200/-
0468 0908 3612 4065 4718 5554 6301
7778 8225 8774
5th Prize Rs.100/-
1468 1806 2786 3918 5791 6334 8279
8566 8691 9815
6th Prize Rs.50/-
0116 0878 2088 3672 4810 6998 8686
0143 0896 2155 3695 4964 7011 8826
0220 0983 2239 3782 5013 7184 8873
0225 1097 2408 3839 5094 7286 9011
0463 1108 2456 3909 5146 7414 9293
0557 1114 2565 4044 5300 7533 9592
0602 1125 2602 4125 5418 7686 9664
0634 1280 2695 4158 5666 7864 9799
0650 1331 2700 4311 5699 7910 9841
0687 1449 2847 4364 5902 7919 9986
0739 1477 2882 4396 5939 8127
0801 1635 3012 4439 6262 8196
0820 1724 3160 4625 6302 8302
0838 1893 3196 4630 6775 8313
0841 1929 3327 4659 6821 8407

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 528438
2nd Prize Rs.7000/- 17629
3rd Prize Rs.3500/-
01386 07834 33884 34750 36038
52902 56644 88343 90336 99168
4th Prize Rs.200/-
0962 1727 1883 2649 4637 5081 5672
5694 9611 9943
5th Prize Rs.100/-
3486 4025 4383 5045 6024 8567 8702
8792 8943 9256
6th Prize Rs.50/-
0131 1116 2352 3637 4994 6505 8516
0170 1121 2378 4231 5047 6726 8538
0219 1182 2406 4330 5151 7191 9026
0239 1302 2520 4354 5423 7280 9122
0287 1340 2539 4371 5503 7436 9187
0293 1498 2563 4444 5533 7506 9486
0435 1564 2652 4465 5652 7669 9562
0509 1591 2710 4511 5809 7757 9732
0511 1814 2944 4617 6042 7797 9736
0567 1817 2994 4666 6097 7855 9941
0598 1881 3253 4705 6209 7866
0603 1917 3268 4790 6273 8177
0701 1972 3282 4885 6306 8212
0874 2250 3326 4913 6352 8441
0920 2340 3606 4955 6395 8465

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:17/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 946619
2nd Prize Rs.7000/- 69958
3rd Prize Rs.3500/-
00199 04381 06411 19001 38473
57761 63601 78054 80297 98508
4th Prize Rs.200/-
1489 2134 2502 2846 3316 4504 6721
6839 8695 8710
5th Prize Rs.100/-
0883 1405 4090 4337 5041 6279 6556
8433 8563 8829
6th Prize Rs.50/-
0121 1842 3242 4570 6434 8230 9332
0124 1920 3340 4627 6537 8292 9446
0140 1994 3377 4788 6592 8351 9475
0148 2000 3391 4818 6604 8474 9639
0259 2159 3549 4824 6614 8479 9709
0306 2166 3554 4931 6651 8619 9787
0832 2312 3607 5444 6739 8712 9861
0979 2313 3779 5469 6815 8752 9868
1132 2476 3861 5704 6908 8790 9886
1179 2504 3957 5795 7127 8869 9918
1195 2556 3999 5863 7179 8986
1288 2654 4135 6117 7437 9073
1637 2702 4292 6188 7526 9113
1663 2985 4300 6263 7764 9121
1772 3170 4518 6346 8041 9253

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 792980
2nd Prize Rs.7000/- 28396
3rd Prize Rs.3500/-
02901 17741 20277 40443 47908
48596 54392 55155 63498 69772
4th Prize Rs.200/-
2366 2938 4198 4856 4875 4993 5896
7391 7432 8349
5th Prize Rs.100/-
1306 1321 3441 3940 4642 6495 7245
7843 7917 9049
6th Prize Rs.50/-
0209 2063 3521 4731 6468 7919 9144
0650 2076 3656 4771 6527 7925 9323
0967 2217 3673 4777 6631 7973 9324
1035 2225 3679 5080 6661 8128 9347
1345 2321 3834 5083 6945 8288 9455
1355 2391 3839 5312 7052 8436 9465
1372 2462 3840 5341 7315 8447 9752
1401 2508 3879 5422 7595 8658 9796
1448 2605 4075 5520 7633 8800 9840
1603 2684 4088 5587 7686 8894 9845
1619 2750 4121 5621 7762 8915
1628 2774 4224 5739 7809 8929
1766 3120 4274 5808 7829 8957
1981 3162 4497 6024 7833 8997
2045 3395 4507 6328 7871 9140

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:17/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 461407
2nd Prize Rs.7000/- 99632
3rd Prize Rs.3500/-
09007 27217 27238 38495 43453
56736 75348 78126 85024 96686
4th Prize Rs.200/-
1700 1736 3564 3570 4860 6130 6174
7733 9046 9678
5th Prize Rs.100/-
0062 0534 1246 1890 3412 4420 6965
8035 9085 9179
6th Prize Rs.50/-
0130 1880 3367 5048 5994 7455 8923
0152 2080 3373 5088 6107 7508 8932
0181 2198 3546 5118 6123 7540 9087
0191 2289 3588 5139 6164 7768 9119
0204 2336 3680 5161 6575 7816 9207
0408 2396 3811 5246 6607 7843 9269
0546 2548 3842 5251 6619 7884 9547
0825 2635 3933 5401 6628 7973 9594
0935 2803 4241 5424 6721 8309 9597
1058 2918 4351 5492 6790 8375 9857
1191 2943 4365 5524 6831 8567
1273 2993 4377 5793 6912 8783
1430 3054 4526 5825 7046 8811
1681 3283 4693 5891 7214 8817
1830 3332 4857 5955 7314 8916

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 153314
2nd Prize Rs.7000/- 79771
3rd Prize Rs.3500/-
02233 02462 04942 09780 40108
40571 52955 59058 65668 94710
4th Prize Rs.200/-
0081 0912 0981 1759 3611 4695 5225
6023 6664 7518
5th Prize Rs.100/-
1024 1292 1321 1919 2901 4554 6343
6986 7350 8089
6th Prize Rs.50/-
0307 1362 2794 4505 6164 7429 9346
0398 1381 2837 4623 6172 7450 9484
0403 1398 2964 4716 6190 7583 9485
0415 1657 3018 4896 6256 7586 9555
0464 1711 3078 4936 6403 7664 9623
0546 1834 3129 4976 6416 7689 9636
0679 2190 3152 5012 6635 7785 9677
0683 2250 3315 5061 6684 8007 9776
0762 2407 3358 5227 6806 8115 9810
0778 2417 3447 5248 6847 8638 9976
0780 2508 3563 5295 7000 8743
0842 2541 3789 5753 7109 8764
1075 2670 3803 5931 7171 8920
1200 2745 3980 6064 7229 9082
1342 2752 4171 6163 7239 9242

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:17/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 472441
2nd Prize Rs.7000/- 53342
3rd Prize Rs.3500/-
09260 34105 51875 52165 58861
64696 67894 72224 88536 98722
4th Prize Rs.200/-
0636 0688 0858 1043 1202 3404 3790
3992 5557 6061
5th Prize Rs.100/-
0925 1078 1862 2600 2627 2822 3649
4810 7723 8807
6th Prize Rs.50/-
0072 1726 3409 4935 6555 7430 8512
0403 1819 3475 4999 6564 7446 8586
0446 1932 3529 5070 6573 7473 8673
0462 1947 3568 5150 6751 7550 8922
0575 1986 3578 5538 6771 7572 8965
0584 2329 3689 5631 6909 7640 9048
0667 2581 3702 5672 6953 7684 9300
0728 2759 3912 5931 7056 7690 9303
0867 3051 4252 5974 7112 7838 9416
0935 3088 4347 6045 7155 7922 9898
1114 3089 4416 6101 7157 7927
1239 3162 4420 6121 7225 8211
1382 3201 4485 6231 7292 8316
1437 3316 4919 6348 7368 8365
1499 3373 4921 6387 7427 8402

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 386452
2nd Prize Rs.7000/- 11514
3rd Prize Rs.3500/-
03394 19762 47624 47676 49756
65190 79831 89828 93083 97234
4th Prize Rs.200/-
1769 1789 2078 2628 3120 4475 5088
6396 8962 8990
5th Prize Rs.100/-
1368 1673 2851 3769 5702 6563 7344
9140 9150 9681
6th Prize Rs.50/-
0007 1062 2391 4672 5754 7346 9143
0048 1322 2558 4780 5773 7714 9248
0109 1445 2619 4787 5823 7835 9350
0278 1489 2818 4946 5985 7851 9356
0373 1576 2885 4992 6131 7901 9409
0406 1618 2932 5056 6152 7965 9477
0476 1649 2984 5061 6205 8005 9528
0529 1705 3284 5076 6361 8162 9557
0591 1730 3561 5142 6483 8302 9822
0630 1980 3692 5334 6554 8339 9948
0707 2012 3763 5417 6568 8414
0766 2021 3818 5470 6995 8427
0771 2110 4022 5480 7118 8640
0774 2269 4362 5577 7281 8757
0964 2322 4548 5671 7335 8873

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:17/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 227111
2nd Prize Rs.7000/- 38912
3rd Prize Rs.3500/-
07821 27674 33815 37493 43519
58099 73622 77189 80198 99785
4th Prize Rs.200/-
0536 2739 3107 3277 5661 7098 7268
7712 8527 8614
5th Prize Rs.100/-
2709 3142 5136 5858 7240 8202 8211
8218 8232 8762
6th Prize Rs.50/-
0129 1712 3385 4421 5659 6919 8822
0572 1871 3463 4587 5710 6932 8825
0844 1993 3649 4603 5811 6998 8861
0894 2005 3726 4615 5857 7109 8933
0907 2043 3735 4702 6039 7172 9181
0979 2189 3751 4713 6101 7290 9244
1106 2309 3833 4769 6133 7345 9354
1160 2565 3953 4841 6488 7377 9654
1191 2592 4053 4896 6537 7478 9868
1223 2758 4072 5189 6652 8158 9876
1288 2759 4090 5254 6687 8179
1291 2790 4125 5322 6711 8369
1507 3093 4149 5512 6775 8416
1625 3208 4326 5516 6810 8573
1705 3254 4417 5636 6893 8751

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 837703
2nd Prize Rs.7000/- 57129
3rd Prize Rs.3500/-
13237 14402 23690 69301 70389
76042 78300 79006 83579 92668
4th Prize Rs.200/-
1152 3580 3657 5656 7278 7293 7968
8469 8529 9651
5th Prize Rs.100/-
0764 0951 2339 2750 3204 5050 6496
6737 6932 7767
6th Prize Rs.50/-
0037 1437 2440 4784 6185 7212 8874
0169 1444 2454 4937 6188 7440 8882
0193 1474 3262 4994 6377 7522 9197
0194 1501 3341 5028 6402 7610 9547
0470 1505 3432 5092 6468 7802 9720
0550 1616 3462 5393 6603 7836 9741
0555 1636 3532 5416 6656 7962 9749
0573 1873 3802 5733 6697 8003 9788
0649 1898 3846 5769 6821 8093 9811
0860 1913 4002 5780 6868 8124 9855
0997 1971 4120 5856 6884 8293
1074 1972 4240 5914 6896 8388
1187 2190 4542 5935 7056 8659
1277 2394 4608 5997 7079 8810
1380 2397 4610 6096 7193 8867

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:17/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 965925
2nd Prize Rs.7000/- 98481
3rd Prize Rs.3500/-
19535 21312 32280 32617 43227
54749 54997 65609 76431 87420
4th Prize Rs.200/-
4003 4952 6447 6618 7519 7710 8865
9037 9099 9465
5th Prize Rs.100/-
0674 2400 5202 5447 5662 5778 5983
7687 7734 7804
6th Prize Rs.50/-
0040 1270 2512 4055 5980 7212 8638
0069 1280 2569 4113 6035 7230 8640
0095 1297 2574 4174 6084 7345 8851
0134 1408 2675 4293 6144 7348 8892
0359 1541 2713 4407 6161 7450 8902
0414 1723 2729 4504 6243 7463 9125
0459 1755 3094 4969 6278 7498 9409
0564 1811 3387 5033 6328 7543 9429
0660 2037 3476 5420 6771 7575 9741
0759 2041 3540 5433 6827 7898 9974
0792 2089 3607 5505 6844 8105
0899 2099 3694 5536 6944 8253
1073 2296 3711 5865 6946 8279
1087 2334 3788 5939 6960 8585
1187 2339 4024 5947 6965 8618

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 564326
2nd Prize Rs.7000/- 64566
3rd Prize Rs.3500/-
18703 29633 31642 42312 42826
53472 75370 75670 86170 97228
4th Prize Rs.200/-
0840 1788 1989 2465 6635 7877 8734
8985 9193 9877
5th Prize Rs.100/-
1061 2008 2161 3675 5958 6016 6328
7551 7876 8684
6th Prize Rs.50/-
0040 1372 2747 4204 5832 7520 9156
0078 1376 2865 4227 5845 7544 9198
0092 1472 3095 4278 5917 7728 9285
0228 1543 3281 4348 6003 7758 9351
0359 1701 3284 4691 6399 7784 9446
0400 1758 3380 4775 6417 7821 9472
0487 1791 3445 4789 6700 7851 9615
0744 1947 3473 4839 6968 7863 9832
0771 1982 3492 5109 7018 8519 9883
0785 2006 3867 5201 7090 8595 9964
0800 2097 3883 5281 7098 8653
1123 2158 3935 5384 7244 8705
1126 2463 4010 5424 7247 8996
1266 2509 4075 5628 7319 9047
1277 2559 4090 5637 7360 9106

# బీమా పాలసీదారులకు కుచ్చుటోపీ

## సీనియర్ సిటిజన్లను టార్గెట్ చేస్తున్న ఢిల్లీ కేటుగాళ్లు.. నలుగురి అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఢిల్లీ కేంద్రంగా మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు బరితెగించారు. ఇప్పటి వరకు అనేకరకాల మోసాలకు పాల్పడి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన కేటుగాళ్లు తాజాగా బీమా పాలసీలు కలిగిన సీనియర్ సిటిజెన్లను టార్గెట్ చేస్తూ రెండు మూడేళ్ల గడువు వుండగానే బీమా తాలూకు డబ్బులన్నీ ఇప్పిస్తామని నమ్మించి వారి నుంచి అందినంతా దండుకుంటున్న వైనం వెలుగులోకి వచ్చింది. ఇలా నమ్మిన హైదరాబాద్‌కు చెందిన ఓ సీనియర్ సిటిజెన్ అక్షరాల 45 లక్షల 78, 760 రూపాయలు పోగొట్టుకున్నాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ఢిల్లీకి చెందిన నలుగురు మోసగాళ్లను కట కటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన హెచ్ డబ్ల్యు అవుట్ సోర్సింగ్ అండ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ఓ గోల్‌మాల్ సంస్థ. దేశ వ్యాప్తంగా బీమా పాలసీలు కలిగిన ప్రముఖుల వివరాలను వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకుని, అందులో సీనియర్ సిటిజెన్లను, రెండు మూడేళ్లలో పాలసీలు ముగిసే వారిని ఒక పథకం ప్రకారం టార్గెట్ చేసుకోసాగింది. ఈ కంపెనీ నిర్వాహకులు రమీంద్ర కుమార్, సునీల్, రిషబ్ తివారి, కవి ప్రకాష్‌లు కొందరు టెలికాలర్లను నియమించుకుని వారిచేత బీమా పాలసీదారులకు ఫోన్లు చేయించి మాయ మాటలతో బురిడి కొట్టించేవారు. అనంతరం రెండు మూడేళ్లలో పాలసీలు ముగిసే సీనియర్ సిటిజెన్లను ఎంచుకుని, మీ పాలసీల తాలూకు డబ్బులు ముందుగానే ఇప్పిస్తామని న మ్మించేవారు. ఈ పాలసీ డబ్బులు లక్షల్లో వుంటుండడంతో ఇందుకోసం కొన్ని రకాల పన్నులు వుంటాయని నమ్మించి సీనియర్ సిటిజెన్లను నమ్మించి వారి నుంచి వరు సగా లక్షలాది రూపాయలను వసూలు చేసేవారు. కొన్ని రోజుల తరువాత ఫోన్లు స్విచాఫ్ చేసేవారు. ఇలా ఢిల్లీకి చెందిన ఈ గోల్‌మాల్ కంపెనీ హైదరాబాద్‌కు చెందిన ఓ సీనియర్ సిటి జెన్‌ను నిండా ముంచింది. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు గోల్‌మాల్ కంపెనీ నిర్వాహకులు రమీంద్ర కు మార్, సునీల్, రిషబ్ తివారి, కవి ప్రకాష్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రెండు లాప్‌టాప్ లతో పాటు 40 సెల్‌ఫోన్లు, మూడు వాకాటాకీలు, బీమా పాలసీదా రుల వివరాలున్న పుస్తకం జప్తు చేశారు. ఈ తరహా మోసాలపై ప్రజలు అప్రమత్తంగా వుండాలని జాయింట్ సిపి గజారావు భూపాల్ కోరారు. ఈ సమావేశంలో సైబర్ క్రైం ఎసిపి శివమారుతితో పాటు ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 'ప్రత్యేక పార్లమెంటు'

## ఐదు రోజులు జరుగనున్న సమావేశాలు

## మహిళా బిల్లు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంట్ అమృత్‌కాల్ సమా వేశాలుగా చెపుతున్న ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే ఉభయసభల అధినేతలు అఃలపక్ష సమావేశం నిర్వహించి అన్నిపార్టీలనేతలను ఈ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఇదిలా ఉంటే ఈ సమావేశాలు కేవలం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకోసమేనని కొంత, మహిళా బిల్లు రిజర్వేషన్, ఉమ్మడిపౌరస్మృతి బిల్లుకు ఆమోదింపచేసుకునేందుకేనని మరికొంత ప్రచారం జరిగింది. అయితే వన్‌ఎలక్షన్‌కోసం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం ఈనెల 23న జరుగుతుండటంతో వన్‌ఎలక్షన్ బిల్లు రాకపోవచ్చన్న భావన నెలకొంది. వీటితోపాటు ఇపుడు మణిపూర్ హింసతోపాటు రిజర్వేషన్ బిల్లులు, గత సమావేశాల్లో ఆమోదానికి నోచుకోకుండాపెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదింపచేసుకునేందుకే ఈ ప్రత్యేక సమావేశాలని తెలుస్తోంది. పార్లమెంటరీప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రయాణానికి గుర్తుగానే ఈసమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే ఉభయసభల సెక్రటరీజనరల్స్ ఆధ్వర్యంలో బుక్‌లెట్లు అందరికీ పంపిణీచేసారు. పార్లమెంటు కొత్తభవనంలో జరిగే ఈ సమావేశాలకు ముందుగా ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ జాతీయ పతాకావిష్కరణచేస్తారు. అనంతరం సభలు ప్రారంభం అవుతాయి అంతకుముందే పార్లమెంటు ఉభయసభల సభ్యులందరూ రావాలని గ్రూప్‌ఫోటో సెషన్‌కు హాజరుకావాలని కూడా ఎంపిలకు ఆహ్వానాలు వెళ్లాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం ఈలోపే రిఫరెండమ్‌గా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నందున ప్రత్యేకసమావేశాల అజెండాపై ఇపుడు అన్ని పార్టీల్లోను ఉత్కంఠ నెలకొంది. ముందు మొత్తం గోప్యంగా ఉంచినా విపక్షాలు ధనుమాడటంతో పార్లమెంటరీ అమృత్‌కాల్ ప్రజాస్వామ్య వ్యవస్థను వునఃస్మరించుకోడానికే ఈసమావేశం అన్నట్లు ఎన్డీయే ప్రకటించింది. బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలన్నీ కూడా తమతమ ఎంపిలకు విప్ జారీచేసి ఐదురోజులపాటు క్రమం తప్పకుండా హాజరు కావాలని ఆదేశాలిచ్చాయి. వినాయక చతుర్థిరోజు అత్యంత పవిత్ర దినం కావడంతో ఆరోజునుంచే కొత్త పార్లమెంటు భవనంలోకి మారేందుకు ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది అందువల్లనే ఈ ఐదురోజుల సమావేశాలను కొత్తపార్లమెంటుభవనంలో నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బంది, అధికారులు వివిధ వివిధ కేడర్‌లలో ఉన్నవారికి డ్రెస్‌కోడ్‌ను కూడా తీసుకువచ్చారు. కేడర్‌ల వారీగా ఉన్న యూనిఫామ్‌ను ఇప్పటికే అందచేసారు. గడచిన 75 ఏళ్లలో ఎన్నో చట్టాలు, చర్చలు, కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచిన పార్లమెంటరీ చరిత్రను నెమరువేసుకునేంటుకు ఈ అమృత్‌కాల్ సమావేశాలు వేదిక అవుతున్నాయి. లోక్‌సభ సభాపతితోపాటు ఉపసభాపతి ఉండటం సాంప్రదాయం. కానీ చరిత్రలో తొలిసారి ఈసభలో ఆపదవి ఇప్పటివరకూ ఖాళీగానే ఉంది. డిప్యూటి స్పీకర్‌గా ఎవ్వరినీ ఎన్నుకోలేదు. ఏటా వందరోజులకు తక్కువ కాకుండా సమావేశం అయ్యే పరాక్మలెంటు 1956లో అత్యధికంగా 151 రోజులుపనిచేసింది. అదే ఇప్పటికీ రికార్డు. 2020లో అత్యల్పంగా 33 రోజులేపనిచేసాయి. ప్రస్తుతం ఏటా సగటున 58 రోజులే సమావేశం అవుతోంది. తొలిలోక్‌సభ గడువు పూర్తయ్యేలోపు 677 సార్లుభేటీకాగా 16వ లోక్‌సభ అత్యల్పంగా 331రోజులే భేటీ అయింది. వచ్చే మేతో పూర్తవుతున్న 176వ లోక్‌సభ 331 మార్కును కూడా దాటేలాలేదు. ప్రస్తుతం కొనసాగే అమృత్‌కాల్ సమావేశాల్లో ముఖ్యంగా పార్లమెంటరీప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టిపైనే చర్చిస్తారని తెలుస్తోంది.

# 20 వరకు ఎంసెట్(బైపిసి) ఫైనల్‌ఫేజ్ కౌన్సెలింగ్

## ఆదివారం 540 మంది దరఖాస్తు

## 20 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం.. 23న సీట్ల కేటాయింపు

## సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ఎంసెట్(బైపీసీ) కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను ప్రారంభించారు. ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి ఆదివారం నుంచే అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 వరకు అవకాశమిచ్చారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి ఈ నెల 20 వరకు అవకాశం కల్పించారు. ఆదివారం 540 మంది దరఖాస్తు చేసుకున్నారని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీట్లలో 97.92 శాతం సీట్లను కేటాయించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 91,906 మంది ఎంసెట్‌లో క్వాలిఫై కాగా.. వారిలో రాష్ట్ర వ్యాప్తంగా 18,230 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. బీ ఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎంసెట్(బైపీసీ)-2023 కౌన్సెలింగ్ ద్వారా చేపడుతున్న విషయం తెలిసిందే. మొత్తం 9362 సీట్లలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతారు. వాటిలో మొదటి విడతలో 9168 సీట్లు కేటాయించారు. మరో 194 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 119 కాలేజీల్లో 7790 బీ ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 7597 సీట్లు కేటాయించారు. మరో 193 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 65 కాలేజీల్లో 1343 ఫార్మా డీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 1342 సీట్లు కేటాయించారు. మొత్తం 9362 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 9168 సీట్లు కేటాయించారు. 194 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 8545 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. 598 ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లను కేటాయించారు. 80 కాలేజీల్లో 100 శాతం సీట్లు కేటాయించారు. ఈ నెల 20 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 23న సీట్ల కేటాయింపు చేస్తారు.

# అంగన్‌వాడీలను తెరిపించే యత్నాలు

## సమ్మె చేస్తున్న కార్యకర్తలకు బెదరింపులు

## కేంద్రాలు తెరిచేది లేదంటున్న టీచర్లు, ఆయాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెతో తాళాలు పడ్డ కేంద్రాలను తిరిగి తెరిపించడాన్ని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సమ్మె చేస్తున్న కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను అధికారులు వలవంతంగా పగుల కొడుతూ వాటిని తెరిపించే ప్రయత్నం చేస్తుండటం వివాదాస్పదమవుతోంది. ఈ విధంగానే కరీంనగర్ జల్లాలోని మల్యాల, కొడిమ్యాల మండలాల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను పగుల గొట్టి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి వాటిని పంచాయితీ కార్యదర్శులకు అప్పగించారు. సమ్మె చేస్తున్న టీచర్ల, ఆయాల సమస్యలను పరిష్కరించకుండా ఈ విధంగానే బలవంతంగా రాష్ట్రంలోని దాదాపు మూతపడిన అన్ని అంగన్వాడీ కేంద్రాలను అధికారులు తిరిగి తెరిపించే ప్రయత్నాలు చేస్తుండటం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క నిరవధిక సమ్మెతో అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణిలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం నిలిచిపోవడంతో వాటి సరఫరాను కొనసాగించేందుకు అధికారులు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసే పనిలో ఉన్నారు. ఇందుకు వీఓఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారంతో, పంచాయితీ కార్యదర్శుల పర్యవేక్షణలో, తల్లుల కమిటీల ద్వారా మూతపడ్డ అంగన్వాడీ కేంద్రాలను తిరిగి ప్రారంభించే పనిలో ఉన్నాయి. ఇందుకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలతో సహా, రికార్డులు, మొబైల్ ఫోన్లను అప్పగించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమ్మె చేస్తున్న టీచర్లు, ఆయాలపై వత్తిడి తెస్తున్నారు. అయినా తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకూ వాటిని అప్పగించబోమని స్పష్టం చేస్తుండటంతో కేంద్రాలకు వేసిన తాళాలను పగుట గొట్టి కేంద్రాలను తెరిపించే యత్నాలు చేస్తున్నారు. అయితే బాలింతలు, గర్భిణిలు, పిల్లలకు పౌష్టికాహారం అందించే బాధ్యతలను ఇతరులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నా అందుకు ఎవరూ ముందుకు రావడం లేదని చెబుతున్నారు. ఏళ్లతరబడి సేవలందిస్తున్న తమను విధుల నుండి ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకూ అంగన్వాడీ కేంద్రాల తాళాలు, రికార్డులు, ఫోన్లను అప్పగించే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తున్నారు.

# తెలంగాణ విముక్తి పోరులో సర్వస్వాన్ని త్యాగం చేసిన వీరులకు వందనాలు



ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమరుల స్తూపం వద్ద అమరవీరుల గౌరవార్థం సెల్యూట్ చేస్తున్న కేం ద్ర హోంమంత్రి అమిత్‌షా

## అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అమిత్‌షా

## పెరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి

**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ (హైదరాబాద్ సంస్థానం) విముక్తి కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేసారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొ న్నారు. వారందరి త్యాగాల వల్లే తెలంగాణకు నిజాం చెర వీడిందని వివరించారు. తెలంగాణ విమోచన దినోత్స వాల్లో భాగంగా సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్‌షా పాల్గొన్నారు. ముందుగా ఆయన తెలంగాణ విముక్తి పోరాటంలో పాల్గొన్న సాయుధ వీరులకు వందనాలు తెలిపారు. అంతకుముందు అమరుల స్తూపం వద్ద కేంద్ర హోంమంత్రి నివాళులు అర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భద్రతా బలగాల గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ తెలంగాణ విముక్తి పోరాటంలో పాల్గొన్న రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణ రావు, బద్దం ఎల్లారెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, నరసింహారావు తదితరులను గుర్తుచేస్తూ నివాళులు అర్పించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ప్రత్యేక చొరవతోనే తెలంగాణ (హైదరాబాద్ సంస్థానానికి) ప్రాంతానికి త్వరగా విముక్తి లభించిందని చెప్పారు. ఆపరేషన్ పోలో పేరుతో పటేల్ హైదరాబాద్ నిజాం మెడలు వంచారని అన్నారు. రక్తం చుక్క పారకుండా తెలంగాణకు ఆయన స్వాతంత్ర్యం అందించారని ఆయన గుర్తు చేసారు. పటేల్, కే.ఎం.మున్షీ సంయుక్త ఆధ్వర్యంలో ఇది జరిగిందన్నారు. బ్రిటిషర్ల నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 399 రోజులపాటు ఇక్కడ పోరాటం జరిగిందన్నారు. 75 యేళ్ల వరకు దేశంలోని ఏ ప్రభుత్వం కూడా మన యువతకు మన స్వాతంత్ర్య పోరాటాన్ని గురించి చెప్పేందుకు ప్రయత్నించలేదన్నారు. మోడీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 17 సెప్టెంబరుకు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ఉత్సవాలు జరపాలని ఆయన నిర్ణయించారన్నారు. యువతకు దేశభక్తి, మన సంస్కృతిని గురించి మన పెద్దల పోరాటం చేసిన వారిని స్మరించుకోవాలి అని అన్నారు. సశస్త్ర సీమాబల్ ఉద్యోగుల కోసం క్వార్టర్లకు అమిత్‌షా భూమి పూజ చేసారు. షోయబుల్లాఖాన్, రంజీగోండ్ పేర్లతో ప్రత్యేక పోస్టల్ కవర్‌ను విడుదల చేసారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవం సందర్భంగా అమిత్‌షా ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేసారు. జీ 20ని జీ 21గా మార్చిన ఘనత కూడా మోడీదే అన్నారు. ఉగ్రవాదం, పర్యావరణం, ఢిల్లీ డిక్లరేషన్ ప్రపంచమంతా భారతదేశం సాధిస్తోన్న ప్రగతిని ప్రశంసిస్తోందన్నారు. తెలంగాణ చరిత్ర ప్రపంచానికి తెలియలేదని అమిత్‌షా అన్నారు. కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తివంతమైన చరిత్రను పాతరేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని అన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు క్షమించరని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ కూడా చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి చెరిపేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎందరో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణా స్వాతంత్ర్యం విమోచనమే అవుతుంది తప్ప సమైక్యత ఎలా అవుతుందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలు నిజాం సంస్థానంలోని ప్రస్తుత మూడురాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే కళాకారుల పెరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మ ఆటపాట, కోయ నృత్యాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు, బోనాలు, వంటి వివిధ ప్రదర్శనలను అమిత్‌షా ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్‌షాను కిషన్ రెడ్డి దుశ్శాలువా ,మెమెంటోతో సత్కరించారు. దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లను కేంద్రమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసారు.

# రూ.10.57 లక్షల కోట్ల బకాయిలు రద్దు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** బ్యాంకులు నిరర్థక ఆస్తుల భారాన్ని తగ్గించుకునేందుకు రుణాల రద్దును ఒక వ్యూహంగా ఉపయోగించుకుంటున్నాయి. ఇందులో భాగంగా దేశంలోని బ్యాంకులు 2023 ఆర్థిక సంవత్సరంలో 2.09 లక్షల కోట్ల రూపాయల మేర మొండ బకాయిలను మాఫీ చేశాయి. ఈ విధంగా గత ఐదేళ్లలో బ్యాకింగ్ రంగం ద్వారా మొత్తం 10.57 లక్షల కోట్ల రూపాయల మేర మొండి బకాయిలను రద్దు చేయబడ్డాయి. సమాచార హక్కు చట్టం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన సమాచారం ప్రకారం దేశంలోని అన్ని బ్యాంకులు 2023లో 2.09 లక్షల కోట్ల రూపాయలకు పైగా వివిధ సంస్థలకు సంబంధించి బ్యాంకులు ఇచ్చిన రుణాలు మొండి బకాయిలు కావడంతో వాటిని రద్దు చేవాయి. 2021లో 2,02,781 కోట్ల రూపాయలు, 2022లో 1,74,966 కోట్ల రూపాయలు, 2,09,144 కోట్ల రూపాయల మొండి బకాయిలు రద్దు చేయబడ్డాయి. అయితే రికవరీలను పరిశీలిస్తే 2021లో 30,104 కోట్ల రూపాయలు, 2022లో 33,534 కోట్ల రూపాయలు, 2023లో 45,548 కోట్ల రూపాయలు మాత్రమే బ్యాంకులు రికవరీ చేయగలిగాయి.

# కరెంట్ కోత లేకుండా ఇస్తేనే బిల్లులు కడతాం

## విద్యుత్ ఉద్యోగులను అడ్డుకున్న గ్రామస్తులు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తమ గ్రామంలో ఇష్టం వచ్చినట్లు కరెంట్ కట్ చేస్తున్నారని, కోత లేకుండా సరఫరా చేస్తేనే బిల్లులు కడతామని గ్రామస్తులు విద్యుత్ ఉద్యోగులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట్ మండలం గోదల్ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. తమ గ్రామంలో ఇష్టం వచ్చినట్లు కరెంట్ కోతలు విధిస్తున్నారని, ఎన్నిసార్లు చెప్పినా సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదల, మానాజీపేట్, రాంపూర్, వల్లభాపూర్, బాకారం, మాడాపురంవరకూ ఒకే ఫీడర్ కింద లైన్ ఉందని, అన్ని గ్రామాలకూ కరెంట్ సరఫరా చేయకుండా తరచూ కోతలు పెడుతున్నారని ఆరోపించారు. రాత్రి, పగలు తేడా లేకుండా కరెంట్ పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన ఆందోళన వ్యక్తం చేశారు.

# బంగారు తెలంగాణ ఆకాంక్షను పునరుద్ధరిస్తాం

## ధరణి పోర్టల్‌ను పునఃసమీక్షిస్తాం

## ఆదివాసీ భూములకు రక్షణ కల్పిస్తాం

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

## తెలంగాణ ప్రజలకు పిలునిచ్చిన సిడబ్ల్యుసి సమావేశం




సిడబ్ల్యుసి సమావేశం వేదికపై ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేతో రాహుల్‌గాంధీ మాటామంతి

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్రా పాలకుల వైఖరితో 'బంగారు తెలంగాణ'ఆకాంక్ష దగా పడ్డదని సిడబ్ల్యుసి వేదన వ్యక్తం చేసింది. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల్లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని 2024 లోక్‌సభ ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం రెండో రోజు జరిగిన సమావేశంలో వర్కింగ్ కమిటీ సభ్యులతో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లు, కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 'భారత్ జుడేగా... ఇండియా జీతేగా' అనే నినాదంతో హైదరాబాద్ వేదికగా నిర్వహించచిన సిడబ్ల్యుసీ సమావేశాలు ముగిశాయి. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ ముందున్న సవాళ్ల గురించి ప్రస్తావనకు వచ్చింది. చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ అసెంబ్లీ సమరంలో శక్తినంతా కూడదీసుకోని పోరాడాలని, ప్రజాభిప్రాయాన్ని కాంగ్రెస్‌కు మద్దతుగా కూడగట్టాలని అదిష్టానం పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశంలో శాంతి భద్రతలు పరిరక్షించగలదు. సామాజిక న్యాయం స్వేచ్ఛ, సమానత్వం, ఎకనామికల్ ఈక్వాల్టి ఈక్విటీ న్యాయంగా అందిచగలదు అని సిడబ్ల్యుసి సమావేశం పేర్కొంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ప్రజల పోరాటం ఫలించిది, నీళ్ళు, నిధులు, నియామకాలు వంటి బంగారు తెలంగాణ కోసం ఏదైతే ఆకాంక్షించారో అది జరుగలేదని సిడబ్లుసి పేర్కొంది. తెలంగాణ ఏర్పాటు కోసం యుపిఎ చైర్మన్‌గా సోనియాగాంధీ, ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ తమ భాగస్వామ్యపార్టీలతోపాటు ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేత సుష్మస్వరాజ్‌కు తెలంగాణ ప్రజల గుండెచప్పుడు వినిపించి వారి మద్దతు కూడా ఉభయసభలో కూడగట్టి బిల్లు పాస్ చేశామని సిడబ్ల్యుసి వేదిక గుర్తుచేసుకుంది. తొమ్మిదేళ్ళుగా ఢిల్లీ ప్రభుత్వం, హైదరాబాద్ ప్రభుత్వం ప్రజల కలను సాకారం చేయకపోగా పాలకులు వనరులను దోచుకున్నారని కాంగ్రెస్ అత్యున్నస్థాయి వేదిక అభిప్రాయం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కుటుంబ పాలన నెలకొల్పారని ప్రజల సమస్యలు ఆలకించడానికి కూడా నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. బంగారుభవిష్యత్ రాకపోగా నైజాం నియంతృత్వ పోకడలతో తెలంగాణను గతకాలపు రాచరిక యుగంలోకి తీసుకెళ్ళారని దుయ్యబట్టింది సిడబ్ల్యుసి వేదిక. బిఆర్‌ఎస్ ఈ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రజలను సమీకరించడానికి భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణలోని ఎనిమిది జిల్లాలో 405 కి.మి. రాహుల్‌గాంధీ నడుస్తూ ప్రజలతో చర్చించడం శ్రీకారం చుట్టారని సిడబ్లుసి పేర్కొంది. పదివేల మంది తెలంగాణీయులు ఢిల్లీలోని బిజెపి, హైదరాబాద్‌లోని బిఆర్‌ఎస్ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలతో పడుతున్న బాధలు వివరించిన సంఘటనలు సిడబ్ల్యుసి వేదికపై గుర్తుచేసుకున్నారు. ఈ రెండు ప్రభుత్వాల వల్ల కొద్ది మంది కార్పొరేటర్లకు సంపన్నులకు లబ్ది కలుగుతోంది పేదలు, రైతులు, దళితులు, ఆదివాసి, మైనార్టీలు మూల్యం చెల్లించుకుంటున్నారు. రైతాంగం పండించిన పంటలకు ధరలు లేకపోవడం, ప్రకృతివైపరీత్యాలతో పంటలు నష్టపోతున్నారు. లోపభూయిష్టమైన పంటభీమా విధానాలతో అప్పుల వుబిలో కూరుకుపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ భూమిహక్కులను హరించే వేదికగా మారింది. ఇందిరాగాంధీ దళితులకు బిసిలకు పంచిన భూములు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. చిరువ్యాపారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం వంటి నీటిపారుదల ప్రాజెక్టుల కాంట్రాక్టులు బిఆర్‌ఎస్ అనుబంధ కాంట్రాక్టర్లకు ఇచ్చి దోచుకున్నారని ఈ ప్రాజెక్టుల నిర్మాణంకు భారీ వ్యయం చేసి అత్యంత తక్కువ మొత్తం నీరు పొందే పరిస్థితి నెలకొందని సిడబ్ల్యుసి సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ భారత దేశం అంతట విద్యవైద్యం ప్రభుత్వ నిర్వహణలో అందించడానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజలందరికి సంపద సమానంగా పంచడమే కాంగ్రెస్ విధానం అని ఆర్థిక వ్యవస్థ పునర్జీవనం కోసం పాటుపడుతుందని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ అండగా నిలవాలని సిడబ్ల్యుసి పిలుపునిచ్చింది. కాంగ్రెస్ గెలిచిన 100రోజుల్లోనే వరంగల్, హైదరాబాద్, డిక్లరేషన్లను అమలు చేస్తుందని పేర్కొన్నారు.

**వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు:**

**ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత అభిప్రాయ భేదా లను పక్కనబెట్టి దేశంలో కాంగ్రెస్ పాలన తిరిగి స్థాపించేందుకు కృషిచేయాలని కోరారు. నరేంద్రమోడి ప్రభుత్వం భావోద్వేగాలతో ప్రజలను వారి ప్రధాన సమస్యల నుంచి దృష్టి మరల్చు తుందని ఖర్గే నిందించారు. కాంగ్రెస్ నాయకులు వివాదస్పద వ్యాఖ్యలు చేయ వద్దని కోరారు. ముంబయిలో 'ఇండియా'కూటమి సమావేశమైన రోజునే ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం మాజీ రాష్ట్రపతితో ఒక కమిటీ వేశారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ చేయడానికి ,నియంతృత్వ పాలన అంత మొందించడానికి అవిశ్రాంతగా పనిచేయాల్సి న సమయం ఆసన్నమైనదని మల్లికార్జునఖర్గే రెండోరోజు కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాత్మక మండలి సిడబ్ల్యుసి సమావేశంలో సూచనలు చేశారు. అదే విధంగా సొంత పార్టీ నాయకులపై కూడా వివాదస్పద వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ఎజెండానే మనదని అని అన్నారు.


**DEBTS RECOVERY TRIBUNAL – II**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A.NO. 1000 OF 2022

Between:
**IDFC FIRST BANK LIMITED "NOW"**
**EARLIER M/s CAPITAL FIRST LIMITED ...APPLICANT**
AND
**CLASSIC COTTON Rep by Attuluri Sunil Kumar and another ...DEFENDANTS**

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED**

To,
**CLASSIC COTTON**
**REP BY ATTULURI SUNIL KUMAR**
Flat No.503, Block No,4 Hill Ridge Spring, Gachibowli, Opp Pullela Gopichand Acadamy-500032 Classiccotton3@gmail.com
**ATTULURI SUNIL KUMAR**
**S/O PRAHALAD RAY TRIVEDI**
**AGED ABOUT 55 YEARS, OCC: BUSINESS**
Flat No.503, Block No,4 Hill Ridge Spring, Gachibowli, Opp Pullela Gopichand Acadamy-500032
**And also:**
Block 4,2-55/H/4-503 603,Hill Ridge Springs, ISB Road, Gachibowli-500032

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above-named Defendants for recovery of a sum of **Rs. 31,29,978.4/-** together with current and future interest, costs and for other reliefs.
The above mentioned Defendants is therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on 10-10-2023, at 10.30 AM, as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 22TH day of AUGUST, 2023.

SEAL
Sd/-
**REGISTRAR**
**Debts Recovery Tribunal – II**



**DEBTS RECOVERY TRIBUNAL – II**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A.NO. 1001 OF 2022

Between:
**IDFC FIRST BANK LIMITED "NOW"**
**EARLIER M/s CAPITAL FIRST LIMITED ...APPLICANT**
AND
**DATLA CABS PRIVATE LIMITED**
**Rep by MINUMALA SRINIVAD REDDY AND OTHERS ...DEFENDANTS**

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED**

To,
**DATLA CABS PRIVATE LIMITED**
**REP BY MINUMALA SRINIVAD REDDY**
**S/O MINUMULA SANJEEVA REDDY**
**AGED ABOUT 40 YEARS, OCC: BUSINESS**
Ground Floor, H.no4-42-1032/1,Narayana Residency,Paparayudu Nagar,Kukatpally, Hyderabad,-500072 DTKRaju46092@yahoo.com
**MINUMALA SRINIVAD REDDY**
**S/O MINUMULA SANJEEVA REDDY**
**AGED ABOUT 40 YEARS, OCC: BUSINESS**
Ground Floor ,H.no4-42-1032/1,Narayana Residency,Paparayudu Nagar,Kukatpally, Hyderabad,-500072 DTKRaju46092@yahoo.com

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above-named Defendants for recovery of a sum of **Rs. 24,60,000.34/-** together with current and future interest, costs and for other reliefs.
The above mentioned Defendants is therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on 10-10-2023, at 10.30 AM, as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 22TH day of AUGUST, 2023.

SEAL
Sd/-
**REGISTRAR**
**Debts Recovery Tribunal – II**

వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# వాణిజ్యబంధానికి 'వేర్పాటు' నిరసనలే అడ్డంకి!


ఉత్తర అమెరికా కూటమిలో ప్రధాన దేశంగా భాసిల్లుతున్న కెనడాకు భారత్‌తో సంబంధాలు సన్నగిల్లుతున్నాయి. ప్రత్యేకించి సిక్కుజనాభా పరంగా భారత్ తర్వాతఅత్యంత ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ జనాభాలో ఖలిస్తానీవాదం బలపడుతుండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. పశ్చిమ, దక్షిణ దిక్కుల్లో అమెరికాకు చేరువగా ఉన్న ఈ దేశం ఉత్తరఅమెరికా కూటమిలో భాగంగానే ఉంటున్నది. అభివృద్ధిచెందిన దేశంగా కొనసాగుతున్న కెనడా ఎన్నికల వ్యవస్థలో కూడా బలంగా కొనసాగుతోంది. ఆదేశంలో పెరుగుతున్న వేర్పాటువాద కార్యకలాపాలకు తోడు నిషేధిత ఖలిస్తానీవాదులు అక్కడ బలమైన ప్రచారానికి పునాదులు వేయడం, ఇటీవలికాలంలో నిర్వహిస్తున్న దాడులు భారత్‌కు సుతరాము నచ్చడంలేదు. అంతేకాకుండా వాణిజ్య, దౌత్యబంధాలకు సైతం బ్రేకులు వేసేదిశగా ఈ సంబంధాలు సడలిపోతున్నాయి. జి20 కూటమి సమావేశాలకు వచ్చిన జస్టిన్‌ట్రుడావుకు అందిన సాంప్రదాయబద్ధ ఆతిథ్యంకూడా చెప్పుకోదగిన స్థాయిలో లేదన్నది కెనడా వాసుల వాదనగా తెరపైకి వచ్చింది. దీనికితోడు ట్రుడావు ప్రయాణించనున్న విమానం మరమ్మతుల పాలవడంతో రెండురోజులపాటు భారత్‌లోనే నిలిచిపోయారు. ఇక ఆ సంగతి పక్కనపెడితే ఈ ఏడాదిలోనే జరగాల్సిన ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంసైతం వాయిదాపడింది. కెనడా వాణిజ్యమిషన్ అనేది కెనడా వ్యవస్థీకృత విధానాల్లో ఇండోపసిఫిక్ వ్యూహంతో ముడిపడి ఉంది. టీమ్ కెనడా ట్రేడ్‌మిషన్‌కుభారత్ గమ్యస్థానం అని కూడా నిర్ణయించుకుంది. అందువల్లనే జి20 కూటమి సమావేశాల సందర్భంగానే ఈ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందానికి దారులు వేసారు. అగ్రరాజ్యాల కూటమి సమావేశాల రోజుల్లోనే కెనడాలో ఖలిస్తానీవాదుల నినాదలు నిరసనలు, కెనడా రాయబార కార్యాలయంపై దాడులువంటివి ఎంతమాత్రం భారత్ సహించలేనిపరిస్థితిని తెచ్చిపెట్టాయి. జి20లో కెనడా ప్రధానితో భేటీ తర్వాత కెనడాలో ఉధృతం అవుతున్న ఖలిస్తానీ ఆందోళనలు ఇపుడు భారత్‌కు మింగుడుపడటంలేదు. ఈ ఖలిస్తానీవాదంపట్ల మెతక వైఖరివల్లనే భారత దౌత్యవేత్తలపై తీవ్రవాద ఒత్తిళ్లు, దౌర్జన్యాలుపెరుగుతున్నాయని, ఈ వ్యవస్థలు దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు భారత్ వాదిస్తోంది. ఇక వ్యవస్థీకృత నేరాలు, మాదకద్రవ్యాల సిండికేట్ల నిర్మూలన, మానవ అక్రమరవాణా వంటి వాటితో ఈ సమాజవ్యతిరేక శక్తులు అనుబంధం కెనడాకు సైతం సుతరాము నచ్చడంలేదు. ఇలాంటి బెదిరింపులు ఎదుర్కొనడంలో కెనడా కొన్ని సమస్యలనే ఎదుర్కొంటున్నదని నిస్సందేహంగా చెప్పాలి. కెనడా చట్టసభల్లో కూడా సిక్కులప్రాతినిధ్యం ఎక్కువగా ఉంది. అయితేకెనడా ప్రధాని జస్టిన్‌ట్రుడావు ఇదే అంశంపై స్పందిస్తూ భావ వ్యక్తీకరణస్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే స్వేచ్ఛను కెనడా ఎప్పుడూ గౌరవిస్తుందని బదులిచ్చారు. అదేసమయంలో హింసను నిరోధించడానికి మతవిద్వేషానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కెనడా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని సమర్థించుకున్నారు. ఈ ఖలిస్తానీ నినాదాలకారణంగానే రెండుదేశాలమధ్య జరగాల్సిన వ్యూహాత్మక స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వాయిదాపడుతూ వస్తోంది. ఇప్పటివరకూ అరడజను సార్లకుపైగా చర్చలు జరిగినా ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు.వాణిజ్యంలో సత్వర ప్రగతిఒప్పందం 2022మార్చిలో జరగాల్సి ఉంది. రెండు దేశాలు తిరిగిచర్చలనుకూడా ప్రారంభించాయి. ఈ ఒప్పందం అంటూ జరిగితే రెండుదేశాలమధ్య వాణిజ్యరంగంలో అత్యంత ఎక్కువసంఖ్యలో ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి లేదా మినహాయింపులు లభిస్తాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు సేవల్లో వాణిజ్యం ప్రోత్సహించడానికి కూడా ఈ వాణిజ్య ఒప్పందం నిబంధనలు సడలింపులు దోహదంచేస్తాయి. రెండుదేశాలమధ్య ఇపుడు వాణిజ్య దౌత్యబంధం బలపడేందుకు ఈ ఖలిస్తానీ సానుకూల వైఖరే అడ్డంకిగా మారుతున్నదన్న భావనఉంది. ఖలిస్తానీ నినాదాలపై భారత్ ఇప్పటికే తన ఆందోళనను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కెనడాలోని భారత రాయబార కార్యాలయంపైనా దౌర్జన్యాలకు దిగినసంఘటనను భారత్ తీవ్రంగాపరిగణించింది. ఈపరిస్థితులు పునరావృతం కాకుండా చూడనిపక్షంలో రెండుదేశాలమధ్య వాణిజ్య,దౌత్య బంధాలకు సైతం విఘాతం కలిగిస్తుందని విదేశాంగశ్వాఖ ఇప్పటికే స్పష్టంచేసింది.ఈ ఏడాదిప్రారంభం నుంచికూడా కెనడాలో సిక్కుజనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఖలిస్తానీ వేర్పాటువాదుల ప్రాబల్యం పెరుగుతూ వస్తున్న దనడానికి ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి.ఖలిస్తాన్ జెండాలు ఎగరవేయడంతోపాటు, నినాదాలుచేయడం, ప్రత్యేకఖలిస్తాన్ ఆవిర్భావం వైపు కదిలిరండి అంటూ ఆసంస్థ చేస్తున్న కార్యకలాపాలు భారత్ ఓ కంటకనిపెడుతూనే ఉంది.గతంలో కూడా ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రుడావు భారత పర్యటనకువచ్చారు. ప్రత్యేకించి పంజాబ్‌లో పర్యటించారు. ఆసందర్భంగానే ఖలిస్తాన్ సిక్కునేతకు కెనడా రాయబారకార్యాలయంలో విందుకు ఆహ్వానించడంపై అప్పట్లో భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా వేర్పాటువాదానికి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తులు కూడాచేసింది.గడచిన రెండేళ్లుగా కెనడాలో ఈవాదం ప్రభలుతుండటంతోభారత్ తనదైన శైలిలో స్పందిస్తూనేఉంది. రెండుదేశాల మధ్యవ్యవస్థీకృత వాణిజ్య,దౌత్యబంధం మరింత బలపడాలంటే ఇపుడు ఖలిస్తానీ సానుకూల వాదానికి జస్టిన్‌ట్రుడావు ప్రభుత్వం స్వస్తిచెప్పాల్సిందే. అయితే భావప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు లను గౌరవిస్తుందనిచేసిన ట్రుడావు వ్యాఖ్యలను పరిశీలిస్తే చట్టవ్యతిరేకశక్తులను అణిచివేస్తామని, 'స్వేచ్ఛ'ను మాత్రం గౌరవిస్తామనిచెప్పడం సందిగ్ధధోరణలను స్పష్టంచేస్తున్నదని నిస్సందేహంగా చెప్పగలం.

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.




శామ్యూల్ జాన్సన్

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### వైద్య విద్యలో కొత్త చరిత్ర

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యవిద్యకు పెద్దపీట వేసున్నాయి. ఒకే రోజున తెలంగాణలో తొమ్మిది, ఏపిలో ఐదు ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రారంభమయ్యాయి. కొత్త కాలేజీలు అందుబాటులోకి రావడంతో తెలంగాణలో మెడికల్ సీట్లు 8,515కు చేరుకున్నాయి. ఏపిలో మెడికల్ సీట్లు 4,735 పెరుగుతాయి. నేటి యువతలో డాక్టర్ చదవాలని కోరిక ఎక్కువగా కనిపిస్తుంది. తగినన్ని కళాశాలలు లేకపోవడంతో తెలుగు విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించడానికి బెంగళూరు, చెన్నై, కోల్‌కోతా వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఖరీదైన వైద్యవిద్యను చదవాలనే కోరిక కలిగిన పిల్లల ఆకాంక్షను చేర్చడానికి తల్లిదండ్రులు తమ ఆస్తులను అమ్ముకొని కూడా విదేశాలకు పంపేవారు. ప్రభుత్వాలు వైద్యవిద్యకు ప్రాధాన్యత కల్పించడంతో నేడు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు కూడా వైద్యవిద్యను చదివేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సహ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

సమాచర హక్కుచట్టాన్ని రాష్ట్రంలోపక్కాగా అమలు చేయాలి. అందుకు అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర కార్యాలయాల్లో పిఐఓలు దరఖాస్తుదారునకు సకాలంలో సమాచారం ఇవ్వనందున సెక్షన్ 19(1) సెక్షన్ 19(') ప్రకారం ప్రథమ, ద్వితీయ అప్పీలు చేసుకోవలసి వస్తోంది. ఫలితంగా దరఖాస్తుదారునకు అవస్థలు తప్పడంలేదు. సమాచార హక్కు చట్టం 2005, అమలు తీరు తెన్నులపై ప్రతినెలలో ఒక రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష, సమావేశాలు నిర్వహించి సమాచారహక్కు చట్టాన్ని అమలు పరచని వారిపై తగు చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలవుతున్నది లేనిది అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లోఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్దమొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### డ్రగ్స్ కలకలం!

ఇటీవల తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులకు గత నెల 31న అక్కడి సర్వీస్ ప్లాట్‌లో డ్రగ్స్‌ను వినియోగిస్తూ చిక్కిన వారిలో ఫిల్మ్ ఫైనాన్షియర్ కె. వెంకట రమణారెడ్డి చిత్ర దర్శకుడు అనుగు సుశాంత్‌రెడ్డి ఉండటం యావత్ టాలీవుడ్ ఇండస్ట్రీనే ఒక కుదుపు కుదిపింది. అంతకాదు ఈ డ్రగ్స్‌వాడిన వారిలో హీరో నవదీప్ 'షాడో' చిత్ర నిర్మాతరవి ఉప్పలపాటి తదితరులు ఉండటం.అయితే వీరిరువురు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ చెప్పడాన్నిబట్టి వీరు డ్రగ్స్‌కు అలవాటుపడి ఎంతగా తమ జీవితాలను అధోగతిపాలు,సర్వనాశనం చేసుకున్నారో మనకు స్పష్టంగా బోధపడుతున్నది. ఏదిఏమైన మానవాళి జీవితాలతో ఆటలాడుకునే,వారి అమూల్యమైన జీవి తాలను అటు ఆర్థికంగా, ఇటు ఆరోగ్యకరంగాఅధోగతిపాలు చేసే ఈడ్రగ్స్‌దందా వ్యవహారాన్ని ఏమాత్రం ఉపేక్షించకుండా, ఎంతటిపెద్దవారున్నా వారి భరతం పట్టాలి. వారిపై చట్టరీత్యా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటేనే మరోమారు ఇలాంటి చట్టవిరుద్ధమైన వ్యవహారాలు జరగకుండా పూర్తిస్థాయిలో నియంత్రించగలరు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకుఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్, జ్వరం, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది.వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికి నీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశంఇచ్చినా అవిదోమలకు ఆనవాలుగా మారడంతో పాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బిసిలు మేల్కొనాలి

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడు లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి.

-రంగు శవిగౌడ్, సిద్ధిపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఖైదీలకు 'ఉచిత న్యాయ' సేవలు అందాలి

ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది ఖైదీలు జైలునుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయసేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి.అలాగే పెండింగ్‌లోఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటేకింది స్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు, నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది.

కూరపాటి శ్రవణ్

వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక నిర్దోషికి మాత్రం శిక్షపడకూడదు అని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన మాట. కానీ ప్రభుత్వం మనదేశంలో నేరం చేసినవాళ్లు, వారికున్న ధనబలం, రాజకీయ అండదండలతో సాక్ష్యాలను తారుమారు చేసి తప్పించుకుని సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అసలు నేరం చేశారో లేదో తేలకుండానే విచారణ పేరుతో కొన్ని దశాబ్దాల నుంచి కారాగారాల్లో జైలు జీవితం అనుభవిస్తూ కృంగిపోతున్నవారు కొన్నివేల మంది ఉన్నారు. అలాగే సామర్థ్యానికి మించి ఖైదీలతో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. అనవసర అరెస్టులు, సకాలంలో జరగని దర్యాప్తులు, విచారణలు వంటి వాటితో అవాంఛనీయ పరిస్థితులు నెలకొంటున్నాయని ఇటీవలే జస్టిస్ అమితవరాయ్ సంఘం తాజాగా తమ పరిశీలనలో ఈ విషయాలను వెల్లడించింది. ప్రస్తుతం మన భారత దేశంలో ధనవంతుల దగ్గరి నుంచి మొదలు రాజకీయనాయకుల దాకా ఎంతో మంది నేరాలు, అక్రమాలు చేసి అవినీతికి పాల్పడినా, వారి మీద కేసులున్నా వాటికి సంబంధించి బలమైన ఆధారాలు లేక బయట తిరుగుతూ రాజ్యాలను ఏలుతున్నారు. అసలు తప్పు చేశారో లేదో రుజువు కాకుండానే విచారణ ఖైదీలుగా జైలు గోడల మధ్య నిత్యనరకం అనుభవిస్తున్నారు. దేశంలోని కొన్ని కారాగారాల్లో నలుగురు మాత్రమే ఉండడానికి సౌకర్యమున్న జైళ్లలో పదిమందిని అందులోనే పెడితే వారందరి పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పదమూడు వందలకు పైబడిన స్థానిక జైళ్లలో 4,25,609 మంది ఉండాల్సిన దగ్గర 2021వ సంవత్సరానికి 5,54,034 మందిని నిర్బంధించినట్లు జాతీయ నేర గణాంక సంస్థ నివేదికలో తేలిన విషయాలివి. దీన్ని బట్టి సమాజంలో నేరాలు చేసేవారి సంఖ్య పెరుగుతున్న కొద్దీ అదనపు జైళ్లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై ఉంది. అలాగే విచారణ పేరుతో ఖైదీలు కొన్నేళ్లపాటు కారాగారాల్లో మగ్గిపోయాక ఎప్పటికో ఆ వ్యక్తులు నిర్దోషులుగా తేలి వారు విడుదలై బయటికి వస్తే ఇన్ని రోజులు వారు కోల్పోయిన జీవితక్షణాలు ఎవరు తిరిగివస్తారు? అసలు ఇది జరిగే పనికాదు. కొన్ని ఏళ్లపాటు జైలులో ఉండి మళ్లీ సమాజంలోకి వచ్చాక వారిని చూసి ప్రస్తుతం సొసైటీలో జీవిస్తున్న మనుషులందరూ వారిని నేరం చేసిన వాడిలాగే చూస్తారు. కానీ మంచి వ్యక్తిగా మాత్రం అంగీకరించరు. అలాగే వారికి ఏదైనా అవసరం వచ్చినాలేదా ఎక్కడైనా పనికోసం వెళ్లినా వారికి అవకాశం ఇవ్వరు. ఒక దొంగలాగా, నేరస్థుడిగా వారిపై చెరగని ముద్ర పడిపోతుంది. కావున నేర విచారణలో జాప్యం చేయకుండా విచారణ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను' ఏర్పాటు చేయాలి. అలాగే ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది వారు జైలు నుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయ సేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటే కిందిస్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు,



నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. జైళ్లలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీల్లో చాలా మంది శారీరక సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నవారున్నారు. వీరికి కూడా అందరిలాగే మానవ హక్కులు ఉంటాయి. ఈ విషయాన్నీ పాలకులు, అధికారులు గుర్తుంచుకోవాలి. ఖైదీలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారికి సరైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించాలి. వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంతో మమేకమై ఉత్తమ పౌరులుగా వారిలో మార్పును తీసుకురావాలి. దీనితో పాటు వారుసామాజికంగా పునరావాసం పొందగలిగేలా చేయూతనందించాలి. ఇవే అంతిమ లక్ష్యాలుగా కారాగారాల నిర్వహణఅనేది ఉండాలని 1920లో 'భారతీయ జైళ్లసంఘం' స్పష్టంగా చెప్పిన మాట. కానీ ప్రస్తుతం మనదేశంలో ఉన్న జైళ్లలో ఇటువంటి నియమ నిబంధనలు ఎక్కడా సరిగా అమలుకు నోచుకోవడం లేదు. కారాగారాల్లో ఉంటున్న ఖైదీల హక్కులను కాలరాజేసివిగా ఉన్నాయి. ప్రభుత్వం మనదేశం మొత్తం మీద సుమారు నాలుగు లక్షల మందికిపైగా కొన్నిదశాబ్దాలనుంచి విచారణ ఖైదీలుగానేజైలు జీవితాన్ని అనుభవిస్తున్నారని పలుసర్వేలు చెబుతున్న మాట. ప్రపంచంలో ఉన్నదేశాలతో పోలిస్తే మన భారతదేశంలో ప్రస్తుతం 5,54,034 మంది ఖైదీలు ఉన్నారు. అమెరికాలో 15,80,00, చైనాలో 16,90,000, బ్రెజిల్‌లో 8,35,643 మంది నేరాలు చేసిన ఖైదీలు ఉన్నారు. దీని ప్రకారం మనదేశం 4వస్థానంలో నిలిచింది. అతి తక్కువ ఖైదీలుగా ఉన్న దేశం పోలాండ్ 78,102 మంది ఉన్నారు. కాబట్టి నేరాలు తగ్గే దిశగా మనం దగ్గర కూడా తగిన చర్యలు చేపట్టాలి. అనవసర అరెస్టులు, విచారణ పేరుతో ఖైదీలను జైళ్లలో ఏళ్ల తరబడి బంధించకుండా సత్వరమే న్యాయ విచారణ చేసి నేరం చేసిన వారికి తగిన శిక్షపడేలా చర్యలు చేపట్టాలి. నేరం చేసిన వారు వారికున్న ధనబలం రాజకీయ అండదండలతో తప్పించుకోకుండా చూడాలి. జైళ్లలో ఉంటున్న ఖైదీలతో కొన్ని పనులు చేయిస్తారు. అలా చేసిన వారికి కొంత డబ్బులను చెల్లిస్తారు. ఇతర రాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారులు వంద రూపాయలకుపైగా ఇస్తుంటే మన రాష్ట్రంలో కారాగారాల్లో పనిచేస్తున్న ఖైదీలకు మాత్రం 30నుంచి 50 రూపాయలే ఇస్తున్నారని ఇటీవలే పలు సర్వేలు వెల్లడించాయి. ఇలా వీరు చెల్లించే డబ్బులకు బయట అల్పాహారం చేయడానికే సరిపోతుంది. జైళ్లలోని పరిసరాలను శుభ్రం చేయడం,ఇతర పనులకు 50 నుంచి 70 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంటే ఇవే పనులు చేసే ఖైదీలకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 300 రూపాయలు ఇస్తున్నారు. ఢిల్లీలో 194 రూపాయలు, కర్ణాటకలో 175 రూపాయలు, తమిళనాడు రాష్ట్రంలో 160 రూపాయలు చెల్లిస్తున్నారు. కానీ కేవలం మన రాష్ట్రంలోనే చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఖైదీలకు కూడా ఉంటుంది అనే విషయాన్ని జైళ్లశాఖ అధికారులు మరిచిపోతున్నారు. మనదేశంలో ఖైదీలు తయారు చేసిన వస్తువుల నుంచి పొందే ఆదాయంలో మనదేశం రెండవస్థానంలో ఉంది. కానీ ఇలా అధిక ఆదాయాలు వచ్చేలా పనులు చేస్తున్న ఖైదీలా పరిస్థితి మాత్రం చాలా దుర్భరంగా మారింది. 'కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' కాగ్ వారు పేర్కొన్న నిబంధనల ప్రకారం ఖైదీలు చేసే పనులకి సరైన వేతనాన్ని ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలలోని జైళ్లలో పనులు చేస్తున్న వారికి చెల్లించే విధంగానే తెలంగాణలో కూడా ఖైదీలు చేసే పనులకు అంతేమొత్తంలో డబ్బులివ్వాలని చెప్పినా ఆ నియమాలు మాత్రం మన దగ్గర అమలు కావడంలేదు. కాగ్ సూచించిన నియమాలను అన్ని పూర్తిగా కనుమరుగైపోయాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాగ్‌సూచించిన విషయాలను విస్మరించకుండా దేశంలోని అన్ని జైళ్లశాఖ అధికారులు పాటించేలా సరైన చర్యలు చేపట్టాలి. లేకపోతే కారాగారాల్లో ఉంటున్న ఖైదీలు వారికి విధించినశిక్ష కంటే ముందే మానసిక బాధలతోనే చనిపోయే అవకాశం ఉంది. ●

# ధరల దరువు బతుకు బరువు!



మేకిరి దామోదర్

మనదేశంలో మొన్నటివరకు టమాటాల ధరలు కిలో రూ. 200లకుపైగా నింగినెక్కి కూర్చున్నాయి. ఆ ధరల మంటకు సామాన్య, మధ్యతరగతి వారినోట మాటరాలేదు. వంట గదిలో టమాటా లేకుండా వంటకాలు చేసిన రోజులు చాలా ఉన్నాయి. కానీ నేడు ఆ టమాట ధరలు తగ్గిపోయి కిలో రూ.3 పడిపోయింది. రోడ్లపై టమాట పంటను పారబోసే పరిస్థితులు చూస్తున్నాం.మరోవైపు ఉల్లి తన ఘాటుకు తోడు ధరలు పెరుగుదలతో వినియోగదారులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వీటికి తోడు కొన్ని నిత్యావసరాల ధరలు 50 శాతంపైగా పెరిగిపోయాయి. వీటి ధరల నియంత్రణకై ప్రభుత్వాల వద్ద ఉత్పత్తి, సప్లయి డిమాండ్లను నియంత్రణా ప్రణాళికలు, విధానాలు లేకపోవడంతో రైతులు, వినియోగదారులు నష్టపోతున్నది నిజం కాదా! ప్రజలు కూరగాయలు పప్పులు, బియ్యం, జీలకర్ర, పాలు వంటి నిత్యావసరాల ధరలు చూసి హడలెత్తిపోతున్నారు. ఇలాంటివేళ బుక్కెడు బువ్వ నోట్లోకి వెళ్లడం ఎలా? బతుకు బండి సాగేదెలా అని ప్రజలు దిగులు చెందుతున్నారు. వేసవికాలంలో అకాల వర్షాలు, ఆ తర్వాత వర్షాభావం మరికొన్ని రోజులకు భారీ వర్షాలు ఇలా విభిన్న వాతావరణ పరిస్థితులతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. ప్రోటీన్లు అధికంగా లభించే కందిపప్పును తెలుగు ప్రజలు నిత్యంభోజనంలో వినియోగిస్తుంటారు. కందిపప్పు కిలో ధర ఆరు నెలల్లోనే దాదాపు యాభై శాతం పెరిగిపోయింది. ప్రస్తుతం దీని ధర 170కి చేరింది. మన రాష్ట్రానికి కందిపప్పు మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తుంది. అక్కడ కూడా వర్షాలు లేక దిగుబడి తగ్గిందని తెలుస్తుంది. దీనితో సామాన్య, మధ్యతరగతి వారు కందిపప్పు ప్రత్యామ్నాయంగా పెసరు(ఎర్ర) పప్పు వాడుతున్నారు. అలాగే బియ్యం ధరలు కూడా భారీగా రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. సన్నబియ్యం ఎగుమతులపై నిషేధం విధించకపోతే మరింత పెరిగేవని వ్యాపారులు అంటున్నారు. జీలకర్ర లేకుండానే పోపుచేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. ఐదారు నెలల క్రితం జీలకర్ర ధర కిలోకి రూ.300లోపేఉండేది. నేడు జీలకర్ర ధర రూ.700పైగా పలుకుతుంది. అంతేకాదు రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికమంత్రి తన నెలవారి రిపోర్టులో తెలిపారు. దీంతో సామాన్య, మధ్యతరగతి వర్గాల్లో మరింత ఆందోళన పెరిగింది. ద్రవ్యోల్బణ ఒత్తిడి కొనసాగే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు తాత్కాలికమేనని ప్రభుత్వం అంటున్నప్పటికీ ధరల నియంత్రణ చర్యల్లో చిత్తశుద్ధి లోపించింది.గత కొన్నేళ్లుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప తగ్గింది లేదు. చేరువలో ఎన్నికలున్న దృష్ట్యా ప్రజల్లో ఆందోళనలు తగ్గించేందుకు ధైర్యంకల్పించే మాటలు చెబుతున్నారు. కానీ ఆకాశాన్ని తాకుతున్న నిత్యవసరాల ధరలతో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారు. ధరలు నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలతో అదుపు చేస్తామని ప్రత్యామ్నయ ప్రయత్నాలకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తుంది.మనదేశంలో సుమారు 22శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరిరోజువారి ఆదాయం చాలా తక్కువగా ఉన్నట్లు అధికార గణాంకాలు చెప్తున్నారు. దీన్ని బట్టి 40కోట్ల మంది ప్రజలు నిత్యవసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రజల ఆదాయానికి అనుగుణంగా ధరలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ ద్రవ్యోల్బణాన్నిఅరికట్టాలి. మనదేశంలో గత దశాబ్ద కాలంలో పెరిగినంతగా నిత్యావసరాల ధరలు అంతకుముందు ఎన్నడూ పెరగలేదు. ఉప్పు, పప్పులతో పాటు పెట్రోల్,డీజిల్ ధరలు పెరుగుదల కొనసాగుతూనే ఉంది. పోనీ ప్రభుత్వాలు ప్రజల ఆదాయాన్ని, ఉపాధి,ఉద్యోగ కల్పనలో ఏమైనా పెరిగినాయంటే పెరగడం కాదు కదా ఉన్న ఆదాయం తెగ్గోసుకపోయాయి. నేడు ఒకవైపు ఆదాయం తగ్గడంతోపాటు మరోవైపు ధరల దరువును (భారాన్ని) భరించలేక సామాన్య, మధ్యతరగతి వారు దయనీయంగా జీవనాన్ని గడుపుతున్నారు. ఉద్యోగ వర్గాల వారికి ఐదు శాతం జీతాలు పెంచితే, 20 శాతం ధరలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరు నెలలకోసారి మార్కెట్ ధరలను అనుసరించి డిఎలు ఇవ్వాల్సి ఉంటుంది.కానీ మన పాలకులు అవి కూడా ఇవ్వడం లేదు. కానీ ధనవంతులు, కార్పొరేట్ల సంస్థలకు 25 శాతం మాత్రమే సంపద పన్ను వేస్తున్నారు. అదే అమెరికా,జర్మనీ,జపాన్ లాంటి తదితర దేశాల్లో సంపదపై పన్ను 35శాతం వేస్తున్నారు. పేదలపై పన్నులు, సెస్సుల రూపంలో నిర్దాక్షిణ్యంగా రక్తాన్ని పీల్చే జలగల్లా వసూలుచేస్తూ ప్రభుత్వ ఖజానాను నింపుకుంటున్నారు. మన ప్రభుత్వాలు పేదల కడుపు కాల్చి బడా వ్యాపార కార్పొరేట్ వర్గాలకు రాయితీలిస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నది వాస్తవం కాదా! ఇన్నాళ్లు ధరల పెరుగుదల మీద నిర్లక్ష్యంగా ఉండి ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ధరల పెరుగుదల ప్రభావంతో ప్రజలు గతంలో పాలక పార్టీలను అధికార పీఠం నుంచి దించిన దాఖలాలు ఉన్నాయని తాత్కాలిక చర్యలకు పూనుకుంటున్నారు. ఎన్నికలు వస్తుంటాయి. ప్రభుత్వాలు ఏర్పడుతుంటాయి.కానీ నికరంగా ప్రజలకు మేలు జరిగే విధానపరమైన ప్రణాళికబద్ధమైన ధరల నియంత్రణ నిర్ణయాలను తీసుకోవాలి. మనదేశంలోని కేరళ రాష్ట్రంలో మాదిరిగా అన్ని రాష్ట్రాల్లో చౌక డిపోల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అందించేలా స్థిరమైన విధానాలు చేపట్టాలి.పండించే రైతుకు, వినియోగదారులకు నష్టం జరగకుండా చూడాలి. మధ్యదళారీ వ్యవస్థను నియంత్రించాలి. ప్రజల తలసరిఆదాయం పెంచాలి. ఉద్యోగ, ఉపాధికల్పనతోపాటు అసంఘటిత కార్మికుల ఆదాయం పెంచేస్తూ మెరుగైన జీవనాన్ని అందించే విధానాలు రూపొందించాలి. ●

# బిసి విద్యార్థులపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

డాక్టర్ తిరునహరి శేషు

ఒక జాతి చీకటి నుండి వెలుగువైపునకు పయనించాలంటే ఆజాతి విద్యాపరంగా ముందడుగు వేయాలి. మనిషిని మహోన్నతుడుగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే. అంతేకాదు అన్ని అనర్థాలకు మూలం అవిద్యే అనిమహాత్మా జ్యోతిబాపూలే చెప్పింది అక్షరసత్యం. దశాబ్దాలుగా భారతదేశంలో వెనుకబడిన తరగతులు ముఖ్యంగా బలహీనవర్గాలు సంచార జాతులు కులవృత్తులను సంప్రదాయక వృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారు. ఏ నివేదిక ఏ సర్వే చేసినా వీరి వెనుకబాటుతనానికి ప్రధాన కారణం విద్యలో వెనుకబడి ఉండటమే అని చెప్తున్నాయి. 77 సంవత్సరాల స్వతంత్ర దేశంలో సామాజికంగా ఆర్థికంగా బలహీనవర్గాలు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వాల సహకారం లేకపోవడం వలన మరింత వెనుకపడుతున్నాయి. సాధారణ అభివృద్ధిలో భాగంగానే బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలి. కానీ బలహీనవర్గాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు నిధులు, పథకాలు అవసరం లేదని ప్రభుత్వాలు భావించడం వలన బలహీనవర్గాల స్థితిగతులలో ఏ మార్పురాలేదు. మెజార్టీ ప్రజల జీవన ప్రమాణాలు మారకుండా దేశ గమనాన్ని మార్చలేమనే సత్యాన్ని పాలకులు గ్రహించి ఉంటే బలహీనవర్గాల నేటి స్థితి మరొక విధంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో విద్యావిధానాలు రూపొందించినా విద్యాహక్కు చట్టాలు వచ్చినా లక్షిత వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీలకు నాణ్యమైన విద్య అందకపోగా విద్య ఖరీదైన విక్రయ వస్తువుగా మారిపోయిందనేది వాస్తవం. ఈ పరిణామాల క్రమంలోనే ఉత్పత్తి సేవా కులాలైన బలహీనవర్గాల విద్యార్థులు ఇంజినీరింగ్ మెడిసిన్ ఫార్మసీ కంప్యూటర్ బిజినెస్ సైన్స్ లాంటి కోర్సులను అభ్యసించలేక సంప్రదాయక కోర్సులు చదవడం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందటంలో వెనుకబడిపోతున్నారు. అత్యంత ఖరీదైన ఇంజినీరింగ్ మెడిసిన్ కంప్యూటర్ సైన్స్ లాంటి విద్యను ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు కూడా అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులతోపాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలలోని పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ప్రభుత్వ ఫీజులు చెల్లించేది కానీ తెలంగాణరాష్ట్రంఏర్పాటు అయిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం స్థానంలో ఫాస్ట్ (ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్టూడెంట్స్ ఆఫ్ తెలంగాణ) అనేపథకాన్ని



తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది.కానీ ఆ ప్రయత్నాన్ని విరమించుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం మొగ్గుచూపింది. కానీ పథకం అమలులో నిబంధనలు ఆంక్షలు పరిమితులను తీసుకొచ్చింది ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లిస్తూ బిసి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజులపై మాత్రం ఆంక్షలు పెట్టింది. ఈ ఆంక్షలు ఫలితంగా బిసి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఫీజులు పొందలేకపోతున్నారు. ఎంసెట్‌లో 10వేల కంటే తక్కువ ర్యాంకు వచ్చిన బిసివిద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిగా ఫీజులు చెల్లిస్తుంది. కానీ 10వేల కంటే ఎక్కువ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మాత్రం కేవలం 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు కేవలం 27వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించటం వలన బిసి విద్యార్థులకు ఫీజు చెల్లింపు ఆర్థిక భారంగా మారటమే కాదు. ఫీజు చెల్లించలేక మధ్యలోనే చదువులను మానేస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజులపై పరిమితిపెడుతున్న ప్రభుత్వం మరొకవైపు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇతర ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడం వలన ఫీజు చెల్లింపు బిసి విద్యార్థులకు తీవ్ర ఆర్థికభారంగా మారి చదువులు కొనసాగించలేకపోవడం ఒక సమస్య అయితే ఫీజులు చెల్లించలేని బిసి విద్యార్థులు సంప్రదాయ కోర్సులవైపుకి మళ్లటంతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందలేకపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలో వసూలు చేస్తున్న గరిష్ట ఫీజు 1,60,000గా ఉంటే కనిష్ట ఫీజు40వేల రూపాయలుగా ఉంది.కానీ ప్రభుత్వం మాత్రం బిసి విద్యార్థులకు 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని 66ఇంజినీరింగ్ కళాశాలలో 45వేల నుండి 75వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తుంటే 38 కళా శాలలు 75 వేలకుపైగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే 40 కళాశాలలు లక్షకుపైగానే ఫీజులు వసూలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే ఫీజులపై ఆంక్షలు పెట్టడం వలన ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్‌లో 30వేలకుపైగా బిసి విద్యార్థులు అడ్మిషన్ పొందుతుంటే వారిలో 25వేలకుపైగా బిసి విద్యార్థులు పూర్తి ఫీజులు పొందలేకపోతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో పది నుండి 25 ఎకరాలకుపైగా ఉన్న భూమి, రైతులు లక్షా 30వేల మంది ఉన్నారు.వారందరూ ఎలాంటి ఆంక్షలు లేకుండా పంటలు పండించినా పండించకపోయినా ప్రభుత్వం నుంచి రైతుబంధు పొందుతున్నారు. అలాగే ప్రభుత్వం ఉద్యోగాలు చేస్తున్న దళితులు కూడా 10 లక్షల రూపాయల దళిత బంధు ద్వారా ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం పొందుతున్నారు. కానీ బిసి విద్యార్థుల చదువులకు ఇచ్చే ఫీజులపై మాత్రం ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం అంటే బిసి విద్యార్థులపట్ల వివక్ష చూపుతున్నట్లుగానే భావించాలి. ●

# నవీన భారతావని రూపశిల్పి నరేంద్ర మోడీ

## 73వ యేట అడుగిడిన ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ 73వ వసంతం లోకి అడుగుపెట్టారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముసుంచి కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు అందరూ ఈసందర్భంగా ప్రధానిమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతాపార్టీ సేవా పఖ్వారా కార్యక్రమాన్ని అక్టోబరు రెండవ తేదీవరకూ అమలుచేస్తోంది. సమాజంలోని విభిన్న వర్గాలను కలుసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమం జరుగుతుంది. అంతేకాకుండా పుట్టినరోజు సందర్భంగా ప్రధానిమోడీ చేతులమీదుగానే విశ్వకర్మయోజన పథకాన్ని 13 వేల కోట్లతోప్రారంభించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ ప్రధానిమోడీ భారత్‌కు కొత్తరూపు గుర్తింపు తెచ్చారని, ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు. నవీన భారతావని రూపశిల్పి ప్రధానిమోడీ అని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. దేశప్రాచీన సంస్కృతిని అనుసరించి ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు వేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. పార్టీపరంగా కానీ, ప్రభుత్వపరంగా అయినా కూడా మోడీని స్ఫూర్తిగా తీసుకునే ముందుకు వెళతామని ఆయనన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా కూడా ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత సంస్కృతిని ప్రపంచవేదికపై ఇనుమడింపచేసారన్నారు. అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ భావితరాలకు స్ఫూర్తినిస్తారన్నారు. బిజెపి అంత్యోదయ లక్ష్యం ఇపుడు ప్రతి గ్రామానికిచేరుకుందని,సమాజంలోని ప్రతి వర్గానికి చేరిందని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ నవీనభారత శిల్పి అని అన్నారు. అంకిత భావం, భవిష్యత్తుపై దూరదృష్టి కలిగిన వ్యక్తిపల్లనే అభివృద్ధిచెందిన భారత్‌గా మారుతున్నదన్నారు. వన్ ఇండియా బెస్ట్‌ఇండియా అంటే ప్రధానిమోడీ అని తెలిపారు. భారత అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి మరింత ఆరోగ్యప్రదాతగా ఆయన జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

విశ్వకర్మ జయంతి కూడా ఆదివారం రోజురావడంతో ప్రధాన మోడీ జన్మదినం కూడా ఆది వారమే వచ్చింది. చేతివృత్తుల కళాకారులకోసం రూపొందించిన ఈస్కీం తొలిదశలోనే 13వేల కోట్లతో ప్రారంభించారు.అలాగే ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ప్రపంచంలోనే అతిపెద్ద ఐఐసిసిని ప్రారంభించారు. ఈ సెంటర్‌కు యశోభూమి అని పేరుపెట్టారు. అలాగే ఢిల్లీ ఎయిర్ పోర్టుమెట్రో ఎక్స్‌ప్రెస్‌లైన్‌ను ద్వారకా సెక్టార్‌నుంచి కొత్తగా నిర్మించిన ద్వారకా సెక్టార్ 25 స్టేషన్ కారిడార్‌ను ఆయన ప్రారంభించారు.



## ఇటలీ టోరినోలో కూలిన యుద్ధవిమానం

**రోమ్, సెప్టెంబరు 17:** ఇటలీలో అనూహ్య ప్రమాదం జరిగింది. టోరినోలో మిలిటరీ శిక్షణ విన్యాసాల్లో పాల్గొన్న ఒక యుద్ధవిమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలింది. ఈక్రమంలోనే రోడ్డుపై దూసుకెళ్లిన ఆ జెట్ అక్కడున్న ఓకారుని ఢీకొనడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న ఐదేళ్ల బాలిక మృతిచెందింది. ప్రమాదానికి క్షణాలముందు యుద్ధవిమానంలోని పైలెట్ పారాచూట్ సాయంతో బయటకు వచ్చారు. ఈ ఘటనకుసంబంధించిన వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌అవుతోంది. గాల్లో ఓ పక్షుల గుంపు యుద్ధవిమానాన్ని ఢీకొట్టి దాని ఇంజిన్‌లోనికి ప్రవేశించడం, ఇంజిన్ వైఫల్యానికి దారితీసి ఉండవచ్చని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనలో కారులో ఉన్నబాలిక మృతిచెందగా ఆమె తొమ్మిదేళ్ల సోదరుడికి తీవ్ర గాయాలయ్యాయి. వారి తల్లి తండ్రులు పైలెట్‌ప్రాణాపాయంనుంచి బయటపడ్డారు. ఇదొక భయంకర విషాద ఘటనగా ఇటలీఉపప్రధానమంత్రి మాటియోసాల్విని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతురాలికుటుంబానికి రక్షణమంత్రి గైడోక్రో సెట్టో సంతాపం ప్రకటించారు.




## లంచం తీసుకుంటూ పట్టుబడిన బ్రిడ్జిరూఫ్ కంపెనీ అధికారి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఏడుగురు వ్యక్తులను అవినీతికి పాల్పడ్డారన్న అభియోగాలపై అరెస్టులుచేసింది. ప్రభుత్వరంగ సంస్థ బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ఇండియా సంసన తకార్యనిర్వాహక కార్యదర్శి కూడా వీరిలో ఉన్నారు. 20 లక్షలరూపాయల అవినీతికేసులో ఈ అరెస్టులుచేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు టెండరు కేటాయింపునకు సంబంధించి గుజరాత్ కేంద్రంగా ఉన్న సంస్థకు అప్పగించేందుకు 20 లక్షలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. కార్యనిర్వాహక కార్యదర్శి అశీష్ రజ్దాన్, ఒకప్రైవేటు కంపెనీ యజమాని హేతల్‌కుమార్; రవిచంద్ర రాజ్యగురులను కూడా అరెస్టులు చేసింది. అంతేకాకుండా వీరి ఇళ్లు ఆఫీసులపై కోల్‌కత్తా, ఢిల్లీ, నోయిడా, ముంబయి, నాగ్‌పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లలో ఏకకాలంలో సోదాలునిర్వహించి 19.96 లక్షల అవినీతి సొమ్మును స్వాధీనంచేసుకుంది. అలాగే రో 26.60 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకుంది. ఈ సొమ్ము బ్రిడ్జిరూఫ్ కంపెనీ సీఎండి కోసం ఆయన కార్యదర్శి తీసుకున్నట్లు తేలింది. లంచం తీసుకుంటున్న సమయంలోనే కార్యదర్శితోపాటు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను కూడా స్పాట్‌లోనే పట్టుకున్నారు.

## నేను ఎన్నికైతే.. హెచ్1బివీసా వ్యవస్థ రద్దుచేస్తా: వివేక్ రామస్వామి

**న్యూయార్క్, సెప్టెంబరు 17:** అమెరికాలో పనిచేసే ఐటి ఉద్యోగులకు ఆదేశం ఇచ్చే ప్రత్యేకవీసాలు హెచ్‌వన్‌బీ వీసాలు. ఇప్పటివరకూ ప్రతి ఏటా ఇస్తున్న హెచ్‌వన్‌బి వీసాలు సరిపోవడంలేదని వాటిసంఖ్యను పెంచాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉన్నా వీలు కావడంలేదు. ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్‌రామస్వామి సంచలన వ్యాఖ్యలుచేసారు. తాను అధికారంలోకి వస్తే హెచ్‌వన్‌బి వీసాలకు స్వస్తిచెపుతానని ప్రకటించారు. దీనితో హెచ్‌వన్‌బీ వీసాలపై ఆధారపడే భారతీయుల్లో కొత్త ఆందోళన మొదలయింది. రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్నవారిలో భారత సంతతికి చెందిన ఇద్దరు వ్యక్తులున్నారు. ఒకరు వివేక్ రామస్వామి కాగా మరొకరు నిక్కీ హేలీ. అయితే వివేక్‌రామస్వామి తన డిబేట్ల, ఇంటర్వ్యూలలో సంచలన కామెంట్లు అధికారంలోకి వచ్చాక చేసే పనులగురించి సంచలనాలు ప్రకటిస్తున్నారు.




ఇప్పటికే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పలుపర్యాయాలు పొగిడిన వివేక్‌రామస్వామి తాను అధ్యక్షుడయితే 2020లో అమెరికాక్యాపిటల్‌హిల్ భవనంపై దాడులకు పాల్పడిన ట్రంప్ మద్దతుదారులందరికీ క్షమాభిక్ష పెడతానని ప్రకటించారు. దీనితోపాటు తాజాగా 16 లక్షలమందికిపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తానని, ఎఫ్‌బిఐ సహా వివిధ సంస్థలను రద్దుచేస్తానని ప్రకటించారు. ఇపుడు తాజాగా హెచ్1బి వీసాలను రద్దుచేస్తానని ప్రకటించి సంచలనం సృష్టించారు. భారతీయులకే హెచ్‌వన్‌బీ వీసాలు అత్యధిక ఉపయోగంగా ఉన్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే వీసా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తానన్నారు. హెచ్‌వన్‌బీ వీసాల వ్యవస్థను రద్దుచేయాలనిచ ఊస్తున్నట్లు తెలిపారు. హెచ్‌వన్‌బీ వీసామీద అమెరికాకువెళ్లిన వివేక్‌రామస్వామి ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఆశ్చర్యం కలిగించింది. వివేక్ 29 సార్లు హెచ్‌వన్‌బీ బీసాను ఉపయోగించారు. ఇక వీసా లాటరీ వ్యవస్థస్థానంలో మెకరిటోక్రాటిక్ ప్రవేశంగా మారుస్తానన్నారు. ఈ హెచ్‌వన్‌బీ వ్యవస్థ మంచిది కాదన్నారు. హెచ్‌వన్‌బీవీసాలవల్ల కేవలం ఆ ఉద్యోగిని స్పాన్సర్‌చేసిన కంపెనీకి మాత్రమే మేలు జరుగుతుందన్నారు. అలాగే అమెరికా సరిహద్దుల పరిరక్షణకు సైనికబలగాలు ఉపయోగిస్తామన్నారు. అమెరికాలో పుట్టినా పత్రాలులేని వలస దారుల పిల్లలను కూడా దేశం నుంచి బహిష్కరిస్తానని వివేక్ తెలిపారు.



## బార్సిలోన్‌లో కుప్పకూలిన ప్రయాణీకుల విమానం: 14 మంది మృతి

**బ్రాసిలియా, సెప్టెంబరు 17:** ప్రయాణీకులతో వెళుతున్న విమానం కూలిపోయి 14 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన బ్రెజిల్‌లో శనివారం చోటుచేసుకుంది. అమెజాన్ అడవులకు సమీపంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బార్సిలోన్‌లో ఈ దుర్ఘటన జరిగింది.ప్రమాదంలో 12 మందిప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది మృతిచెందినట్లు బార్సిలోన్ గవర్నర్ విల్సన్ లిమా ట్వీట్‌చేసారు. వబిమానప్రమాదంనుంచి ఎవ్వరూ ప్రాణాలతో బయటపడలేదని తేలింది. మరోవైపు దుర్ఘటనపై తక్షణమే స్పందించడానికి అధికారులు తిరస్కరించారు. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయిర్ తయారీ రెండు ఇంజన్ల టర్బోప్రాప్ 110 విమానం అమెజానోస్ రాష్ట్ర రాజధాని మనౌస్‌నుంచి ఉత్తర అమెజాన్‌ప్రావిన్సు బార్సిలోన్‌కు 18 మందితో బయలుదేరింది. రెండునగరాల మధ్య ప్రయాణానికి గంటన్నరపడుతుందని వెల్లడించింది. ఈ విమానం అమెజాన్ ఉపనది రియో నెగ్రో సమీపానికి చేరుకున్న సమయంలోప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఈ ప్రదేశానికి సమీపంలో పలు జాతీయ పార్కులు ఇతర రక్షణ ప్రాంతాలు ఉన్నాయని తెలిపింది. మనౌస్ ఏరోటాక్సీ విమానం ప్రమాదంలో మృతులంతా స్పోర్ట్స్ ఫిషింగ్‌కోసం ఈప్రాంతానికి వెళుతున్న బ్రెజిలియన్లు అని రాష్ట్ర భద్రతా కార్యదర్శి వినిసియస్ ఆల్మేడా పేర్కొన్నారు. బాధితుల్లో అమెరికా పౌరులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సాంకేతికలోపం వల్లే ప్రమాదం జరిగినట్లు భావన.

## కొత్తపార్లమెంటు భవనం వద్ద జాతీయపతాకం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా ఆదివారం ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌కర్ కొత్త పార్లమెంటుభవనం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఉపరాష్ట్రపతితోపాటు లోక్‌సభ స్పీకర్‌ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఈనెల 15వ తేదీ మాత్రమే తనకు ఈ ఆహ్వానం అందిందని, ముందుగా ఏర్పాటయిన కార్యక్రమాల దృష్ట్యా హాజరుకా లేకపోతున్నట్లు రాజ్యసభ ఛైర్మన్‌కులేఖ రాసారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ మాట్లాడుతూ ఈ సందర్భాన్ని ఒక కొత్త ప్రారంభం అని పేర్కొన్నారు. ఒక ప్రస్తుత వైభవం నుంచి భారత్ అమృత్‌కాల్ లోకి ప్రవేశిస్తున్నామని, 25ఏళ్లపార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయాణం 2047లో స్వాతంత్ర్యం సిద్ధించిన వందసం వత్సరాల చరిత్రకు చేరువవుతున్నదని అన్నారు. గజద్వార్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనితో కొత్త పార్లమెంటుభవనంకార్యకలాపాలుప్రారంభించినట్లయింది.



అభివృద్ధిలో ఇదొక మైలురాయిు వంటిదని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్రమంత్రులు, పార్లమెంటుసభ్యులు రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీ జనరల్స్ ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్టోబరు 4నుంచి యుకె వీసాల ఫీజులు పెంపు




**లండన్, సెప్టెంబరు 17:** విదేశీయులకు తమ దేశ వీసా ఫీజులనుబ్రిటన్‌ప్రభుత్వం పెంచింది. వచ్చేనెల నాల్గవ తేదీనుంచి అమలుకు వస్తుందని బ్రిటన్ ప్రకటించింది. ఆరునెలలు, అంతకంటే తక్కువ వ్యవధికల పర్యాటక వీసాలపై ఇకనుంచి 15 జిబిపి అంటే బ్రిటిష్ పౌండ్‌స్టెర్లింగ్‌లు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. విద్యార్థి వీసాలఫీజు అదనంగా 127 పౌండ్లు పెంచుతున్నట్లు వివరించింది.అయితే ఈ పెంపునకు పార్లమెంటు ఆమోదం లభించాల్సి ఉంది. అయితే ఈప్రక్రియ లాంఛనమే. భారత్‌సహా ప్రపంచదేశాల పౌరులకు ఇకపై బ్రిటన్‌కు వెళ్లడం భారం అవుతుందనే చెప్పాలి. ఈపెంపు తర్వాత ఆరునెలల పర్యాటక వీసా ఫీజు 115 జిబిపిలు, విద్యార్థి వీసా ఫీజు 490 జిబిపిలకు చేరుతుంది. విదేశీయుల వీసా ఫీజులతోపాటు జాతీయ ఆరోగ్యసేవకు వారు చెల్లించే సర్‌ఛార్జిని పెంచుతున్నట్లు బ్రిటన్‌ప్రధాని రిషి సునక్ జులైలోనే ప్రకటించారు. దేశంలోప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు వేతనాల పెంపుకారణంగా పడేభారాన్ని దీనిద్వారా భర్తీచేయాలనినిర్ణయించినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, పోలీసులు జూనియర్ డాక్టర్లు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు ఐదుశాతంనుంచి ఏడుశాతం వరకూ వేతనాలను పెంచాలని స్వతంత్ర రివ్యూకమిటీ సిఫారసులకు తలొగ్గిన సునక్ ఆభారాన్ని విదేశీయులపై వేయాలనినిర్ణయించడంపట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలనుంచి పన్నులరూపంలోవచ్చే సొమ్మును వేతనాలకు ఖర్చుచేయడం తనకు ఇష్టంలేదని అందుకే వీసా ఫీజులను ఇమిగ్రేషన్ హెల్త్ సర్‌ఛార్జిని పెంచాలని నిర్ణయించినట్లు సునక్ తెలిపారు ఈ పెంపుతో బ్రిటన్ ఖజానాకు వందకోట్ల జిబిపిల ఆదాయం సమకూరుతుందన్న అంచనాలున్నాయి.



## ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ యశోభూమి

### మోడీ చేతులమీదుగా ప్రారంభోత్సవం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ కేంద్రాన్ని న్యూఢిల్లీలో ప్రధానిమోడీ ప్రారంభించారు. సుమారు 5,400కోట్ల భారీ బడ్జెట్‌తోనిర్మించిన తొలిదశ ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధాని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రానికి యశోభూమి అని నామకరణంచేసారు. అంతకుముందు యశోభూమివరకూ చేరుకునేందుకు వీలుగా ఢిల్లీ ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ఎక్స్‌టెన్షన్‌ను ప్రధాని ప్రారంభించారు. అదే మెట్రోలో ద్వారక స్టేషన్‌కు చేరుకున్నారు. మెట్రోలోనే అందరితో ప్రయాణించి ముచ్చటించారు. 73వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ప్రధాన ఆడిటోరియం సహా 15 కన్వెన్షన్‌రూమ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఒకగ్రాండ్ బాల్‌రూమ్, 13 సమావేశ మందిరాలుకూడా ఉన్నాయి. దీనికంటే ముందురోజు యశోభూమిని ప్రధానిమెచ్చుకున్నారు. వ్యవర్థజలాల శుద్ధికి సంబంధించి గొప్ప ఆధునిక విధానం ఉందని వర్షపునీరుపొదుపుకోసం చర్యలు తీసుకున్న ఈక ఆంప్లెక్స్‌కు గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ సర్టిఫికేషన్ వచ్చిందని అన్నారు. అంతకుముందు విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తి పనివారి ఆరాధ్యదైవనం విశ్వకర్మ మహర్షికి ప్రధాని నివాళి అర్పించారు. పాదరక్షల కార్మికులతోముచ్చటించారు.

## చేతివృత్తులను ప్రోత్సహించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### విశ్వకర్మ పథకం ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** సాంప్రదాయ వృత్తులనుప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పిఎం విశ్వకర్మ పథకం ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం లాంఛనంగా ప్రనారంభించారు. కొత్తగాప్రారంభించిన కన్వెన్షన్ సెంటర్ యశోభూమిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈపథకానికి రూ.13వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. పిఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం కోసం 13 వేల కోట్లను ఖర్చుచేస్తామని, తద్వారా లక్షలమంది చేతివృత్తుల కళాకారులకు లబ్ధిచేకూరనుందని అన్నారు. జి20 అతిథులకు విశ్వకర్మ కళాకారులు తయారుచేసిన ఆకృతులను అందచేసామని, స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఐఐసిసి కీలక పాత్రపోషిస్తుందని మోడీ పేర్కొన్నారు. సమావేశాల పర్యాటక రంగం విలువ రూ.25 లక్షలకోట్లుగా ఉందని భారత్‌కు ఎన్నో అవకాశాలున్నాయని,అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, బహుళ ప్రదర్శనలు ఇలాంటి కన్వెన్షన్ సెంటర్లలోనే జరుగుతున్నాయని దేశ రాజధాని కేంద్రంగా ఏర్పాటయిన ఈ కేంద్రం వల్ల పర్యాటకరంగం మరింత వృద్ధిలోకి వస్తుందన్నారు. అలాగే మెట్రోరైళ్లు ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ లైన్‌నుంచి గంటకు 90 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో యశోభూమికి చేరతాయని, న్యూఢిల్లీ నుంచి యశోభూమి నిర్మించిన ద్వారక సెక్టార్25 స్టేషన్‌కు కేవలం 21 నిమిషాల్లోనే చేరతాయని మోడీ అన్నారు.యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌తో జరిగే సదస్సులు సమావేశాలవల్ల లక్షలాది యువతకు ఉపాధి లభిస్తుందని ప్రధానిపేర్కొన్నారు. కళాకారులు చేతివృత్తులవారు జీఎస్టీ నమోదిత




దుకాణాలనుంచే టూల్ కిట్లను కొనుగోలు చేయాలన్నారు. వినాయక చవితి దీపావళి ధంతేరస్ వంటి పండుగలవేళ స్థానిక ఉత్పత్తులనే కొనాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. ముందు స్థానికతకే ప్రాధాన్యతనివ్వాలని, ఆతర్వా తనే గ్లోబల్‌స్థాయికి వెళ్లాలని మోడీ పిలుపు నిచ్చారు. విశ్వకరమ్మ పథకం ద్వారా ఒబిసి సామాజిక వర్గానికి సంబంధించిన 18 వర్గాలప్రజలకు లబ్ధిచేకూరుతుంది. ఐదేళ్లకాలంలో 13వేల కోట్లు అందుతాయని, వడ్డీరాయితీ తోరుణాలు మంజూరుచేస్తున్న ఈపథకం ద్వారా 30 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తొలిసంవత్సరం లక్ష వరకూ రుణ సదుపాయం ఉంటుంది. 18 నెలల్లో చెల్లించేవిధంగా ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రెండు లక్షలరూపాయలు 30 నెలల పాటు చెల్లించేవిధంగా ఐదు శాతం వడ్డీతో అమలు చేస్తారు. విశ్వకర్మ యోజన అమలుతో వృత్తినైపుణ్యం మెరుగుపరుచుకోవడం, టూల్‌కిట్ ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకంతోపాటు మార్కెటింగ్ మద్దతు కూడా లభిస్తుందని అన్నారు. మొత్తం 18 కులవృత్తుల కార్మికులకు ఈపథకం ప్రయోజనాలు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈసందర్భంగా కొందరు చేతివృత్తుల కళాకారులతో మోడీ ముచ్చటించారు.పాదరక్షల తయారీ కార్మికులు, పూలదండల తయారీ, కమ్మరి, కుమ్మరి స్వర్ణకారులతోకూడా ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ సంభాషించి వృత్తిలోని మెళుకువలను అడిగి తెలుసుకున్నారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు విజయంతంగా సాగాలి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతాయని ఆశిస్తున్నానని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు , రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు సంబంధించిన ఎజెండా అంశాలకు చరి ్చంచేందుకు ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నూతన భవనం గజ్‌ద్వార్‌పై జాతీయ జెండానే ఎగురవేసే ప్రత్యేక కార్యక్రమం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ లోకసభస్పీకర్ ఓంబిర్లా సమక్షంలో జరిగిందని, ఇదీ ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు.

సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవడంతో అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి దయాకా శాంతికి ఉచితంగా 16 కోట్ల ఇంజక్షన్ ఇచ్చేందుకు ఢిల్లీ ఎయిమ్స్ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చిన్నారికి లక్ష రూపా యలు ఆర్థిక సహాయం, తల్లికి ఉద్యోగం, ఇతరత్రా సాయం అందజేస్తున్నారన్నారు. స్కిల్ స్కాం సూత్రధారి , పాత్రధారి చంద్రబాబేనని , ప్రజాధనం దోచేసిన వాళ్లను జైళ్లోకాక మరెక్కడ పెట్టాలని ఆయన ప్రశ్నించారు.


371 కోట్ల ప్రజా ధనం ఎక్కడికి పోయిందని సీఎం జగన్ ప్రశ్నించారని ఆయన తెలిపారు. లేని కంపెనీ ఉన్నట్లు ఫేక్ అగ్రిమెంట్లతో దోపిడికి పాల్పడ్డారని సీఎం జగన్ మండిపడ్డారన్నారు.

అడ్డంగా దొరికిపోయినా అడ్డంగా వాదిస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రశ్నిస్తా అన్నవడు ములాఖత్‌లో మిలాఖత్ పొత్తు పెట్టుకున్నారని సీఎం జగన్ అన్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇదీ ఇలా ఉండగా , రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి వినాయకుడి చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

## స్కిల్‌డెవలప్‌మెంట్‌పై నిరాధార ఆరోపణలు

### సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** స్కిల్‌డెవలప్‌మెంట్‌కేసు నిరాధారమైనదని సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్ వెల్లడించారు. ఈప్రాజెక్టు నూరుశాతం విజయవంతం అయిందని దీనితో ఎంతమాత్రం అవినీతి జరగలేదని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు కావడం అనంతర పరిణామాల తర్వాత ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. 2021లోనే ప్రాజెక్టుకు సంబంధించిన శిక్షణ కేంద్రాలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు ఐటి అభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కోసం ముందుకొచ్చిందని, 40ప్రాంతాల్లో 200 ల్యాబ్‌లను ఏర్పాటుచేసామన్నారు. 2021 నాటికి 2.32 లక్షలమంది నైపుణ్యతను సాధించారని, వారికి సర్టిఫికేషన్ ఇవ్వడంతో ఉద్యోగాలుచేస్తున్నారన్నారు. 2021 తర్వాత అనూహ్యపరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో మెచ్చుకున్న ఎపిఎస్‌ఎస్‌డిసి ఈ ప్రాజెక్టు బోగస్ అని ఆరోపించింది. ఒక్క కేంద్రాన్ని సందర్శించలేదని ఎక్కడా తనిఖీ చేయకుండా అక్రమాలు జరిగాయంటున్నారు.



ఇలా ఎందుకు జరిగిందన్నది పెద్ద మిస్టరీ, ప్రాజెక్టులోఏమాత్రం అవినీతి మనీలాండరింగ్ జరగలేదన్నారు. సీమెన్స్ కంపెనీతో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌కి మధ్య ఒప్పందంఉందని, అన్నీ అధ్యయనం చేసిన తర్వాతనే ఈప్రాజెక్టు ప్రారంభించామన్నారు. అది విజయవంతం అయిందని, ఒక సాఫ్ట్‌వేర్‌పై యువతకి అవగాహన కల్పించినపుడు దానికి డిమాండ్ పెరుగుతుందని, మార్కెటింగ్‌లో భాగంగానే 90:10 నిష్పత్తికింద ఒప్పందంజరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా ఐటి కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయని, సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్ ఇప్పటివరకూ ఒక్క ఆధారం కూడా చూపించలేదన్నారు. ఇదే తరహా ప్రాజెక్టును చాలా రాష్ట్రాల్లో అమలు చేసామని, ఈ వ్యవహారం న్యాయ స్థానాల పరిధిలో ఉన్నందున అన్ని విషయాలు అక్కడే చెపుతామని సుమన్ బోస్ అన్నారు.

## ఒడిశా సిఎం సోదరి గీతామెహతా కన్నుమూత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రముఖ రచయిత్రి ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నా యక్ పెద్దక్క గీతా మెహతా వయసు మళ్లిన ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని తన నివాసంలో ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 80 సంవత్సరాలు. ఆమెకు కుమారుడు ఉన్నాడు. గీతామెహతా భర్త అమెకంటే ముందే కాలంచేసారు. గొప్పరచయిత్రిగా డాక్యుమెంటరీ ఫిలింమేకర్‌గా జర్నలిస్ట్‌గా గీతా సుపరిచితం. 1943లో బిజూపట్నాయక్ దంపతులకు ఆమె ఢిల్లీలో జన్మిం చారు. భారత్‌లోనూ అనంతరం ఉన్నత విద్యను యుకెలోని కేంబ్రిడ్జి యూని వర్సిటీలోనూ పూర్తిచేసారు. కర్మకోలా, స్నేక్ అండ్ లాడార్స్, ఏ రివర్‌సూత్ర, రాజ్‌ది ఎటర్నల్ గణేశ తదితరప్రముఖ రచనలు ఆమెకు మంచిపేరు తెచ్చిపెట్టాయి. నవీన్ పట్నాయక్‌తో ఆమకు ఆత్మీయ అనుబంధమే ఉంది. ముఖ్య మంత్రిగా నవీన్ పట్నాయక్ ఉన్నందుకు ఒడిశా ప్రజలు అదృష్టవంతులని ఆమె లోగడ భువనేశ్వర్ పర్యటనలో వ్యాఖ్యానించారు. గీతామెహతా మృతి పట్ల ప్రధానిమోడీ సంతాపం వ్యక్తం చేసారు. ప్రముఖరచయిత్రి గీతా మెహతాజీ మరణించడం ఎంతోబాధ కలిగించిందని, ఆమె బహుముఖ వ్యక్తిత్వం, ఆమె మేధస్సు రచన చిత్రనిర్మాణం పట్ల ఆమెకు ఉన్న అందరికీ పరి చయం ప్రకృతి నీటిసంరక్షణ అంటే కూడా ఆమెకు ఇష్టం అని ఈదుఃఖ సమయంలో నా ఆలోచనలు అన్నీ నవీన్‌జీ కుటుంబం చుట్టూనే ఉన్నాయని ఓంశాంతి అని ప్రధాని ట్వీట్‌చేసారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-55, మరొకరి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,162కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,583మంది కోలుకోగా 549 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,71,276కి చేరగా, 80,22,447మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,263కి చేరింది. అందులో 68,35,197 మంది కోలుకున్నారు. 72,042మంది మరణించారు.




ఖైరతాబాద్ గణేశ ప్రతిష్ఠాపన, పూజాదికాలను పురస్కరించుకుని విధించిన ట్రాఫిక్ ఆంక్షలు

## ఖైరతాబాద్ గణేశ ప్రతిష్ఠాపన..
# నేటి నుంచి 10 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** నగరంలో పురాతనమైనది, పెద్దదిగా పిలువ బడుతున్న ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ ప్రతిష్టపన, పూజాధికాలు సోమవారం ఉదయం లాంఛనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఈ విగ్రహం నిమజ్జనం అయ్యే వరకు అంటే ఈ నెల 28వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి పూజాధికాలు పూర్తయ్యే వరకు పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు.

**ఆంక్షల వివరాలు ఇలా..**

1. ఖైరతాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను నిరాంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు.
2. టెలిఫోన్ భవన్ నుంచి రాజ్‌ధూత్ మార్గం గుండా ఖైరతాబాద్ గణేష్ విగ్రహం వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
3. మింట్ కాంపౌండ్ నుంచి ఐ మార్క్స్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
4. నెక్లెస్ రోటరి నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
5. ఖైరతాబాద్ పోస్టాఫీస్ నుంచి ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ఓల్డ్ సైఫాబాద్ పోలీసు స్టేషన్ వైపు మళ్లిస్తారు.

కాగా ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం పూజాధికాలు జరిగే వీలుం డడంతో భక్తుల సందడి నేపథ్యంలో ఖైరతాబాద్ జం క్షన్, షాదాన్ కాలేజీ, నిరంకారి చౌరస్తా, ఓల్డ్ సైఫాబాద్ పిఎస్, మింట్ కాంపౌండ్, నెక్లెస్ రోటరీ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు వుండే వీలుందని పోలీసులు హెచ్చరి ంచారు.

మరోవైపు ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద పూజాధికాల కోసం వచ్చే సందర్శకుల వాహనాల కోసం ఐ మాక్స్ థియేటర్, ఎన్టీఆర్ గార్డెన్ ప్రాంతాలలో పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సొంత వాహనాలలో ఖైరతాబాద్ బడా గణేష్‌ను సందర్శించేందుకు వచ్చేవారు నెక్లెస్ రోటరీ మార్గం నుంచి రావాలని పోలీసులు కోరారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు చెబుతున్నారు.

## ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం
### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**మెదక్ రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఆదివారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో పశు సంవర్ధక, మత్స్య, డెయిరీ అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పతాకా విష్కరణచేశారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, జడ్పి చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్‌లు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం అమలుచేస్తున్న అభిశృద్ధి సంక్షేమ పథకాలను, జిల్లా పురోగతి సందేశం చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో 2001లో ప్రారంభించి సుమారు 14 సంవత్సరాఆల పాటు తెలంగాణ ఉద్యమాన్ని గాంధేయ మార్గంలో నడిపిస్తూ ప్రజలందరిని ఒకే తాటిపైకి తీసుకొచ్చిన ఫలితంగా జూన్ 22, 2014న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన అనతికాలంలోనే అద్భుత ప్రగతిని సాధించి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల, ఏడుపాయల క్షేత్రానికి 100 కోట్లు మంజూరు, బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు సిఎం ముందుచూపుతోనే సాధ్యమైందన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లా డుతూ 30 ఎకరాల్లో జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరైందని, త్వరలోనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా పనులు ప్రారంభించుకుందామన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కెసిఆర్ నిరంకుశ పాలనపై పోరు
### తెలంగాణ విముక్తిలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర
### పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంత్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** తెలంగాణలో ఇపుడు కెసిఆర్ నిరంకుశ పాలన కొనసాగుతోందని రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్దరణకు తెలంగాణ ప్రజలు మరోసారి పోరాటం చేయాలని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం తెలంగాణ కాంగ్రెస్ సారథ్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక అశోక స్థూపం వద్ద విలీనదినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నైజాంతో బ్రిటీష్ పాలకులతో పోరాడిన నేల తెలంగాణ మాత్రమే అని 1857 తొలి స్వాతంత్ర్య సమరం ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. తుర్రేబాజ్‌ఖాన్ నాయకత్వంలో కోఠి లోని బ్రిటీష్ రెసిడెన్సీపై జూలై 17న దాడిచేశారని దీనితో ఇరు వర్గాలవైపు ప్రాణ నష్టం సంభవించిందని జూలై 22న తుర్రేబాజ్‌ఖాన్ అరెస్టు చేసి జీవితఖైదుగా విధించారని విహెచ్ చరిత్ర చెప్పారు. 1859న జనవరి 18న ఆయన జైలునుంచి తప్పించుకొని పోయి జనవరి 24న తూఫ్రాన్‌లో ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని అక్కడి నుంచి ఆయన శవం రోడ్డుపై ఈడ్చుతూ కోఠి రెసిడెన్సీ వద్ద వేలాడదీశారని ఆ కారణంగా అశోక అమరవీరుల స్థూపం చరిత్రను తరతరాలుగా గుర్తు చేసుకొనేలా స్వాతంత్ర సమరయోధుడు బి బాబురావు నిర్మించారని ఆయన తెలిపారు. నైజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కీలక పోరాటం చేశారని ఇపుడు మాట్లాడే బిజెపి సంఘ్ పరివారం ఎక్కడ లేరని విహెచ్ ఎద్దేవా చేశారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై అప్పటి నైజాం ఆంక్షలు విధించినా వారు పోరాటం నిలుపలేదని హనుమంత్‌రావ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమలాకర్‌రవు, ఎ.శ్యామ్ మోహన్, పి.రాజ్‌కుమార్, టి,చంద్రశేఖర్, ఓంప్రకాష్, మునాఖాసిం, అశోక్‌రెడ్డి, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్టేట్ విలీనమైనా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనా
# కాంగ్రెస్ వల్లే సాధ్యం
### తెలంగాణ విలీన దినోత్సవంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** హైదరాబాద్ స్టేట్ విలీనమైనా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనా కాంగ్రెస్ వల్లే సాధ్యమైందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం స్టేట్ ప్రజల ఆకాంక్ష మేరకు జవహర్‌లాల్ నెహ్రూ సర్థార్ వల్లభభాయ్ పటేల్ ఈ సంస్థానంను విలీనం కోసం ఆపరేషన్ పోలో జరిపారని చరిత్రను గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కారణంగానే నైజాం స్టేట్ ఇండియాలో విలీనమైందని 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కూడా కాంగ్రెస్ వల్లే జరిగిందని అన్నారు. తెలంగాణ కోసం త్యాగం చేసిన వారికి ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన చెందారు. అమరవీరుల త్యాగం కాంగ్రెస్ సాహసంతో తెలంగాణ వస్తే అది కెసిఆర్ కుటుంబం చేతిలో బంధి అయిందని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా వున్న కాంగ్రెస్ నేడు ఆరు లక్షల కోట్లకు అప్పు అయిందని ఆవేదన చెందారు. అవినీతి పెరిగిందని అప్పుల కుప్పగా రాష్ట్రం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా చేస్తామని చెప్పి కెసిఆర్‌ఎవరికి బయపడి చేయడం లేదో ప్రజలు గుర్తించాలని అన్నారు. కెసిఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలు అయింది తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను పునర్జీవం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కొద్దిరోజుల్లోనే తెలంగాణలో ఎన్నికలు రాబోతున్నాయి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి సోనియమ్మకు బహుమానంగా ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటి నుంచి అవిశ్రాంతంగా పోరాడాలి ఎన్నికల విజయం సాధించే వరకు మన పోరాటం ఆగకూడదు అమరవీరుల ఆశయాలు సాధించి తీరుతాం అని మహేష్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, రాజయ్య, కోదండరెడ్డి, నిరంజన్, కుమార్ రావు, కల్వసుజాత తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత కృషి
### మేయర్ గద్వాల విజయలక్ష్మి
### ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆదివారం మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర సెప్టెంబరు 17న తేదిన ప్రత్యేక ఉందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత బ్రిటీష్ పరిపాలనకు రాజులు ఏలుబడిలో ఉన్న సంస్థానాలకు భారత యూనియన్‌లో కలిపే ప్రక్రియను నాటి భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగా మన హైదరాబాద్ సంస్థాన 17న సెప్టెంబరు 1948 భారతదేశంలో అంతర్భాగం అయిందన్నారు. తెలంగాణ సాధన తరువాత హైదరాబాద్ విశ్వనగరంగా ప్రసిద్ధి పొందేందుకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ విషయంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు మన నగరవాసుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పరిసరా స్థాయిలో గ్రీనరీ అవార్డు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, ఈఎన్‌సి జియాఉద్దిన్, ప్రాజెక్టు సిఈ దేవానంద్, సిసిపి రాజేంద్రనాయక్, అదనపు కమిషనర్ శంకరయ్య, యాదగిరిరావు, కృష్ణ, విజయలక్ష్మి, ఉపేందర్‌రెడ్డి, సరోజ, గీతామాధురి, సెక్రటరీ లక్ష్మి, ఎస్ఈ కోటేశ్వరరావు, అదనపు ఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, ఎసిసి సుదర్శన్, ఎంటామలజిస్టు రాంబాబు, జాయింట్ కమిషనర్ ఉమా ప్రకాష్, డిప్యూటీ కమిషనర్లు అర్చన, శ్రీనివాస్‌రెడ్డి, పద్మప్రియ, ఎస్టేట్ అధికారి భాషాలు పాల్గొన్నారు. అంతకుముందు మేయర్, కమిషనర్ ఈవిడిఎం ప్రకాష్‌రెడ్డి పోలీసు వందనాన్ని స్వీకరించారు.

**అభివృద్ధిలో హెచ్‌ఎండిఎది గణనీయమైన చరిత్ర : సెక్రటరీ చంద్రయ్య**

జాతీయ సమైక్యత దినోత్సవాలను హెచ్‌ఎండిఎ, హెచ్‌జిసిఎల్‌లలో ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎండిఎ ఆవరణలో సెక్రటరీ పి.చంద్రయ్య, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఆవరణలో చీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌లు జాతీయ పతకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో హెచ్‌ఎండిఏది కీలక పాత్ర అన్నారు. కార్యక్రమంలో అధికారులు బి.ప్రభాకర్, విద్యాదర్, శ్రీనివాస్, విజయలక్ష్మి, ప్రసూనాంబ, పరంజ్యోతి, సత్తయ్య, వెంకటేష్, సత్యనారాయణ, విశ్వప్రసాద్‌లు పాల్గొన్నారు. జలమండలిలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎండి దానకిషోర్ త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు శ్రీధర్‌బాబు, రవికుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## విమోచన ఉత్సవాలు నిర్వహించకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు

- బిజెపి అధికారంలోకి వచ్చాక గ్రామగ్రామాన ఉత్సవాలు జరుపుతాం
- కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ వచ్చే సంవత్సరం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామగ్రామాన తెలంగాన విమోచన ఉత్సవాలను జరుపుతామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జెండా ఎగురవేసి తెలంగాణ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన సందర్భంగా బిజెపి రాష్ట్రశాఖ తరుపున ప్రధానమంత్రి నరేంద్రమోడి కూడా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా బిజెపిశాఖ ఆద్వర్యంలో విమోచన దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం జరుగుతుందన్నారు. నిజాంకు వ్యతిరేకంగా లక్షలాది మంది పోరాడిన పోరాటాన్ని చరిత్రను కాంగ్రెస్ పార్టీ సమాధి చేసే ప్రయత్నం చేసిందన్నారు. విమోచనం కోసం మొదటిసారి గొంతు ఎత్తిన పార్టీ బిజెపి అన్నారు. నిజాంకు వ్యతిరేకండా లక్షలాది మంది పోరాడిన పోరాటాన్ని చరిత్రను కాంగ్రెస్ పార్టీ సమాధి చేసే ప్రయత్నం చేసిందన్నారు. అనేక మంతిఇ యోదులు భూమికోసం, భుక్తి కోసం స్వేచ్ఛ స్వాతంత్రాల నిజాంకు ఎదురు నిలబడి పోరాటం చేశారన్నారు. అలాంటి వారి త్యాగాలను గుర్తించకుండా సెప్టెంబరు 17న విమోచన ఉత్సవాలను జరపకుండా కాంగ్రెస్ పార్టీ తప్పిదం చేసిందన్నారు. తెలంగాణ చరిత్రను సమాధి చేసి అణగదొక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆ పార్టీ ఏ ముఖం పెట్టుకుని హైదరాబాద్‌లో వర్కింగ్ కమిటీ సమావేశాలు పెట్టుకున్నది ప్రజలు అడగాలన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ పార్టీ తలతోక లేకుండా సెప్టెంబరు 17న సమైక్యతా దినోత్సవాలు అంటుందన్నారు. సమైక్యత దినోత్సవం ఎలా వచ్చిందో కెసిఆర్‌ను తెలంగాణ ప్రజలు అడగాలన్నారు. మూర్ఖత్వంలో ఓటు బ్యాంకు రాజకీయాలతో మజ్లీస్‌తో కుమ్మక్కై టిఆర్‌ఎస్ పార్టీ ఈ రోజు సమైక్య దినోత్సవం అంటున్నారన్నారు. ఇది సమైక్యత దినోత్సవం ఎలా అవుతుందో కెసిఆర్ చెప్పాలన్నారు. ఈ రెండు పార్టీ 75 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. మజ్లీస్ పార్టీతో మాకు అవసరం లేదని, మజ్లీస్ అంటే మాకు భయం లేదు కానీ, మీకు ఆ పార్టీ మోచేతి నీళ్లు తాగుతారు అందేకు మీరు గురువు అన్నారు. అందుకే మీరు దానికి భయపడుతున్నారన్నారు. విమోచన ఉత్సవాలు జరిపే ధ్యైం ఉన్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు.

## 21వ తేదీలోపు తుపాను.. వచ్చే నెల 1 వరకు వర్షాలు
### ఇప్పటి వరకూ 8 జిల్లాల్లో లోటు వర్షపాతం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెలాఖరు వరకూ వర్షాలు పడుతూనే ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 21వ తేదీ లోపు తూర్పు, మధ్య బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశం ఉందని అంచనా. ఈ తుపాను ఈ నెల 22 నుండి 28వ తేదీ వరకూ ఉత్తర బంగాళాఖాతం పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది. కాగా నైరుతి రుతుపవనాలు పూర్తిగా వెళ్లిపోకమందే సెప్టెంబరు నెలలో సైతం హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. రాబోయే కొద్ది రోజుల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

ఈ నెల 21వ తేదీ నుండి రుతుపవనాలు మరింత విస్తరించి ఈ నెల 31వ తేదీ వరకూ చురుగ్గా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ నెల 22వ తేదీ నుండి 28వ తేదీల మధ్య సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. వాస్తవానికి అక్టోబరు నెల 5 లేదా 6వ తేదీ వరకూ వర్షాలు బాగానే కురుస్తాయని చెబుతున్నారు. ఇక నైరుతి రుతుపవనాలు అక్టోబరు 6 నుండి 12 తేదీల మధ్య వెళ్లిపోయే అవకాశం ఉందన్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణలో చాలా తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. మరోపక్క తెలంగాణలో ఇప్పటి వరకూ 33 జిల్లాల్లో రెండు జిల్లాల్లో మాత్రం అధిక వర్షపాతం నమోదైంది. 11 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 8 జిల్లాల్లో లోటు వర్షపాతం రికార్డయింది. ఇక 3 జిల్లాల్లో గత వారం రోజులుగా భారీ వర్షపాతం నమోదైంది. రుతుపవనాల సమయంలో తెలంగాణలో సాధారణ వర్షపాతం చోటు చేసుకుంది. ప్రస్తుతం భూమధ్య రేఖ పసిఫిక్ ప్రాంతంలో బలహీనమైన ఎల్ నినో పరిస్థితులు నెలకొన్ని ఉన్నాయి. వచ్చే ఏడాది ప్రారంభం వరకూ ఎల్ నినో పరిస్థితులు కొనసాగుతాయని భావిస్తున్నారు.

## ఏడుపు ఆపడం లేదని కన్నకూతురును కడతేర్చిన తండ్రి!
### పోలీసుల అదుపులో నిందితుడు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఏడుపు ఆపడం లేదని తాగిన మత్తులో విచక్షణ కోల్పోయిన కన్నతండ్రి తన కూతురు రెండేళ్ల చిన్నారిని హత్య చేసిన ఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఈ నెల 14న జరిగింది. వివరాలను సంగారెడ్డి డిఎస్‌పి రమేష్‌కుమార్ ఆదివారం పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం.. నర్సాపూర్ మండలం ఎర్రకుంట తండాకు చెందిన మదావత్ సురేష్ (25) భార్య వనిత, రెండేళ్ల కూతురు నందినితో కలిసి బతుకు దెరువు కోసం సంగారెడ్డికి చేరుకున్నాడన్నారు. మద్యానికి బానిసైన సురేష్ పని చేయకుండా జులాయిగా తిరుగుతుండగా భార్య వనిత మిర్చిబండి వద్ద పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటోందన్నారు. ఈ నెల 14న భార్య వద్ద 100 రూపాయలు తీసుకుని మద్యం కొనుగోలు చేసుకుని తన రెండేళ్ల కూతురు నందిని తీసుకుని ఇంటికి చేరుకున్నాడు. తర్వాత మద్యం సేవించాడన్నారు. అయితే రాత్రి కూతురు ఏడుస్తుం డటంతో తాగిన మత్తులో ఉన్న తండ్రి కూతురుపై దాడిచేసి హత్య చేశాడన్నారు. రాత్రికి ఇంటికి వచ్చిన వనిత విషయాన్ని గుర్తించి పాపను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. భార్య వనిత ఫిర్యాదు మేరకు ఈ నెల 16న నిందితుడు సురేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా పాపను చంపేసినట్లు అంగీకరించాడన్నారు. ఆదివారం నిందితుడిని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి వివరించారు.

## కౌలు రైతులకు 'రైతుబంధు', బీమా సౌకర్యం ఇవ్వాలి

- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కౌలు రైతులకు సాగుచేసేవారికి రైతుబంధు, బీమా సౌకర్యం, సబ్సిడీ ఇవ్వాలని తెలంగాణ రైతు సం క్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో పలు డిమాండ్లను ఆమోదించారు. రైతులకు, కౌలు రైతులకు వడ్డీ లేని రుణ సౌకర్యం బ్యాంకుల ద్వారా కల్పించాలని, వ్యవసాయ ఖర్చులు పెరిగి పోయాయని, అందుచే రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, మార్కెట్‌లో తడి ఇతర కారణాలతో పంట నుంచి తరుగు తీసుకోవడాన్ని నిషేధించాలని, మార్కెట్ సౌకర్యాలు మెరుగుపరచాలని, రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం రూ.10లక్షలు అందించాలని, రుణాలను కూడా మాఫీ చేయాలని, రైతుల రుణమాఫీ డబ్బులు ఒకేసారి చెల్లించి వడ్డీభారం వారిపై పడకుండా చూడాలని, విత్తనాలలో, ఎరువులలో కల్తీ లేకుండా చూడాలని, నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి సరిగా రాకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఉచిత ఎరువుల పంపిణీ చేస్తామన్న ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని, అనావృష్టి, అతివృష్టి వల్ల దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఆదివాసీలు, దళితులు, భూమిలేని పేదలు సాగుచేస్తున్న ప్రభుత్వ ఆటవీ భూములపై వారి హక్కులు కల్పించాలని, ధరణిలో లోపాలను సవరించి వాస్తవంగా సాగుచేస్తున్న వారి పేర్లు నమోదు చేయాలని అభిప్రాయపడింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల డాక్టర్ స్వామినాథన్ కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని, రైతుల క్షేమం కోసం, రైతుల ఆత్మహత్యలను నివారించాలని, అటువంటి రైతు కుటుంబాలకు అండగా నిలవాలని సూచించింది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో జరుగుతున్న వేలకోట్ల అవినీతిని గొప్ప ఇంజనీర్ల సహాయంతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బట్టబయలు చేసింది తెలంగాణ రైతు సంక్షేమ సమితియేనని జస్టిస్ చంద్రకుమార్ వివరించారు. రైతుల ఆత్మహత్యల నివారణకుచర్యలు తీసుకోవాలని ఇబ్రహింపట్న మండలపంలోని రంగపూర్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు తాను పాదయాత్ర చేపట్టడం జరిగిందని వివరించారు. అప్పులబాధలతో ఆత్మహత్య చేసుకున్న వందల రైతు కుటుంబాలలకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించింది. ఈ సమావేశంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ, ప్రొఫెసర్ వినాయకరెడ్డి, నయనాల గోవర్ధన్, సోగరబేగం, సమితి అధ్యక్షుడు వోర్సు ఇంద్రసేన, కోశాధికారి ఎస్.సూర్యకిరణ్, రైతు సదస్సు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఎం.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



రైతుకుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

## రాష్ట్రంలో ఇంటింటి ప్రచారానికి తరలిన కాంగ్రెస్ ఇన్‌చార్జులు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ప్రజాభేరి బహిరంగసభ అనంతరం 119 నియోజకవర్గాల ఇంచార్జీలు ఇంటింటికి ప్రచారం చేయ డానికి వారికి కేటాయించిన నియోజకవర్గాలకు ప్రయాణం అయినారు. ఆదివారం రాత్రి ఆయానియోజకవర్గాలో కార్యకర్తలతో మాట్లాడి ప్రజలతో కలిసి వారి సాదకబాదకాలు చర్చిస్తారు. అక్కడే వారు బసచేస్తారు. తెల్లవారి సహపంక్తి భోజనం కార్యకర్తలతో చేస్తారు.

ఏఐసిసి ప్రసిడెంట్ మల్లికార్జున ఖర్గే 119 నియోజకవర్గాల ఇంచార్జీలను ఆదివారం మధ్యాహ్నం ప్రకటించారు. దేశంనలుమూల నుంచి వచ్చిన నాయకులు ఇంచార్జీలుగా వుండటంతో వీరికి తోడుగా స్థానిక నాయకుడిని కూడా అనుచరుడిగా నియ మిం చారు. వీరు నియోజకవర్గ ఇంచార్జీని భౌగోళికంగా గైడ్ చేస్తారు. వీరు ఇంటింటికి కాంగ్రెస్ అభయహస్తం పథకం ఆరు గ్యారెంటీలను వివరిస్తారు.

## అక్టోబరు 1 నుండి రవాణా వాహనాలు బంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు 1వ తేదీ నుండి రవాణా రంగం నిరవధిక సమ్మె చేపట్టనుంది. ఈ విషయాన్ని ఆటో, రవాణా రంగ కార్మికులతో కూడిన తెలంగాణ రాష్ట్ర మోటారు ట్రాన్స్‌పోర్టు వాహనాల జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో శనివారం సమ్మె నోటీసు అందచేసినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. సమ్మె నోటీసుపై రవాణా శాఖ జాయింట్ కమిషనర్‌తో చర్చించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో బంద్ చేయడం తప్పనిసరి అయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 15 లక్షల మంది రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు, నిరుద్యోగలు కోసం కొత్త ఆటో పర్మిట్లు జారీ, ఇన్సూరెన్స్ రేట్లుఉ తగ్గించాలని, ఆటో, క్యాబ్ చార్జీలను సవరించాలని రాష్ట్ర మోటారు ట్రాన్స్‌పోర్టు వాహనాల జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా సంబురాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** హైదరాబాద్‌తో సహా జిల్లాలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన మంత్రులు.... త్యాగధనుల పోరాటాల ఫలితంగా ప్రజాస్వామ్య తెలంగాణ ఆవిష్కృతమైందని తెలిపారు. అసెంబ్లీలో అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు... స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నర్సింహాచార్యులు పాల్గొన్నారు. హైదరాబాద్ బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో ఎంపీ కె.కేశవరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేయడానికి ఎంతో మంది అమరవీరులు ప్రాణాలర్పించారని మేడ్చల్ మల్కాజగిరి కలెక్టరేట్‌లో మంత్రి మల్లారెడ్డి అన్నారు. రంగారెడ్డి కలెక్టరేట్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవం స్వేచ్ఛ, సమైక్యతకు ప్రతీక

రాజ్‌భవన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ తమిళిసై



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** విమోచన దినోత్సవం... స్వేచ్ఛ, సమైక్యతకు ప్రతీక అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజ్‌భవన్‌లో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. అందరికీ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్... ఈ వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. హక్కుల కోసం ఎందరో నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎందరో నాయకుల పాత్ర ఉన్నప్పటికీ... యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఏదో లక్ష్యం పెట్టుకుని యువత ఈ ఏడాదిలో దానిని పూర్తి చేస్తే బాగుంటుందని అనుకుంటున్నానని పేర్కొన్నారు. పెద్ద పెద్ద మాటల కంటే చిన్న చిన్న పనులు గొప్పవని వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

:భారత ప్రధాని నరేంద్రమోడీ 73వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగతంగా, రాష్ట్ర ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలుపుతూ సిఎం కెసిఆర్ లేఖ రాశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.

## కాంగ్రెస్‌వి వారెంటీలు లేని గ్యారెంటీలు: మంత్రి హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** కాంగ్రెస్ గ్యారంటీలపై తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి హారీశ్‌రావు విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ ఇచ్చింది వారెంటీలు లేని గ్యారంటీలు అంటూ సెటైర్లు వేశారు. కర్నాటకలో మీరు ఇట్లానే హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయలేక వంద రోజుల్లోనే ఆగం ఆగం అవుతున్నారన్నారు. కరెంట్ లేదని రైతులు, పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేస్తున్నారని గుర్తు చేశారు. చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని, అక్కడ మీరిచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారా? అంటూ నిలదీశారు. ఏరుదాటాక తెప్ప తగలబెట్టేరకం అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చినట్లు మీరు దేశ వ్యాప్తంగా రైతుబంధు, రైతు భీమా, దళితబంధు పథకాలు ఇస్తారా? ఎందుకు చెప్పలేకపోతున్నారు? అంటూ నిలదీశారు. ఎన్నికలప్పుడు వచ్చుడు... నోటికి వచ్చింది చెప్పుడే తప్ప మీరు ఇచ్చే గ్యారెంటీలను అమలు చేసేది ఎవరు? 2014లో కాంగ్రెస్ ఇట్లనే భూటకపు హామీలు ఇస్తే 44 ఎంపీ సీట్లు వచ్చినయ్, 2019లో 52 వచ్చినయ్ అంటూ విమర్శించారు. రాహుల్‌గాంధీ అజ్ఞానానికి జోహార్ అన్న హారీశ్‌రావు... రాష్ట్రపతి ఎన్నికల్లో మేం బిజెపికి మద్దతు ఇవ్వలేదని, కావాలంటే పేపర్లు తిరగేసి చూడాలన్నారు.



తమిళనాడు మాజీ గవర్నరు రామ్మోహన్‌రావుకు అక్కినేని జీవితసాఫల్య పురస్కారం అందిస్తున్న మురళీమోహన్, టి.ప్రసాద్, అక్కినేని కుటుంబసభ్యులు

## మహోన్నత వ్యక్తిత్వానికి ప్రతిరూపం అక్కినేని

ప్రముఖ నటుడు, మాజీఎంపి ఎం.మురళీమోహన్

### వైభవోపేతంగా అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** సినీపరిశ్రమలో అక్కినేని నాగేశ్వరరావుకు వచ్చినన్ని అవార్డులు, సత్కారాలు మరెవ్వరికీ రాలేదని, భారత ప్రభుత్వ పద్మవిభూషణ్ పొందిన మహనీయుడు, మహోన్నత నటుడని, మహోన్నత వ్యక్తిత్వానికి ప్రతిరూపమన్న మాగంటి మురళీమోహన్ ఆయనతో, సంస్థలతో ఉన్న అనుబంధాన్ని, సినీ, జీవిత చరిత్ర, అనుభవాలను నెమరువేసుకున్నారు. అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. తోటకూర ప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా చలనచిత్ర నటుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు మాగంటి మురళీమోహన్, ఆత్మీయ అతిథులుగా సంస్థ అధ్యక్షుడు మురళి, కార్యదర్శి రవి, సభ్యుడు భక్తవత్సలు, గాయని ఎ.శారద, అక్కినేని కుమార్తె నాగసుశీల, మనువలు హీరో సుమంత్, సుశాంత్, తమిళనాడు పూర్వ గవర్నరు పి.ఎస్.రామ్మోహనరావు తదితరులతో కలిసి అక్కినేని నాగేశ్వరరావు విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి జ్యోతిప్రకాసనం కావించిన అనంతరం తోటకూర ప్రసాద్ అధ్యక్షోపన్యాసంలో అక్కినేని నాగేశ్వరరావు జీవితం వ్యక్తిత్వ వికాసానికి దర్పణం, ఆత్మస్థయిర్యానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్ తదితర అతిథుల చేతులమీదుగా ఎఎన్ఆర్ స్మృత్యర్థం నేటి పురస్కార స్వీకర్తల వివరాల డిజిటల్ సావనీర్‌ను; అక్కినేని సినిమాలు, జీవితచరిత్ర ఛాయాచిత్రాల గ్రంథాన్ని ఆవిష్కరించిన అనంతరం పి.ఎస్.రామ్మోహనరావుకు అక్కినేని జీవనసాఫల్య పురస్కారం; ఎం.మురళీమోహన్‌ను అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారం; పద్మశ్రీ శోభారాజు తదితరులకు అక్కినేని అంతర్జాతీయ విశిష్ట పురస్కారాలను; ఎం.కె.రాము, వంశీరామరాజు, కె.ధర్మారావు, రఘురామ్, లంకలక్ష్మి నారాయణ, జి.వెంకటరెడ్డి, టి.సుధారాణి తదితరులను అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారాలతోపాటు వివిధరంగాల్లోని పలువురికి వైద్య, సినీ, సేవా, వినూత్న, రంగస్థల, వ్యాపార, యువరత్న పురస్కారాలను ప్రదానంచేసి అభినందించారు.




ఆదివారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సాయుధ తెలంగాణ పోరాటం 75 యేళ్ల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ బహిరంగ సభలో వేదికపై సంఘీభావం తెలుపుతున్న పార్టీ జాతీయ కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, ప్రముఖ గాయకుడు జయరాజ్ తదితరులు

# తెలంగాణ ఆచరిస్తోంది.. దేశం అనుసరిస్తోంది

● రాష్ట్ర సాధనతో నా జన్మ ధన్యం ● పాలమూరు-రంగారెడ్డితో 6 జిల్లాలు సస్యశ్యామలం ● జిల్లాకో మెడికల్ కాలేజి, ఐటిలో మేటి ● అన్నిటా నంబర్‌వన్ తెలంగాణ ● జాతీయ సమైక్యతా దినోత్సవంలో సిఎం కెసిఆర్



ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా గన్‌పార్కు వద్ద అమరులకు నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** తెలంగాణ నేలపై పలు సందర్భాలలో అనేక పోరాటాలు జరిగాయని, ఇక్కడి సమాజం ప్రాణాలను కూడా తృణప్రాయంగా భావించి గుండెలు ఎదురొడ్డి నిలిచిందని సిఎం కెసిఆర్ అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జాతీయ పతకాన్ని ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కి ఓ ప్రత్యేకత ఉందని సిఎం కెసిఆర్ అన్నారు. భారత్‌లో హైదరాబాద్ అంతార్భగమైన రోజును జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. ఆనాటి ప్రజా పోరాట ఘట్టాలు... సామాన్యులు అసమాన్యులై చేసిన త్యాగాలు జాతి తలపుల్ల నిత్యం ప్రకాశిస్తూనే ఉంటాయన్నారు. దొడ్డి కొమరయ్య, చాలి ఐలమ్మ, కుమురం భీం, రావి నారాయణరెడ్డి లాంటి వీరయోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. నాటి జాతీయోద్యమ నాయకుల స్ఫూర్తిదాయక కృషిని ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిన తర్వాత 1948 నుంచి 1956 వరకూ హైదరాబాద్ రాష్ట్రంగా వెలుగొందిందని తెలిపారు. 1956లో జరిగిన రాష్ట్రాల పునర్విభజనలో భాగంగా తెలంగాణ ప్రాంత ప్రజల మనోభీష్టానికి విరుద్ధంగా తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయడం, దాని దుష్పరిణామాలు మనందరికీ తెలిసినవేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి, ప్రజానీకానికి జరిగిన తీరని అన్యాయాలను, అక్రమాలను, సమైక్య పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ బావుటా ఎగురవేశామన్నారు. ʻఆ మహోద్యమానికి నేనే స్వయంగా సారథ్యం వహించడం చరిత్ర నాకందించిన మహదవకాశం, మీ అందరి సహకారంతో ఉద్యమాన్ని విజయతీరం చేర్చగలిగాను' అని పేర్కొన్నారు. తెలంగాణ సాధనతోనే నా జన్మ చరితార్థమైందని భావించానని, ఆ తర్వాత ప్రజల అనుజ్ఞను శిరసావహించి పునర్నిర్మాణ కార్యాన్ని సైతం నిబద్ధతతో నిర్వహిస్తున్నానన్నారు. జాతీయ సమైక్యత అనేది రాజకీయ, ఆర్థిక, సాంఘీక, సాంస్కృతిక, మనోవైజ్ఞానిక రంగాలకు సంబంధించిన అంశం, జాతీయ సమైక్యతకు ఎదురవుతున్న సమస్యలను విశాల దృక్పథంతో పరిశీలిస్తే ,వాటిలో ముఖ్యమైనవి ఆర్థిక సమస్యలేనని స్పష్టమవుతుందన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా పేదరికం, నిరుద్యోగం, సాంఘీక వివక్ష దేశాన్ని పట్టిపీడిస్తుండటం దురదృష్టకరమని, ఈ రుగ్మతలను పారద్రోలటంతో పాటు ప్రజల అవసరాలు, ఆకాంక్షలు తెలంగాణ ప్రభుత్వానికి తెలుసునని పేర్కొన్నారు. అందుకే సత్వరాభివృద్ధితో పాటు ʻసంపద పెంచాలి. పెరిగిన సంపదను అవసరమైన వర్గాల ప్రజలకు పంచాలి' అన్న ధ్యేయంతో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో మానవీయ కోణంలో పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందని కుటుంబమేదీ లేదని, ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్, అభివృద్ధి అంటే ఏంటో అనతికాలంలోనే దేశానికి చాటి చెప్పగలిగామన్నారు. ప్రభుత్వ పథకాల ఫలితంగా నేడు రాష్ట్రంలో పేదరికం తగ్గి, తలసరి ఆదాయం పెరిగిందని, 2015-18 నాటికి తెలంగాణలో 13.18 శాతంగా ఉన్న పేదరికం, 2019-21 నాటికి 5.88 శాతానికి దిగివచ్చిందన్నారు. నేడు తెలంగాణ అనేక రంగాలలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ఆచరిస్తోందని, దేశం అనుచరిస్తోందని అన్న మాట అక్షర సత్యం అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, మన రాష్ట్ర పథకాలను అనుసరిం చడం, తెలంగాణలో సాగుతున్న సుపరిపాలనను తమతమ రాష్ట్రాల్లో సైతం సాగాలని అక్కడి ప్రజలు కోరుకోవడమే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు.

### ʻపాలమూరు-రంగారెడ్డి'తో ఆరు జిల్లాలు సస్యశామ్యలం

ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లాది ఒక విషాదగాథ. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో ఆరు జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. ఈ పథకానికి ఓ పోరాట చరిత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం వల్ల అధికంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని పేర్కొన్నారు. హైదరాబాద్ రాష్ట్రం కొనసాగి ఉంటే అప్పర్ కృష్ణా, తుంగభద్ర, భీమా ఎడమ కాలువ ద్వారా 7లక్షల ఎకరాలకు సాగునీరు అంది ఉండేదని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడటం వల్ల ఈ అవకాశం పోగొట్టుకున్నామన్నారు. పాలమూరు జిల్లాలో అప్పట్లో వ్యవసాయ యోగ్యమైన భూమి 35 లక్షల ఎకరాలు కాగా, ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి సౌకర్యం ఉన్న భూమి కేవలం 4.5 లక్షల ఎకరాలు మాత్రమేనని, దీంతో పాలమూరు ప్రజలకు బతుకుతెరువు కోసం వలసలే గతి అయ్యాయన్నారు. 60 ఎకరాల భూమి ఉన్న రైతు కూడా పొట్ట చేతబట్టుకొని కూలి పనులు చేసుకునే దుస్థితికి మనందరం కన్నీటి సాక్షులమేనన్నారు.

### వైద్య విద్యలో నూతన విప్లవం జిల్లాకో మెడికల్ కాలేజీ

దేశంలో కెల్లా అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ గొప్ప ప్రగతిని సాధించిందని, పేద ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించడంలో తెలంగాణ దేశంలోనే మూడో స్థానంలో ఉన్నదని నీతి అయోగ్ ప్రశంసించిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య విద్యను చేరువచేస్తూ, వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలన్న సదాశయంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. దశాబ్దకాలంలోనే కొత్తగా 26 వైద్య కాలేజీలను ప్రారంభించి ప్రభుత్వ చరిత్ర సృష్టించిందని, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మరో 8 మెడికల్ కాలేజీలను వచ్చే ఏడాది ఏర్పాటు చేసేందుకు అమోదముద్ర వేసుకున్నామన్నారు. దీంతో జిల్లాకో మెడికల్ కాలేజీ అనే లక్ష్యాన్ని ప్రభుత్వం చేసుకోబోతున్నదన్నారు. 2017లో నాలుగు కాలేజీలు ఏర్పాటు చేసుకుని, 2020లో ఒకేసారి 8 మెడికల్ కాలేజీలను మంజూరు చేసుకోగా, గతేడాదే వాటిని ప్రారంభించుకున్నామన్నారు. దీంతో 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చాయని, ప్రతి యేటా పదివేల మంది డాక్టర్లను తయారు చేసే స్థాయికి తెలంగాణ చేరుకుంటున్నదని తెలిపారు. వరంగల్ నగరంలో రూ.1116 కోట్ల వ్యయంతో 2,458 పడకల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వేగంగా సాగుతున్నదని, హైదరాబాద్ నగరానికి నలువైపులా నాలుగు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మంచుకుంటున్నామని, మరో రెండు వేల పడకలంతో నిమ్స్ ఆసుపత్రిని విస్తరించుకుంటున్నామన్నారు.

ఐటీ రంగంలో తెలంగాణ దేశంలోనే మేటిగా ఎదిగిందని, రాష్ట్రం ఏర్పడే నాటికి 3లక్షల 23వేల 39 మంది ఐటీ ఉద్యోగులు మాత్రమే ఉండగా, నేడు వారి సంఖ్య 9లక్షల 5వేల 715 మందికి పెరిగిందన్నారు. 2014లో ఐటి ఎగుమతులు 57వేల 258 కోట్లు రూపాయలు కాగా, నేడది 2లక్షల 41వేల 275 కోట్లకు పెరిగిందన్నారు. పల్లెలకు అత్యధిక జాతీయ అవార్డులు వచ్చాయని, స్థానిక సంస్థల ప్రతినిధులు రాష్ట్రపతి చేతుల మీదుగా 13 అవార్డులు అందుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలన్న లక్ష్యానికి అనుగుణంగా గట్టి పునాదులు వేశామని, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించి, సిగ్నల్ ఫ్రీ సిటీగా మార్చేందుకు రూ.67వేల కోట్లకు పైగా వ్యయంతో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ మహానగరంలో నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న దాదాపు లక్ష గృహాలను పేదలకు పంపిణీ చేస్తున్నామని, పారదర్శకంగా లాటరీ పద్ధతిలో లబ్దిదారులను ఎంపికచేసి, మహిళల పేరిట ఆ గృహాలను అందచేస్తున్నామన్నారు. ఎవరైనా అర్హులకు ఇప్పుడు ఇల్లు రాకపోయినా ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఈ పథకం ఇంతటితో ఆగిపోయేది కాదని, ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాశిలోనూ, వాసిలోనూ పెన్షన్లు పెంచిందన్నారు. ఆర్థికంగా వెనుకబాటుతనంతో పాటు, సాంఘీక వివక్షకు గురైన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు రూపొందించిందన్నారు. దళితుల నుంచి బ్రాహ్మణుల వరకు సమాజంలోని అన్ని వర్గాల పేదలకూ సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.

## తుక్కుగూడలో కాంగ్రెస్ విజయభేరి సభ సక్సెస్

ఆనందోత్సాహాల మధ్య కాంగ్రెస్ శ్రేణులు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,హైదరాబాద్ , సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి అనుకున్నదానికంటే భారీ ఎత్తున ప్రజలు తరలిరావడంతో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఆనందోత్సవాలను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయడానికి వారం రోజుల ముందునుంచే ఏర్పాట్లు చేసిన విషయం అందరికి తెలిసిందే. ఈ విజయభేరి సభకు అనూహ్యంగా కింది స్థాయి క్యాడర్‌తో పాటు అన్ని వర్గాలకు చెందిన సామాన్య ప్రజలు వేలాదిగా నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల నుంచి పెద్ద మొత్తంలో తరలి వచ్చారు. జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, షాద్‌నగర్, చేవేళ్ల, ఎల్.బి నగర్, కల్వకూర్తి నియోజవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు పోటాపోటిగా జనసమీకరణ చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రజలను గ్రామల నుంచి సభా ప్రాంగణానికి తరలించారు. జిల్లాలో మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల పరిధిలోని ఆయా బస్తీల నుంచి కూడ ప్రజలను భారీగా తరలించారు. ప్రజలను తరలించడానికి డిసియంలు, తుఫాన్ వాహనాలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులను వినియోగించారు.

ఇక అనేక గ్రామాల నుంచి తమ సోంత వాహనాలపై తరలిరావడం కనిపించింది. సభా ప్రాంగణం పూర్తిగా నిండి పోవడంతో ఇతర జిల్లాల నుంచి వచ్చిన వాహనాలు, ప్రజలు గంటల తరబడి ప్రధాన రహదారి శ్రీశైలం హైవే పైనే నిలిచి పోవడం జరిగింది.

### పేద ప్రజలకు కాంగ్రెస్ వరాలు... మిన్నంటిన హార్షధ్వానాలు!

తుక్కుగూడ విజయభేరి సభలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పేదలకు వరాల వర్షాన్ని కురిపించడంతో సభ ప్రాంగణంలో ప్రజలనుంచి మిన్నంటిన హార్షధ్వనాలు. ఏఐసిసి సీనియర్ నాయకురాలు సోనియాగాంధి, ఏఐసిసి మల్లికార్జున్ కార్గే, యువనాయకుడు రాహుల్ గాంధి తెలంగాణ ఎన్నికల మానిఫెస్టోలో పలు సంక్షేమ పథకాలపై రైతులకు, మహిళలకు, వ్యవసాయ కూలిలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద ప్రజలకు పలు రాయితీలను ప్రకటించడంతో ప్రజలు ఒక్కసారిగా ఆనందోత్సవాలను వ్యక్తం చేశారు.



ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ మారియట్‌లో జరిగిన రాజస్థాన్ మిషన్ 2030 కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## రానున్న ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలి

ఎంపి అసదుద్దీన్ ఒవైసి

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు చిత్తుగా ఓడించాలని ఎంఐఎం అధ్యక్షులు, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పిలుపు నిచ్చారు. ఎంఐఎం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం నాంపల్లిలోని యూసుఫియన్ దర్గా నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ మాసాబ్‌ట్యాంక్‌లోని హాకీ గ్రౌండ్ వరకు కొనసాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పొగుడుతూ మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ పలు రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నారని, నిరంతరం విద్యుత్, మంచినీరు సరఫరా అవుతున్నాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ముస్లింల శ్మశాన వాటికలు కోసం 100 భూమిని ఇచ్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తున్నందున ఎంఐఎం బిఆర్ఎస్‌కు మద్దతును ఇస్తున్నదని ఆయన తెలిపారు. ఎంఐఎం నిరతంరం మైనార్టీల సంక్షేమ కోసం కృషి చేస్తున్నదని ఆయన తెలియజేశారు.

## మండపాలకు తరలుతున్న గణనాథులు

భద్రతను పర్యవేక్షిస్తున్న పోలీసులు



**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఈ ఏడాది గణేష్ ఉత్సవాలు సోమవారం నుంచి జరగనుండడంతో ఆదివారం నాడు జంట నగరాలు, శివార్లలో వేల సంఖ్యలో గణనాథులు మండపాలకు తరలివెళుతున్న వేళ అనేకచోట్ల ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి. వాస్తవానికి ఈ ట్రాఫిక్ జాంలు శుక్రవారం నుంచి మొదలుకాగా ఆదివార ం కొన్నిచోట్ల కాస్త ఎక్కువగా కనిపించింది. మరోవైపు సోమవారం నాటి గణేష్ ఉత్సవాల ప్రారంభం కోసం గ్రేటర్ పరిధిలో అన్ని మండపాల వద్ద పోలీసులు భద్రతను స్వయంగా పర్యవేక్షించసాగారు. గణేష్ ఉత్సవాలకు హైదరాబాద్ మహానగరం సిద్ధమయ్యింది. ప్రతీయేటా జరిగే ఈ వేడుకలు ధూంధాంగా సాగడం తెలిసిందే. విగ్రహాల తయారీ మొదలుకుని, వాటి ని ప్రతిష్టించి, పూజాధికాల నిర్వహణ, నిమజ్జనం వరకు సాగే కార్యక్రమాలు ఒక క్రమ పద్ధతిలో సాగడం విదితమే.

సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ ణేష్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం జరగనుండగా దాదాపు అన్నిచోట్ల వేదపండితులతో పాటు ప్రముఖులు పాల్గొననుండడంతో పోలీసులు భద్రతను భారీగా చేబట్టారు . పెద్ద విగ్రహాల నుంచి చిన్నపాటి విగ్రహాలు, ఇళ్లలో ప్రతిష్టించే విగ్రహాల వరకు లక్షకు పైగా విగ్రహాలు వుండే వీలుందని పోలీసులు చెబుతున్నారు. మండపాలలో ప్ర తిష్టించే విగ్రహాలు 25 వేల నుంచి 35 వేల వరకు వుండే అవకాశాలున్నాయి. వీటిలో 20 వేల వరకు పెద్దవి కాగా మిగతావి మీడియం సైజ్, చిన్నవిగా వున్నట్లు పో లీసులు చెబుతున్నారు. కాగా వినాయక విగ్రహాల విక్రయాలు వారం పది రోజుల నుంచి జోరందుకున్నాయి. సోమవారం సాయంత్రం వరకు వీటి అమ్మకాలు సాగే వీ లుంది. కాగా హైదరాబాద్ వరకు వస్తే ధూల్‌పేట్ వినాయక విగ్రహాల తయారీకి ప్రసిద్ది చెందిన విషయం తెలిసిందే.

ఇక్కడి నుంచి 30 వేలకు పైగా విగ్రహాలు ఇతర ప్రాంతాలకు తరలినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇందులో 15 వేల వరకు పెద్ద విగ్రహాలు వున్నాయి. ఈ విగ్రహాలు తరలివెళుతున్న క్రమంలోనే జంట నగరాలు, శివారు ప్రాంతాలలో రహదారులపై అనేకచోట్ల ట్రాఫిక్ జాంలు తలెత్తాయి. పెద్ద విగ్రహాల తరలింపు కొంత కష్టంతో కూడుకున్నది అవడం, వీటివెంట కొందరు తప్పనిస రిగా వుండాల్సి వుండడం, విగ్రహాలు రోడ్లపై వుండే కరెంటు తీగలు, కేబుల్ వైర్లకు తాకకుండా జాగ్రత్త వహించాల్సి వుండడంతో చాలాచోట్ల విగ్రహాలు పావుగంట నుం చి అరగంట వరకు రహదారులపై ఆగిపోతున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ జాంలు తలెత్తాయి.

## బదలీ అయిన గెజిటెడ్ హెడ్మాస్టర్లు నేడు బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ కొనసాగుతోంది. వాటిలో గెజిటెడ్ హెడ్మాష్టర్లకు బదలీలు చేశారు. ఆదివారం రాత్రి గెజిటెడ్ హెడ్మాష్టర్లకు బదలీ ఉత్తర్వులను ఆర్‌జేడీలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1803 మంది జీహెచ్ఎంలకు బదలీలు చేశారు. బదలీలు పొందిన జీహెచ్ఎంలు నేడు(సోమవారం) బదలీ పొందిన పాఠశాలల్లో చేరనున్నారు. సోమవారం(నేడు) వినాయకచవితి పండుగ సందర్భంగా సెలవు ఉన్నప్పటికీ జీహెచ్ఎంలు అందరూ బదలీ ప్రాంతాల్లో చేరనున్నారు. బదలీ అయిన గెజిటెడ్ హెడ్మాష్టర్లు అందరూ సెల్ఫ్ రిలీవింగ్ తీసుకోనున్నారు. అలాగే బదలీ అయిన స్కూల్‌కి సోమవారం వెళ్లి జాయిన్ అయిన తరువాత అందుకు సంబంధించిన వివరాలను గెజిటెడ్ హెడ్మాష్టర్లు జిలా విద్యాశాఖాధికారి(డీఈవో) తోపాటు ఆర్‌జేడీలకు పంపించనున్నారు.

# ఆడియెన్స్‌కు ధన్యవాదాలు: మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి టీం

హీరో నవీన్ పోలిశెట్టి, అనుష్క శెట్టి జంటగా నటించిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'... ఇటీవల విడుదలైన తెలుగు రాష్ట్రాలతోపాటు, యుఎస్‌లో మంచి వసూళ్లు రాబట్టింది.. ఈ మూవీకి ఆడియెన్స్ తోపాటు సెలబ్రిటీలు అభినందనలు తెలుపుతున్నారు. ఈనేపథ్యంలో బ్లాక్ బస్టర్ వేడుకలను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు మారుతి, నాగ్‌అశ్విన్, అనుదీప్ కేవీ,నందినీరెడ్డి, బుచ్చిబాబు, మేర్లపాక గాంధీ, నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, ఎస్కేఎన్ తదితరులు పాల్గొన్నారు.. దర్శకురాలు నందినీరెడ్డి మాట్లాడుతూ, ఇది బ్యూటిఫుల్ మూవీ అని, టీం అందరికీ కంగ్రాట్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, మౌత్ టాక్‌తో మా సినిమాకు సక్సెస్




అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నాకు వచ్చిన ఐడియాను నవీన్, యూవీ, అనుష్క గారు నమ్మకంటు ఈ సినిమా ఇవాళ రూపొంది ఇంత సక్సెస్ అయ్యేది కాదన్నారు. ఈ జర్నీలో నా టెక్నీషియన్లు అంతా నా వెంట ఉండి సపోర్ట్‌చేశారన్నారు. వారందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో మేర్లపాక గాంధీ, రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, అనంత శ్రీరామ్, డైరెక్టర్ బుచ్చిబాబు , డైరెక్టర్ అనుదీప్ కేవీ, నిర్మాత ఎస్కేఎన్, డైరెక్టర్ నాగ్‌అశ్విన్, డైరెక్టర్ మారుతి మాట్లాడారు. హీరో నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ ఒక మంచి సినిమాను ఎంకరేజ్ చేసినందుకు ధన్యవాదాల అన్నారు. అనేక ఇబ్బందుల మధ్య మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. మంచి లవ్‌స్టోరీని చూపించారనే ప్రశంసలు వస్తున్నాయన్నారు..

## మోనికారెడ్డి ప్రధాన పాత్రలో కొత్త చిత్రం


భీమ్లానాయక్ చిత్రంతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మోనికరెడ్డి ప్రధాన పాత్రలో సుధా క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబ1గా ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రం రూపొందుతోంది. ఈచిత్రం ద్వారా రాకేష్‌రెడ్డి యాన దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా భాస్కర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. తాజాగా ఈచిత్రంపూజా కార్యక్రమాలతోప్రారంభమైంది.. ముఖ్య అతిథిగా షేడ్స్ స్టూడియో ఫౌండర్ దేవి ప్రసాద్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. మరో అతిథి అంజిరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. దేవి ప్రసాద్ మాట్లాడుతూ, ఒక మంచి కాన్సెప్ట్‌తో యంగ్ టీం అంతా కలిసి చేస్తున్న చిత్రమన్నారు. మోనిక రెడ్డి ఇప్పటికే పలు చిత్రాల్లో నటించి మంచిపేరు




తెచ్చుకుందని తెలిపారు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా రూపొందుతున్న ఈచిత్రంతో ఆమె మంచి నటిగా మరింత పేరుతెచ్చుకుంటుదని అన్నారు. హీరోయిన్ మోనిక రెడ్డి మాట్లాడుతూ, నేను ఇప్పటి వరకు చాలా చిత్రాల్లో నటించానని, ఈసినిమా నాకు ఎంతో ప్రత్యేకం అన్నారు. స్టోరీ మొత్తం నా మీదే నడిచే లేడీ ఓరియెంటెడ్ ఫిలింలో నటించటం సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు కథచెప్పిన విధానం నాకు చాలా నచ్చిందన్నారు. నా క్యారెక్టర్‌ను చాలా డిఫరెంట్‌గా డిజైన్ చేశారని అన్నారు. అందరూ కొత్తవారైనా ఎంతో అనుభవం టాలెంట్ ఉన్న టీంతో పనిచేయటం హ్యాపీగాఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక పీరియాడిక్‌మైథలాజికల్ మూవీ అన్నారు. ఒక లేడీ ధైర్యసాహసాలతో రాజ్యం కోసం పోరాడితే ఎలా ఉంటుందో తెలిపే చిత్రమన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భాస్కర్‌రెడ్డి,సుమన్, భాను ప్రశాంత్, హారిక, అశిక్ తదితరులు పాల్గొన్నారు.

## పాన్‌ఇండియా మూవీలో హనీరోజ్


హీరోయిన్ హనీరోజ్.. వీరసింహారెడ్డి సినిమాతో హాట్ బ్యూటీగా గుర్తింపు పొందింది.. అంతే కాకుండా గతంలో ఇన్‌స్టాలో హాట్‌రీల్స్ లో సంచలనం రేపింది.. గతంలో ఆమె ఆలయం, ఈ వర్షం సాక్షిగా చిత్రాల్లో నటించింది.. ప్రస్తుతం సోషల్‌మీడియాలో అమ్మడు తెగరెచ్చిపోతోంది.. ఈ నేపథ్యంలో ఓ పాన్ ఇండియా మూవీకి సైన్ చేసినట్టు తెలిసింది. రాహేలు అనే మూవీతో



ప్రేక్షకులను అలరించబోతోంది.. ఆనంది బాల తెరకెక్కిస్తున్నారు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. ఈసందర్భంగా ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేసింది.. ఈసినిమా నా జీవితంలో ఓమైలురాయిగా నిలిచిపోతుందని, ప్రేక్షకులు అందించేప్రేమ, మద్దతు అభిమానం నన్ను ఈస్థాయికి తీసుకెళ్తాయని భావిస్తున్నానని తెలిపింది.. మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవటానికి తన వంతు కృషిచేస్తానని తెలిపింది..

## 'భ్రమయుగం' షూటింగ్ పూర్తిచేసిన మమ్ముట్టి

మలయాళ స్టార్ మమ్ముట్టి తాజాగా సాలక్కాడ్ జిల్లా ఒట్టపాలెంలో భ్రమయుగం చిత్రీకరణను పూర్తిచేసిన విషయ్నా నైట్‌షిఫ్ట్ స్టూడియోస్‌కి ఎంతో సంతోషంగా పంచుకుంది.. ఈఏడాది ఆగస్టు 17న ప్రధాన సన్నివేశాల చిత్రీకరణ ప్రారంభమైంది.. కొచ్చి, ఒట్టపాలెంలో భారీస్థాయిలో చిత్రీకరణ జరిగింది. మిగిలిన షెడ్యూల్ నటులు అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లీజ్‌లతో కొనసాగుంది.. చిత్రీకరణ అక్టోబర్ మధ్యలో పూర్తవుతుందని తెలిపారు. చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జాన్ చిత్రాలను నిర్మించటంతో ప్రత్యేకత కలిగిన నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఇందులో మమ్ముట్టి ప్రధానపాత్రలో నటిస్తున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




## ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనింగ్‌గా.. 'ప్రేమ విమానం'

భారీ బడ్జెట్‌తో వైవిధ్యమైన సినిమాలనునిర్మిస్తున్న అభిషేక్ పిక్చర్స్, జీ5 బ్యానర్లు రూపొందిస్తున్న 'ప్రేమ విమానం' అనే వెబ్‌సిరీస్ అక్టోబర్ 13న ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైంది.. ఈ ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనింగ్ వెబ్‌ఫిల్మ్ రిలీజ్ డేట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను మేకర్స్ విడుదల చేశారు.. విమానం ఎక్కాలని కలలుకనే ఇద్దరు చిన్నపిల్లలు, కొత్త జీవితం కోసం విమానం ఎక్కి ఎక్కిడికైనా వెళ్లిపోవా లను కునే ప్రేవ జంట. . వీరితో ముడి పడిన జీవితాల్లో జరిగిన ఘట నలు, వారి ప్రయాణంలో వచ్చే మలుపులు, సంతోషాలు, బాధ లు, నవ్వులు ఇలా అన్నీకూడా ప్రేక్షకులను మెప్పిం చేలా ఉంటాయన్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ సినిమాపై ఆసక్తిని పెంచేసింది.. సంగీత్ శోభన్, శాన్వీ మేఘన హీరోహీరోయిన్లుగా నటించారు. చిన్నపిల్లలుగా నిర్మాత అభిషేక్ నామా తనయులు దేవాన్ష్ నామా, అనిరుధ్ నామా నటించారు .వెన్నెల కిశోర్, అనసూయ భరద్వాజ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. ఈవెబ్‌ఫిల్మ్‌కి సంతోష్ కటా దర్శ కత్వం వహించారు.



## నేటియువతకు చరిత్ర గురించి చెప్పాల్సిన బాధ్యతగా.. 'రజాకార్'

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకార్. ఆదివారం ఈచిత్రం టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది. సినిమాను అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు నిర్మాత గూడూరు సత్యనారాయణ . ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, దర్శకుడు యాటా సత్యనారాయణ , ఎమెమల్యే రాజా సింగ్, హీరోయిన్ అనుష్య త్రిపాఠి పాల్గొన్నారు. రాజాసింగ్ మాట్లాడుతూ, నేటి యువతకు సందేశం




ఇవ్వటానికి ఈసినిమాతీశారని అన్నారు .మనకు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది. అనేది చెప్పేందుకు ఈ మూవీని తీశామన్నారు. ఎంతోమంది ప్రాణాలుకోల్పోయారని, కాశీర్‌ఫైల్స్, కేరళ ఫైల్స్‌ను ఆపేందుకు చాలా మంది యత్నించారన్నారు. నేటియువతకు మంచి సందేశం ఇచ్చేలా సినిమా ఉంటుందన్నారు.. కార్యక్రమంలో అనుష్య త్రిపాఠి, చిత్ర దర్శకుడు యాటా సత్యనారాయణ, నిర్మాత గూడూరు నారాయణరెడ్డి తదితరులుమాట్లాడారు.



## హర్షసాయి పాన్‌ఇండియా మూవీ 'మెగా'


మిలియన్ల మంది ఫాలోవర్లు కలిగిన పాపులర్ యూట్యూబర్ హర్షసాయి పాన్‌ఇండియా స్థాయిలో రూపొందతున్న ఈచిత్రంతో బిగ్‌స్క్రీన్‌పై కన్పించనున్నారు. స్వయగా ఆయన రచన, దర్శకత్వం వహించిన ఈచిత్రాని శ్రీ పిక్చర్స్ బ్యానర్‌పై మిత్ర నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో మిత్ర హీరోయిన్‌గా కూడ నటిస్తున్నారు.. కల్వకుంట్ల వంశీధర్‌రావు సమర్పిస్తున్నారు. పడవల బాలచంద్ర సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం యూనిట్ గ్రాంట్ ఈవెంట్ టీజర్ ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు.. పాన్‌ఇండియా స్థాయిలో భారీగా రూపొందుతున్న ఈచిత్రానికి 'మెగా' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు.. టీజర్ సినిమా ప్రిమైజ్‌ను పరిచయంచేస్తుంది. వేలాడుతున్న భారీ గంటల ఎంత ప్రమాద




కరమో డాక్టర్ తన డ్రైవర్‌కు వివరించటంతో టీజర్ ప్రారంభమవుతుంది.. అతని చుట్టూ భారీ గుంపుతో హీరోని తాళ్లతో కట్టివేశారు.. టీజర్‌లో హర్షసాయి కావాల్సినంత ఎలివేషన్స్ ఇచ్చారు.. దీని ద్వారా పాత్ర పవర్‌ను ఊహించుకోవచ్చు.. ఓవరాల్‌గా టీజర్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.. నిర్మాతమిత్ర మాట్లాడుతూ, కల్వకుంట్ల వంశీధర్‌రావు చాలా సపోర్ట్‌చేశారన్నారు. ఆయన సపోర్ట్ లేకుండా ఇది జరిగేది కాదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా చాలా నేర్చుకున్నానని, చిన్న ఆలోచనగా వచ్చిన ఈ ప్రాజెక్టు భారీస్థాయిలోకి వెళ్లిందన్నారు. మంచి టీం పనిచేస్తోందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. హీరో,దర్శకుడు హర్షసాయి మాట్లాడుతూ ఈచిత్రం చేయటానికి కారణం యువప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యమన్నారు. టీజర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నానని అన్నారు. వచ్చే ఏడాదలో విడుదల కానుందని తెలిపారు.

## రీరిలీజ్‌లో కూడ పెద్దహిట్ సాధిస్తుంది: త్వరలో 7జి బృందావన్ కాలనీ-2స్టార్ట్

ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణంలో క్రియేటివ్ డైరెక్టర్ సెల్వరాఘవన్ వెండితెరపై ఆవిష్కరించిన ఆల్‌టైమ్ కల్ట్ క్లాసిక్ 7జి బృందావన్ కాలనీ.. రవికృష్ణ, సోనియా అగర్వాల్ నటించారు. ఎవర్‌గ్రీన్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈసినిమా మరోసారి ప్రేక్షకులను అలరించబోతోంది.. నిర్మాతలు ఉదయ్, యతి ఏయు సినిమాస్ అండ్ వివై ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా సెప్టెంబర్ 20న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా రీరిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా



రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నిర్మాత ఏఎం రత్నం మీడియాతో మాట్లాడారు.. తానుచేసిన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఇదొకటని అన్నారు. ఈసినిమాకు చాలా మంచిపేరు వచ్చిందని తెలిపారు. తెలుగు, తమిళంలో పెద్ద విజయం సాధించిందని తెలిపారు. ఇపుడు రీరిలీజ్ కూడ పెద్ద సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. రవితో మళ్లీ రీ ఎంట్రీలా 6జీ బృందావన్ కాలనీ పార్ట్2ను వచ్చేనెల నుంచి స్టార్ట్‌చేయబోతున్నామని తెలిపారు. సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తారని, స్క్రిప్టు అద్భుతంగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో రవికృష్ణ, సోనియా అగర్వాల్, ఉదయ్ మాట్లాడారు.

## 'పెదకాపు-1' నుంచి జాతర సాంగ్

దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల రూరల్ న్యూఏజ్ పొలిటికల్ యాక్షనర్ పెదకాపు-1.. ఇంటెన్స్, గ్రిప్పిం గ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలను పెంచేసింద.. ఫస్ట్‌సింగిల్ రొమాంటిక్ మెలొడీ సంచలనంగా మారింది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్ జాతర పాటను విడుదల చేశారు. మిక్కీజే.మేయర్ సంగీతం అందిం చారు.. టెంపుల్ బ్యాక్‌డ్రాప్‌లో సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న వ్యక్తులతో జాతర వాతావరణం నిండుగా కన్పించింది.. అనురాగ్ కులకర్ణి,. తన పవర్‌ఫుల్ వాయిస్‌తో మరింత ఉత్సాహాన్ని అందించారు. రాజుసుందర్ కొరియోగ్రఫీ అందించారు.విరాట్ కర్ణ వండర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ చేశారు. పాటలో ఇంటెన్స్ గా కన్పించారు. ఈచిత్రంఈనెల 29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..






సోనాల్ చౌహాన్... ఈ ముద్దుగుమ్మ అభిమానులకు వీలైనంత అందాల విందు వడ్డిస్తూనే ఉంటుంది.. ఇటీవల ఈ వేగం మరింత పెంచిందని తెలుస్తోంది.. సునామీలా వచ్చి ఎప్పటికపుడు బికినీ ట్రీట్ ఇస్తోంది.. తాజాగా ఈ భామ కొత్త ఫొటోలను ఇంటర్నెట్‌లో షేర్ చేసింది..బీచ్ రిసార్ట్స్ లో సేదతీరుతూ కన్పించింది.. వైల్ కలర్, బీచ్ కంఫర్ట్ డ్రెస్సు లో విశ్రాంతి తీసుకుంటూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది.. ప్రస్తుతం ఈఫొటోలు వైరల్ అవుతున్నాయి.. హిట్స్ తో సంబంధం లేకుండా పలు చిత్రాల్లో ఆఫర్లు దక్కించుకుంటోంది. కెరీర్ పరంగా చూస్తే నాగార్జున దిఘోస్ట్, ప్రభాస్ ఆదిపురుష్‌చిత్రాల్లో మెప్పించింది.

# మడత పెట్టే పాలవెల్లులు



రానున్నవన్నీ పండగలే! మండపాలను సిద్ధం చేసుకోవడానికే ఎక్కువ సమయం పడుతుంది కదూ! వినాయక చవితి వస్తోంది పాలవెల్లి తప్పనిసరి. దాన్ని అమర్చడానికి ఇబ్బందులు పడుతుంటాం. ఈ సమస్యల్లేకుండా రెడీమేడ్ మండపాలు వస్తున్నాయి. కొన్నింటిని పూజయ్యాక ఇలా మడత పెట్టేయొచ్చు. మరొకిన్నంటిని చక్కగా విడదీసి, దాచేసుకోవచు . అవసరమైన ప్పుడు బిగించుకుంటే సరిపోతుంది. పండగల వేళ పని సులువు చేస్తూ భలేగున్నాయి కదూ. కావాలనుకుంటే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

# అమ్మే తీర్చాలి..

**అమ్మయిలకి నెలసరి మొదలైనప్పటి నుంచీ బోలెడు సందేహాలు. తల్లిని అడగడానికేమో మెహమాటం. దాంతో నెట్‌లో సమాచారం వెదుకుతోంది. ఇలాంటి సందర్భం ప్రతి టీనేజ్ అమ్మాయికి ఎదురవుతుంది. ఆడపిల్లల సందేహాలను అమ్మే తీర్చాలి. ఆ స్వేచ్ఛను వారికి ఇవ్వాలంటున్నారు మానసిక నిపుణులు.**

**ప్రేమగా...** ఎదిగే క్రమంలో ఆగపిల్లకు శరీరంలో కలిగే మార్పులను తల్లి ఎప్పటికప్పుడు చెప్పాలి. టీనేజ్‌లోకి అడుగుపెట్టడం నుంచి హార్మోన్ల మార్పుల వరకు వివరించాలి. చదువుకునే వయసులో ఇలాంటి విషయాలెందుకని భావించొద్దు. అలా చేస్తే వారి భవిష్యత్తుకు ఆటంకంగా మారే ప్రమాదం ఉంది. ఆడపిల్లగా నాకే శరీరంలో ఇన్ని మార్పులెందుకు అని భావించే ఆడపిల్లలకు ఇది ప్రకృతి సిద్ధమైందని అర్థమయ్యేలా చెప్పే బాధ్యత తల్లిదే. ప్రేమగా,



మృదువుగా వివరిస్తే పిల్లలకు తమ శరీరం గురించి తెలుసుకునే అవకాశం ఉంటుంది. నెలసరిలో వచ్చే నొప్పివంటి అసౌకర్యాలను ఎదుర్కోవడానికి వారు సిద్ధపడతారు.

**తప్పించుకోవద్దు. ..** పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి కొందరు తల్లులు తప్పించు కోవడా నికి ప్రయత్నిస్తారు. ఇది చాలా తప్పు. ఏ అంశమైనా వారు అడిగినప్పుడు పూర్తిగా వివరించాలి. అలాకాకుండా 'అలాంటి సందేహాలు అడగొద్దు తప్పు. ఇంకెప్పుడూ ఇలా మాట్లాడకు' అని ఆదిలోనే ఆపేస్తే, వారు అయోమయంలోకి జారిపోతారు. మనసునిండా ఎన్నో ప్రశ్నలున్నా.. పైకి అడగలేక లోలోపల సతమతమవుతారు. అది వారి కెరీర్‌పైనా ప్రభావం చూపుతుంది. అందుకే అప్పుడే వారి సందేహాలకు సమాధానా లను చెబితే చిన్నారి మనసు తేలికవుతుంది.

**వాస్తవం ...**

నెలసరి ప్రారంభమవడం, ఆ సమయంలో శరీరంలో జరిగే మార్పులు, వ్యక్తిగత శుభ్రత.. ఇలా అన్నింటి గరించివిడమరచి చెప్పాలి. యుక్తవయసులోకి అడుగుపెడుతున్న అమ్మాయికి లైంగిక విజ్ఞానం గురించి మెల్లిమెల్లిగా చెప్పాలి. శరీరంలో జరిగే జీవక్రియలతోపాటు ఎదుర్కొవాల్సిన సవాళ్లనూ అనుభవాలతో కలిపి వివరించగలిగితే చాలు. నిర్భయంగా ముందుకు అడుగేస్తారు. ❑

# 'గణనాయక మా పూజలందుకో'



**'వక్రతుండ మహాకాయా కోటిసూర్య సమప్రభా. నిర్విఘ్నం కురమే దేవా.. సర్వ కార్యేషు సర్వదా..' అన్న శ్లోకంలో లాగా కోటి సూర్యులతో సమానమైన వినాయకుడు విఘ్నాలను తొలగిస్తూ సర్వదా శుభములను కలుగజేసే గణనాధుని పండుగంటే ప్రతి భారతీయుని గృహం మామిడి తోరణాలతో గడపలకి పసుపు, బొట్టుతో, వాకిళ్ల రంగురంగుల రంగవల్లులతో దగదగా మెరిసిపోతుంటాయి. అందునా వినాయక చవితి పండుగ అంటే ప్రతి ఇంట సందడే సందడి.**

ఈ పండుగని పిల్లలు, పెద్దలు అందరూ కూడా ఎంతో ఆనందోత్సాహాలతో కోలాహలంగా జరుపుకుంటారు. అలాగే ఊరు వాడ రోడ్లన్ని వినాయకుడికి గొడుగు, పందిళ్ళతో కలకలాడుతూ ఓ పెళ్లి వాతావరణాన్ని తలపింపజేస్తాయి. పురవీధుల్లో భక్తులంతా భారీ నుంచి అతి భారీ విగ్రహాలతో వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆలంకారం చేసే పూజలకు సిద్ధం చేస్తారు. ఇక ఇళ్లల్లో అయితే పిల్లలు, పెద్దలు కొత్త అల్లుళ్లతో సందడే సందడి.

ఈ వినాయక చవితి పండుగ ప్రతి సంవత్సరం భద్రపద మాసంలో శుక్లపక్షంలో చవితి రోజున వస్తుంది. పార్వతీపరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజు ఈ రోజు. ఇలా మొదలై నవరాత్రులుగా కొనసాగుతూ చతుర్థినాడు ముగుస్తుంది. భారతీయ సంప్రదాయంలో వినాయకుడు సకల దేవతలకు అధిపతి. అన్ని కార్యక్రమాలకు అన్ని పూజలకు ముందుగా పూజలు అందుకునే దైవం వినాయకుడే. ఇంకా చదువులకు, జ్ఞానానికి, విజయానికి అన్నింట అండగా నిలబడేది గణేశుడే. హిందూమతంలో మొదటి మంత్రమైన 'ఓంకార' స్వరూపమే వినాయకుడు అంటారు. అందుకే వినాయకుని స్వరూపం కూడా ఓంకారంలా ఉంటుంది. వినాయకుడు కొలువై ఉన్నచోట సకల కార్యములు సిద్ధిస్తాయి. జ్ఞానము, బుద్ధి వికసిస్తుంది.

అందువల్లనే మనం ఏ పూజ చేసినా మొట్టమొదట వినాయకుని పూజతోనే మొదలుపెడతాము. అంటే ప్రథమంగా గణనాథుడు భక్తుల పూజలు అందుకుంటాడు.

మనుషులకే కాదు దేవతలకి, దేవుళ్లకి కూడా కష్టాలు, బాధలు ఉంటాయి. ఒకసారి పరమశివుడు కైలాసాన్ని వదిలివెళ్లవలసి వచ్చింది. అటువంటి సమయంలో తనకు ఏదైనా ఆపద వస్తే తనికి అండగా రక్షణగా ఎవరైనా ఉండాలి అనుకుంది పార్వతీదేవి. అతను ఎంతో తెలివైనవాడుగా, శక్తివంతమైన వాడుగా ఉండి తనకి రక్షణ కల్పించాలి అని ఆమె అనుకుంది. ఒకరోజు పార్వతీదేవి స్నానానికి వెళుతూ పసుపు ముద్దతో, గంధంతో ఒక బాలుడి బొమ్మను తయారు చేసి ప్రాణం పోసింది. అతనికి గణపతి అని పేరు పెట్టింది. గణపతిని తనకు రక్షకుడిగా ఏర్పాటు చేసుకొని ఎవరిని లోపలికి పంపవద్దని



ఆదేశించింది. గణపతి రక్షణగా ఉన్న మందిరంలోకి ఎవరు ప్రవేశించలేకపోయారు. పార్వతిదేవి స్నానానికి వెళ్ళగానే పరమశివుడు కైలాసం నుంచి వచ్చి తన గణాలతో వెళ్లడానికి ప్రయత్నించినప్పుడు గణపతి వారందరిని అడ్డుకొని లోపలికి వెళ్లకుండా వారించాడు. శివుని గణాలన్నీ గణపతి బలం ముందు ఓడిపోయాయి. పరమశివుడు మాత్రం ।తాను పార్వతి దేవి భర్తని లోనికి వెళతానని' చెప్పినా కూడా గణపతి అడ్డుకోవడంతో పరమశివునికి కోపం వచ్చింది. ఇహ శివుడు కోపంతో గణపతిని అక్కడ నుంచి తొలగించాలని గణాలను ఆదేశించాడు. కాని గణాలు పోరాటం చేయలేక పారిపోయాయి. ఇహ ఏమి చేయలేక శివుడు తానే నేరుగా రంగంలోకి దూకి గణపతి తలను ఖండించాడు. అప్పుడే అక్కడికి వచ్చిన పార్వతీదేవి గణపతి తల తెగిపడి ఉండటానికి చూసి దిగ్భ్రాంతి చెందింది. గణపతిని తానే స్వయంగా సృష్టించి ప్రాణప్రతిష్ట చేసానని లోనికి ఎవరిని పంపవద్దని ఆదేశించాని అందువల్ల తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడని పరమశివునికి వివరించింది. గణేషుడు చేష్టలకి ముందు కోపగించుకున్నా ఆ తర్వాత శాంతించిన శివుడు గణనాథునికి తిరిగి ప్రాణం పోయాలనుకున్నాడు. దానికి పరిష్కార మార్గం సృష్టికర్తబ్రహ్మని అడగగా అందుకు బ్రహ్మ ఉత్తరం వైపు తలపెట్టి పడుకొని ఉన్న జీవి యొక్క తలను తీసుకొచ్చి గణపతికి అతికించమని సలహా ఇచ్చాడు. అప్పుడు శివుని గణాలు ఉత్తరం వైపు తలపెట్టుకొని పడుకొని ఉన్న జీవి గురించి అంతటా వెతక సాగారు. ఇలా వెతకగా వారికి ఉత్తరం వైపు తలపెట్టిపడుకొని ఉన్న ఏనుగు ఒకటి కనిపించింది. వారు దానిని పట్టి తీసుకొచ్చి శివునికి ఇచ్చారు. పరమశివుడు ఆ తలను బాలునికి పెట్టి పునర్జన్మని ఇచ్చాడు. ఈ విధంగాగణపతికి గజ ముఖం సంప్రాప్తించింది. ఆ దంపతులు ఈ బాలుడిని కుమారునిగా స్వీకరించారు. అతనికి ఎలుకని వాహనంగా ఇచ్చారు. వినాయకుడు, విఘ్నేశ్వరుడు, గణేశుడు గణాధిపతి, గణనాథుడు ఇలా ఎన్నో పేర్లతో గణపతి మహారాజ్‌ని ఆరాధిస్తారు భక్తులు. ఆ తర్వాత ఆది దంపతులకు కుమారస్వామి పుట్టాడు. ఇతని వాహనం నెమలి. ఒకరోజు మునులు దేవతలు శివుని వద్దకు వెళ్లి మేమంతా ఏ పని చేసినా విఘ్నాలు రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుణ్ణి కనికరించమని కోరారు. ఆ పదవికి కుమారస్వామి, విఘ్నేశ్వరుడు ఇద్దరూ పోటీపడ్డారు. ఈ సమస్యని పరిష్కరించడానికి శివుడు ఇలా చెప్పాడు. మీలో ఎవరైతే ముల్లోకాల్లోని అన్ని పుణ్యానదులు స్నానమాచరించి ముందుగా వస్తారో వాళ్లని గణాధిపతిగా నియమిస్తానని చెప్తాడు శివుడు. దానికి అంగీకరించిన కుమారస్వామి తన వాహనమైన నెమలిపై ఎక్కి భూప్రదక్షిణకు బయలుదేరాడు. విఘ్నేశ్వరుడు మాత్రం ఒకింత బాధపడుతూ తండ్రి శివునితో ఇలా అంటాడు. 'నాయనా నా బలాబలాలు తెలిసి కూడా ఇంత క్లిష్టమైన షరతు విధించడం న్యాయమైనా, నేను మీ పాద సేవకుణ్ణి. నా మీద కాస్త దయ ఉంచి తరుణోపాయం చెప్పండి అని వేడుకుంటాడు. అందుకు శివుడు కుమారుని మీద దయాతో నారాయణ మంత్రం జపించమని చెప్తాడు. ఈ మంత్రం ఒకసారి జపిస్తే మూల్లోకల్లో పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలితం దక్కుతుంది అని చెప్తాడు. తరుణోపాయం చెప్పింది తండ్రి కాబట్టి ధైర్యం కూడగట్టుకుని ఆ మంత్రం భక్తిశ్రద్ధలతో జపిస్తూ విశ్వానికీ అధిపతులైన తల్లిదండ్రులకు ప్రదక్షిణం చేసి కైలాసంలోనే ఉంటాడు. ముల్లోకాలు చుట్టి రావడానికి వెళ్ళిన కుమారస్వామి మూడు కోట్ల నదుల్లో ఏ నదికి వెళ్లినా గజాననుడు ఆ నదుల్లో స్నానమాచరించి తనకి ఎదురు వస్తున్నట్లుగా కనిపించేవాడు. అన్ని నదులు తిరిగి కైలాసానికి వచ్చే సరికి అన్నయ్య గణేషుడు అక్కడ ఎంటాడె, గణేషుడు తల్లిదండ్రుల చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేయడం వల్ల కుమార స్వామి కన్నా గణేషుడే ముందు వచ్చినట్లయింది. అప్పుడు శివుడు సంతోషించి గణేశుని సర్వగణాలకు అధిపతిని చేస్తాడు. ఆ విధంగా భాద్రపద చవితి రోజున గజాననుడు విఘ్నేశ్వరుడైనాడు. ఈ రోజు భక్తులందరూ అనేక రకాలైన పిండివంటలు పెడతారు. విఘ్నేశ్వరుడు తిన్నంత తిని తన ఎలుక వాహనానికి కొంచెం పెట్టే మిగిలినవి ఇంటికి తీసుకెవెళతాడు. భుక్తాయాసంతో కైఐలాసం చేరుకొని తల్లిదండ్రులకు నమస్కారం చేయబోతే శరీరం సహకరించలేదు. శివుని తలపైనే ఉన్న చంద్రుడు గణేశుడి అవస్థలను చూసి పకపక నవ్వాడు. చంద్రుని చూపుకి వినాయకుని పొట్ట పగిలి కుడుములు దొర్లుకుంటూ బయటకు వచ్చేశాయి. ఇందుకు పార్వతీదేవి బాధపడుతూ కుడుములు దొర్లుకుంట బయటకు వచ్చేశాయి. ఇందుకు పార్వతిదేవి బాధపడూ ఈ రోజు నిన్ను చూపిన వాళ్ళు నీలాపనిందలకు గురవుతారని శపించింది చంద్రుణ్ణి. ఈ శాపాన్ని ఉపసంహారించుకోమని బ్రహ్మ చెపుతాడు. ఏ రోజున వినాయకుని చూసి చంద్రుడు నవ్వాడో ఆరోజు చంద్రున్ని చూడరాదని శాప విమోచనం కలగజేసింది. ఒకవేళ చూస్తే నీలాపనిందలకు గురికావాల్సి వస్తుందని చెప్పింది. ఇలా గురైన వాళ్లలో శ్రీకృష్ణుడు కూడా ఉన్నాడు. అనుకున్నట్లుగానే కృష్ణుడి పైన నింద పడుతుంది. అప్పుడు శ్రీకృష్ణుడు ఇలా చెప్తాడు. ఎవరైతే వినాయక చవితి రోజున భక్తితో పూజలు చేసి గణేషుని ఆశీర్వచనాలు అందుకుంటారో వారికి చంద్రుడిని చూసిన ఏమీ అవదంటాడు. అందుకే వినాయక చవితి రోజు ఉదయాన్నే లేచి తలస్నానంచేసి ఇంటిని శోభాయమానంగా అలంకరించి మామిడి తోరడాలు కడతారు. పీటకు పసుపు రాసి కుంకుమతో బోట్లు పెట్టి వినాయకుని పెడతారు. దానిపై వెదురు పుల్లతో ఏర్పాటు చేసిన పాలవెల్లిని కడతారు. పాలవెల్లికి రకరకాల పూలు, పళ్ళు, పత్రాలని అమరుస్తారు. పూజలకు 21 రకాల పత్రిని సిద్ధం చేస్తారు. అవి మాచిపత్రి, ఆకుడాకు, మారేడు, రెండు గరికలు, ఉమ్మెత ఆకు, రేగు ఆకు ఉత్తరేణి, తులసి, మామిడాకు, గన్నేరు విష్ణుకాంతపు ఆకు, దానిమ్మ, దేవదారు, మరువం, వావిలాకు, జాజిపువ్వుఆకు, ఏనుగు చెవి ఆకారం ఆకు, జమ్మిరావి, మద్ధి జిల్లేడు ఆకులు.. ఇలా 21 పత్రాలతో పూజ చేస్తారు వీటన్నింటిలో ఆయుర్వేద వైద్య విధానంలో మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. అలాగే పిండి వంటలైన కుడుములు, టెంకాయ, పాలు, తేనె, అరటి పళ్ళ, ఉండ్రాళ్లు, పానకం, వడపప్పు నివేదన సమర్పిస్తారు. పిల్లలు వాళ్ళు చదువుకునే పుస్తకాలు వినాయకుడు ముందు పెట్టి తమకు బాగా చదువు రావాలని ప్రార్థిస్తారు. ఈ రోజు ఉదయం, సాయంత్రం కూడా పూజ చేస్తారు. వినాయకుని జన్మవృతాంతానికి సంబంధించిన కథ చెప్పుకొని భక్తులు అక్షింతలు తలపై వేసుకుంటారు. ఇలా మూడు రోజులు కానీ తొమ్మిదిరోజులు కానీ పూజలు చేసి తర్వాత జై బోలో! గణేష్ మహారాజ్‌కి అంటూ పత్రిని నదుల్లోకానీ చెరువుల్లోకానీ నిమజ్జనం చేస్తారు. అలాగే పురవీధుల్లో కూడా వినాయక పందిళ్ళలో ఘనంగా వినాయకుడు పపూజలు అందుకుంటాడు. అందరూ కూడా నీలాపనిందలు పాలు కాకుండా భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజిస్తారని ఆశిస్తూ.. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# నిమిషంలో మండపం అలంకరణ !





చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం..అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈసారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్డ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరుణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా విడదీసి, మడతబెట్టి భద్రపరుచుకుని తర్వాత వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.













# తేనెతో జుట్టు ఒత్తుగా..


తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి అదెలాగో తెలుసుకోఆలనుకుంటున్నారా?

- కాలిక గాయాల పైన తేనెను పూయడం వల్ల మచ్చలు పడవు
- మొటిమల మీద తేనెను రాయడం వల్ల అవి త్వరగా తగ్గుతాయి.
- తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి. తేనె పూయడం వల్ల పెదాలు పొడిబార కుండా ఉంటాయి.
- తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి యాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్నమాట.
- మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లగా మారిందా? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది.
- . పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.

**ఇవి కూడా..**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది. తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు, ఒత్తుగా, ఆరోగ్యంగా తయారవుతుంది.
- . టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్ లో చక్కెరకు బదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల త్వరగా సన్నబడే అవకాశా లుంటాయి.

❑



# చర్మానికి సరిపడేలా..

జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం.

ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు,

శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయార వుతుంది. దీన్ని రోజూ ఉపయోగిం చడం వల్ల చర్మ కాంతి వంతంగా తయార వుతుంది. జిడ్డు చర్మానికి సున్ని పిండి .. జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది ఎ చర్మానికి



సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం. ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయారవుతుంది. దీన్ని రోజూ ఉపయోగించడం వల్ల చర్మ కాంతివంతంగా తయారవుతుంది. ❑

## తీపి ఉండ్రాళ్లు

**కావలసిన పదార్థాలు**

బియ్యప్పిండి : 1 కప్పు నెయ్యి: కొద్దిగా
ఉప్పు: చిటికెడునీళ్లు : 1 కప్పు

**ఉండ్రాళ్లలో నింపడానికి..**

పచ్చికొబ్బరి కోరు: 1 కప్పుకొబ్బరి పొడి: 1/2 కప్పు
వేయించిన గసాలు: 1 కొద్దిగాయాలకుడి పొడి : 



1/2 స్పూను

**తయారు చేసే విధానం:** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చెయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి.

ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. ఉప్పు, నెయ్యి వేసి మరిగిన తరువాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బౌల్‌లాగా తయారు చేసి అందులో కొబ్బరి పాకాన్ని కొద్దిగా ఉంచి మూసి వేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి.

వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

## కుడుములు

**కావలసిన పదార్థాలు:** నానబెట్టిన మినప్పప్పు : 1 కప్పుఇడ్లీరవ్వ: 2 కప్పులుఉప్పు: తగినంతపనస ఆకులు : కొన్ని

**తయారు చేసే విధానం :** మినప్పప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులను చీపురు పుల్లలతో దొన్నెల్లా చేసి, వీటిలో ఇడ్లీ పిండిని కొద్ది వేసి దొన్నెలతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస దొన్నెలతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.



# శ్రీలంకపై భారత్ ఘన విజయం

**ఆసియాకప్ విజేతగా టీమిండియా**

**ఆరువికెట్లు తీసి మహ్మద్ సిరాజ్ దూకుడు**



**కొలంబో:** ఆసియాకప్ ట్రోఫీని భారత్ అత్యంత సులువుగాచేజిక్కించుకుంది. పది వికెట్ల తేడాతో 51 పరుగుల లక్ష్యాన్ని కేవలం 6.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సొంతంచేసకుంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆనిర్ణయం ఎంత తప్పో మ్యాచ్‌ప్రారంభం అయిన కొద్దిసేపటికే టీమ్‌కనఉ అర్థం అయింది. భారత బౌలర్లను ఎదుర్కొనడంలో శ్రీలంక బ్యాటర్లు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పరుగులుచేయడం సంగతి పక్కనపెడితే వికెట్లు కాపాడుకోడానికే తాపత్రయపడ్డారు. తొలి ఓవర్‌లో బుమ్రా, కుశాల్‌పెరీరాను పెవిలియన్‌చేర్చాడు. కుశాల్ పెరీరా, సదీరా సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ, దసున్‌శనక, పతిరన పరుగులేమీ లేకుండానే ఔట్ అయ్యారు. మిగిలిన వారిలో పాథుమ్ నిస్సంక రెండు, ధనంజయ డిసిల్వా నాలుగు, దునిత్ వెల్లలాగే ఎనిమిది పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. చివరిలో దుషాన్ హేమంత 13 పరుగులుతో కొంత స్కోరును మెరుగుపరిచాడు. ఇక అప్పటినుంచి హైదరాబాద్‌ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజహ మియా హవా ప్రారంభం అయింది. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసాడు. బంతి పడటమే ఆలశ్యం వికెట్ వస్తుందా అనేంతగా సిరాజ్ బౌలింగ్‌కొనసాగింది. దీనితో మియా బౌలింగ్‌కు శ్రీలంక బ్యాటర్లు వణికిపోయారు. 12 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఏమాత్రం కోలుకోలేకపోయింది. హార్థిక్ పాండ్యా కూడా మూడు వికెట్లు తీయడంలో 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు శుభ్‌మన్‌గిల్ 19 బంతుల్లో ఆరుఫోర్లతో 26 పరుగులుచేస్తే ఇషాన్‌కిషన్ 18 బంతుల్లో మూడు ఫోర్లతో 18 పరుగులుచేసి వికెట్ కోల్పోకుండా భారత్‌కు విజయం తెచ్చారు. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో భారత్‌కు రెండో టైటిల్. 2018 లోనూ హిట్‌మాన్ కెప్టెన్సీలో టీమిండియా బంగ్లాదేశ్‌పై ఆసియాకప్ సాధించింది. భారత్ నుంచి అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదుచేసిననాలుగో బౌలర్ సిరాజ్. ఆతడికంటే ముందు స్టువర్ట్‌బిన్నీ 6/4, అనిల్‌కుంబ్లే 6/12, బుమ్రా 6/19 ఉన్నారు. వన్డే ఫైనల్‌మ్యాచ్‌లో అత్యంత తక్కువస్కోరు నమోదుచేసిన జట్టుగా శ్రీలంక చెత్తరికార్డుసాధించింది. గతంలో షార్జావేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లోనే భారత్ 54 పరుగులకే ఆలౌఐట్‌కాగా ఇపుడా రికార్డును శ్రీలంక తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో శ్రీలంకకు ఇది రెండో అత్యల్ప స్కోరు. ఇపుడు భారత్‌పై 59 పరుగులకు ఆలౌట్ అయిన లంక 2012లో దక్షిణాఫ్రికాపై 43 పరుగులకే కుప్పకూలింది. ఇక భారత్‌మీద త్రివేంద్రంలో జరిగిన మ్యాచ్‌లో 73 పరుగులేచేసింది. ఇక వన్డే కెరీర్‌లోనే మంచి రికార్డుసాధించిన సిరాజ్ ఆసియా కప్‌లో కూడా రెండో బెస్ట్‌ప్రదర్శన ఇచ్చాడు. శ్రీలంక మాజీ బౌలర్ అజంత మెండిస్ 13 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే తర్వాత సిరాజ్ 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసి రెండోస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం పది వికెట్లు భారత్ టీమ్ పేసర్లే కూలగొట్టడం విశేషం.




## శ్రీలంకపై చెలరేగిన హైదరాబాదీ పేసర్

### ఆరు వికెట్లు కూల్చి భారత్ విజయంలో కీలకం

**కొలంబో:** ఆసియాకప్ టోర్నీలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ పేసర్ మహ్మద్‌సిరాజ్ సంచలన రికార్డుసాధించాడు. క్రికెట్ లెజెండ్ రికార్డును సమంచేసాడు. ఆసియా భారత్ జట్లమధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లతో శ్రీలంక జట్టు పతనం శాసించాడు. ఆతర్వాత ఓవర్‌లో కూడా మరో రెండు వికెట్లుతీసినసిరాజ్ శ్రీలంక బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరిచేసాడు. ఒకవిధంగా చెప్పాలంటే శ్రీలంక బ్యాటర్లు సిరాజ్ ఫాస్ట్ బౌలింగ్‌కు వణికిపోయారనే చెప్పాలి. ఆ తర్వాత హార్థిక్ పాండ్యా మూడు వికెట్లతెఓ చెలరేగాడు. బుమ్రాకు ఒక వికెట్ లభించింది. ఫలితంగా శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు కుప్పకూలింది. ఈమ్యాచ్‌లో ఏడు ఓవర్లు వేసిన సిరాజ్ 21 పరుగులు ఇచ్చి ఆరువికెట్లు సాధించాడు. ఐదు వికెట్లను సాధించేందుకు కేవలం 16 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. ఈక్రమంలో శ్రీలంక లెజెండ్ చమిందా వాస్ రికార్డును సమంచేసాడు. చమింద వాస్ 2003లో కేవలం 16 బంతుల్లోనేఐదు వికెట్లను సాధించాడు. ఇప్పటివరకూ వన్డేల్లో అత్యంత వేగంగా ఐదు వికెట్లుతీసిన బౌలర్‌గా వాస్ నిలిచాడు. ఇపుడు ఆరికార్డును సిరాజ్‌సమంచేసాడు. తొలి ఓవర్‌లో వికెట్ తీయలేకపోయిన సిరాజ్ రెండో ఓవర్‌లో నాలుగు వికెట్లుతీసాడు. మూడో ఓవర్‌లో మరో వికెట్‌సాధించాడు. ఆ విధంగా పది బంతుల వ్యవధిలోనే ఐదు వికెట్లు సాధించి కొత్తరికార్డు సృష్టించాడు.

# వన్డే వరల్డ్‌కప్ ఫేవరేట్ టీమిండియానే!




**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌టోర్నీలో శ్రీలంకపై భారత్ అలవోకగా విజయం సాధించడంతో ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌కు ఏకైక ఫేవరేట్ జట్టుగా భారత్ మారిపోయింది. ఫ్యాన్స్ అంచనాలు కూడా భారీగానే పెరిగిపోయాయి. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్ ఇలా అన్ని విభాగాల్లోను సూపర్‌స్ట్రాంగ్‌గా మారిన భారత్ జట్టుపై క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు బిసిసిఐ కూడా ఎంతో ధీమాతో ఉంది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19 వరకూ ప్రారంభం అయ్యే ఈ మెగా ఈవెంట్‌లో హేమా హామీలు బరిలో ఉన్నారు. అయితే ఈసారి ఫేవరేట్ మాత్రం టీమిండియాయయే అన్న ధీమా వచ్చేసింది. ఆసియాకప్ టోర్నీ విజయం తర్వాత టీమిండియా వన్డే వరల్డ్‌కప్‌లో ఓన్లీ ఫేవరేట్‌గా మారిపోయింది. ముందెన్నడూ లేనివిధంగా టీమిండియా బౌలింగ్‌లో అత్యంత శక్తివంతంగా కనిపిస్తోంది. బుమ్రా రాకపతో మన పేస్‌దళం బలంగా మారింది. సిరాజ్ బుమ్రాలు ప్రధాన పేసర్లుగా మారారు. హార్థిక్ పాండ్య రూపంలో మరో పేసర్ జట్టుకు ఉండనే ఉన్నాడు. ఇక షమీ, శార్దూల్‌ఠాకూర్‌లు ఛాన్స్‌ఇస్తే చెలరేగిపోతారు. మొన్నటివరకూ పాకిస్థాన్, ఇందగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా బౌలింగ్ బలంగా ఉద్దనుకుంటే ఆసియాకప్‌తో మన పేసర్లప్రదర్శనతో ఇపుడు వీరికి టీమిండియా గట్టిపోటీ ఇస్తుందనిపిస్తోంది. ఈజట్లకంటే మనటీమ్ మరింత ముందంజలో ఉన్నట్లు పేస్ దళం తీరు కనిపించింది. స్పిన్ పరంగాచూస్తే కుల్దీప్ యాదవ్, జడేజా, అక్షర్‌పటేల్‌లరూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. అయితే ఈవిభాగంలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి కూడా మంచి స్పిన్నర్లు ఉన్నారు. ఇక బ్యాటింగ్‌పరంగా టీమిండియాకు తిరుగులేదు. టాప్ మూడు అయిన రోహిత్, గిల్, కోహ్లీలు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. బలహీనం అనుకనఉన్న మిడిలార్డర్‌కూడా ఇపుడు బలంగా మారింది. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌ల రాకతో మిడిలార్డర్ బలం అయింది. హార్థిక్ పాండ్యా ఎలాగూ ఉన్నాడు. లోయర్ ఆర్డర్ ఇంకాస్త మెరుగ్గా ఆడాలి. జడేజా బ్యాట్‌తోకూడా ఫామ్‌లోకి వస్తే టీమిండియాకు తిరుగే ఉండదు. ప్రపంచకప్‌లో ఆడే జట్లపరంగాచూస్తే భారత్‌తోపాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు సెమీస్‌రేసులో కనిపిస్తున్నాయి. అయితే ఆస్ట్రేలియాను గాయాల సమస్య వేధిస్తోంది. ఇంగ్లండ్ స్పిన్ ఎలా ఉంటుందన్నదానిపైనే ప్రపంచ కప్‌లో ఆజట్టు ఆశలుంటాయి. న్యూజిలాండ్‌ను కూడా తక్కువ అంచనావేయడానికి వీల్లేదు. ఐసిసిట్రోఫీల్లో సింహాల్లా చెలరేగిపోయారు. పాకిస్తాన్ ఫేవరేట్‌గా కనిపించినా ఆసియాకప్ తర్వాత సెమీస్ చేరే అవకాశం ఉందా అనిపిస్తుంది. దక్షిణాఫ్రికాపరంగాచూస్తే అంచనాలు పెద్దగా లేవు. ఇకశ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్‌లు ఒకటో రెండో సంచలనాలుచేసేలా ఉన్నా సెమీస్ ఛాన్స్ తక్కువే.

# ఎల్ఐసి నుంచి 'న్యూ జీవన్ శాంతి'



**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త కొత్త పాలసీలను తీసుకొస్తూ ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది. పదవీ విరమణ తర్వాత కూడా ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ఈ మధ్య కొత్తగా 'ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి' అనే పాలసీని తీసుకొచ్చింది. ఇది పెన్షన్ అందించే స్కీమ్. దీనిలో చేరిన వారు ప్రతి నెలా పెన్షన్ పొందవచ్చు. ఒక్కసారి పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టి పెన్షన్ రూపంలో తిరిగి ఆ డబ్బులు తీసు కోవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేయిడ్ ప్లాన్. పాలసీ కొనుగోలు చేసే సమయంలోనే మీకు ఎంత పెన్షన్ లభిస్తుందో తెలిసిపోతుంది. పాలసీ తీసుకునే అమౌంట్‌ను బట్టి పెన్షన్ డిసైడ్ అవుతుంది. ఈపాలసీలో రెండు యాన్యుటీ ఆప్షన్లు ఉంటాయి. అవి డిఫర్డ్ యాన్యుటీ ఫర్ సింగ్ లైఫ్, డిఫర్డ్ యాన్యుటీ ఫర్ జాయింట్ లైఫ్. వీటిలో ఏదో ఒకదాన్ని సెలెక్ట్ చేసుకోవాలి. ఒక్క సారి ఆప్షన్ ఎంచు కుంటే తర్వాత దీన్ని మార్చుకోవ డం కుదరదు. పాలసీ కొనుగోలు చేసిన వెంటనే పెన్షన్ రావాలనుకుంటే ఇమ్మీడియేట్ యాన్యుటీ ప్లాన్ తీసుకోవాలి. ఒకవేళ కొంతకాలం తర్వాత పెన్షన్ రావాల నుకుంటే డిలేయిడ్ యాన్యుటీ ప్లాన్ ఎంచుకోవ చ్చు. 30యేళ్లకు పైన వయసు కలిగిన వారు ఈ ప్లాన్ కొను గోలు చేయవచ్చు. గరి ష్టంగా 79యేళ్ల వయసు కలిగిన వారు కూడా చేర వచ్చు. పాలసీ కనీస కొనుగోలు ధర రూ.1.5లక్షలు. గరిష్ట పరిమితిలేదు. పెన్షన్ చెల్లింపును 12యేళ్ల వయసు వాయిదా వేసుకోవచ్చు. ఆ తర్వాత పెన్షన్ చెల్లిస్తారు. ఉదాహరణకు మీ వయసు 30 యేళ్లు అను కుంటే రూ.10 లక్షల మొత్తానికి జీవన్ శాంతి పాలపసీ కొనుగోలు చేస్తే 5 సంవత్సరాల తర్వా త పెన్షన్ రావాలనుకుంటే మీకు 35యేళ్లు వచ్చి న తర్వాత ప్రతి యేడాది రూ.86 వేలకుపైగా పెన్షన్ పొందవచ్చు. అదే 12యేళ్ల తర్వాత పెన్షన్ కావాలనుకుంటే మీకు 42యేళ్లు వచ్చాక ప్రతి యేటా రూ.1.32 లక్షలకుపైగా పెన్షన్ లభిస్తుంది. అదే 45యేళ్లు ఉన్నప్పుడు 10లక్షల రూపాయలతో ప్లాన్ కొనుగోలు చేసిన 12 యేళ్ల తర్వాత పెన్షన్ రావాలనుకుంటే అప్పు డు మీకు 1.42 లక్షల రూపాయలకు పైగా వస్తాయి.




# టెస్లాకు భారత్ ఆటో స్పేర్స్

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** చాలా కాలంగా అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజ తయారీదారు ఇండియా లోకి అడుగు పెట్టాలని చూస్తోం ది. అయితే 100 శాతం దిగుమతి సుంకం పెద్ద అవరోధంగా ఉందని మస్క్ వెల్లడించారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ టెస్లా ఈ యేడాది భారతీయ ఆటో విడిభాగాల తయారీ కంపెనీల నుంచి 1.7-1.9 బిలియన్ డాలర్ల విలువైన భాగాలను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోం దని వాణిజ్య, ఆహార సరఫరా శాఖ మంత్రి పీయూష్‌గోయల్ తెలిపారు. గత యేడాది టెస్లా ఇండియా నుం చి సుమారు ఒక బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను దిగు మతి చేసుకుంది. ఆటోమోటివ్ కాంపోనెంట్




మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఎసిఎంఎ) వార్షిక సమావేశంలో పీయూష్ గోయల్ ప్రసంగిస్తూ టెస్లా దిగుమతులు గతయేడాది తో పోలిస్తే రెట్టింపు కానున్నాయని వెల్లడిం చారు. ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్తు అని నమ్ముతున్నానని పీయూష్ గోయల్ అన్నా రు. దేశ జిడిపిలో స్థానిక ఆటో విడిభాగాల పరిశ్రమ 2.3శాతం వాటాను కలిగి ఉందని వెల్లడించారు. 2025 నాటికి ఆటో కాంపో నెంట్స్‌లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. టెస్లా దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకుం టోంది. కానీ ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహ నాల దిగుమతులపై 100శాతం పన్నును భార త ప్రభుత్వంవిధిస్తోంది. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టే ముందు దీనిని తగ్గించాలని డిమాం డ్ చేస్తోంది. అయితే ఎలక్ట్రిక్ వాహనా లపై దిగు మతి సుంకాన్ని తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే ఇటీవల జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్య టన సందర్భంగా టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ కలిశారు. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని సమావేశం అనంతరం ఎలాన్ మస్క్ ఇచ్చిన ప్రకటనలో తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.